శుక్రవారం 23 జనవరి 2026

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## HAPPY BIRTHDAY BOSS




యువగళంతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను
మలుపుతిప్పిన గేమ్ ఛేంజర్...
భారీపెట్టుబడులతో ఏపిని ప్రపంచపటంలో
నిలిపిన యువకెరటం...
రాజకీయ ప్రత్యర్థులకు సింహస్వప్నమై
వణుకుపుట్టిస్తున్న దళపతి...
కోటిమంది పసుపుసైన్యాన్ని ముందుండి
నడిపిస్తున్న రథసారధి...
మా యువనేత నారా లోకేషన్నకు హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు...

## తెలుగుదేశం పార్టీ కుటుంబం



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**యువనేత, విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ జన్మదిన ప్రత్యేక సంచిక.**

- లోపలి పేజీల్లో..




## పారిశ్రామికవేత్తల.. ఆలోచనలు పంచుకునే వేదిక దావోస్



- యువశక్తి, సమర్థ నాయకత్వంతో భారత్‌లో కంపెనీల స్థాపనకు అవకాశాలు
- టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్‌తో సీఎం చంద్రబాబు
- దావోస్‌లో ముఖ్యమంత్రితో చంద్రశేఖరన్ మర్యాదపూర్వక భేటీ
- ఏపీలో టాటా ప్రాజెక్టుల పూర్తికి సహకరిస్తామని హామీ
- ముగిసిన సీఎం 4 రోజుల దావోస్ పర్యటన
- స్వదేశానికి తిరుగు ప్రయాణం
- నేడు హైదరాబాద్‌కు, అక్కడి నుంచి అమరావతికి

2



## మా ప్రత్యేకత...వేగం!

- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో సత్ఫలితాలు
- నమ్మకం, వేగంతో పెట్టుబడుల గమ్యస్థానంగా ఏపీ
- 2035 నాటికి 'డే-జీరో రెడీ స్టేట్'గా ఏపీ గుర్తింపే లక్ష్యం
- డీ-రెగ్యులేషన్ డ్రైవ్‌లో గత 18 నెలల్లో 50కి పైగా సంస్కరణలు
- ప్రతి జిల్లాలో ఎంఎస్ఎంఈ ఆధారిత వృద్ధికి కృషి
- దావోస్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేష్

- వివరాలు 3 లో..

## క్వాంటమ్ నిపుణుల కొరత



- ప్రపంచవ్యాప్తంగా అందుబాటు మూడింట ఒకవంతు మాత్రమే
- అధిగమించేందుకు ఏపీ నిర్మాణాత్మక చర్యలు
- మూడు దశల్లో క్వాంటం నైపుణ్య పైప్‌లైన్ సన్నద్ధ ప్రణాళిక
- జులై నాటికి దక్షిణాసియాలో శక్తివంతమైన క్వాంటమ్ కంప్యూటర్ ఏపీలో ఆవిష్కరిస్తాం
- అమరావతిలో క్వాంటమ్ కంప్యూటర్ తయారీ, ఎగుమతులే మా లక్ష్యం
- డబ్ల్యూఈఎఫ్ క్వాంటమ్ కంప్యూటింగ్ సదస్సులో మంత్రి నారా లోకేష్

6

### విశాఖపట్నంలో గ్లోబల్ డెలివరీ సెంటర్

- ఏర్పాటు చేయాలని యాక్సెంచర్‌కు మంత్రి లోకేష్ వినతి
- సంస్థ సీఎస్ఓ మనీష్ శర్మతో దావోస్‌లో భేటీ

- వివరాలు 4 లో..

### కలిసి పనిచేద్దాం

- జాయింట్ రీసెర్చి, కరిక్యులమ్ డెవలప్‌మెంట్‌పై సహకరించండి
- కేంబ్రిడ్జి యూనివర్సిటీ వీసీ డెబ్బీ ప్రెంటిస్‌కు మంత్రి లోకేష్ వినతి

- వివరాలు 4 లో..



తెలుగు రాష్ట్రాల అభివృద్ధి మంత్రం..

## పరస్పర సహకారం!

- ప్రగతి ప్రణాళికలపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, ఏపీ మంత్రి లోకేష్ చర్చలు
- విద్యా సంస్కరణలు, ఐటీ ప్రగతి గురించి స్నేహపూర్వక సంభాషణ
- తెలంగాణ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం పరిశీలించాలని ఏపీ విద్యామంత్రిని కోరిన తెలంగాణ సీఎం
- దావోస్‌లో సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మంత్రి లోకేష్

- వివరాలు 4 లో..

## కబ్జాల కోసమే జగన్ భూ సర్వే



- లిక్కర్‌పై స్కాంపై ఈడీ విచారణ డైవర్షన్ కోసమే ప్రెస్‌మీట్
- చెప్పిన అబద్ధమే వందసార్లు చెప్పడం ఆయన నైజం
- తన అవలక్షణాన్ని చంద్రబాబుకు అంటగడుతున్నారు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

12

### విశాఖలో ఇంటిగ్రేటెడ్ ఐటీ డెవలప్‌మెంట్ సెంటర్

- ఏర్పాటు చేయాలని క్యాప్ జెమినిని కోరిన మంత్రి లోకేష్
- సంస్థ సీఈవో ఐమన్ ఎజ్జట్‌తో దావోస్‌లో మంత్రి భేటీ

2

### రీ సర్వేపై జగన్ తప్పుడు మాటలు

- 2018లోనే రీ సర్వే ప్రారంభించిన టీడీపీ ప్రభుత్వం
- సీఎం చంద్రబాబు కాలిగోటికి సరిపోని జగన్
- ఆయన క్రిమినల్ క్రెడిట్ మాకెందుకు
- మీడియాతో రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్

9

### ప్రజల ఆస్తులపై జగన్ బొమ్మలెందుకు?

- ఆ అధికారం ఎవరిచ్చారు
- ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌తో భూ దోపిడీకి వైసీపీ నేతల యత్నం
- విజయసాయి రెడ్డి ఈడీ విచారణపై దృష్టి మళ్లించడానికే ప్రెస్ ముందుకు జగన్
- మంత్రి పయ్యావుల కేశవ్ మండిపాటు

7

# పారిశ్రామికవేత్తల.. ఆలోచనలు పంచుకునే వేదిక దావోస్

- యువశక్తి, సమర్థ నాయకత్వంతో భారత్‌లో కంపెనీల స్థాపనకు అవకాశాలు
- టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్‌తో సీఎం చంద్రబాబు
- దావోస్‌లో ముఖ్యమంత్రితో చంద్రశేఖరన్ మర్యాదపూర్వక భేటీ
- ఏపీలో టాటా ప్రాజెక్టుల పూర్తికి సహకరిస్తామని హామీ
- ముగిసిన సీఎం 4 రోజుల దావోస్ పర్యటన
- స్వదేశానికి తిరుగు ప్రయాణం
- నేడు హైదరాబాద్‌కు, అక్కడి నుంచి అమరావతికి



దావోస్ (చైతన్యరథం): ప్రపంచ పారిశ్రామిక రంగంలో వస్తోన్న మార్పులు, పారిశ్రామికవేత్తల ఆలోచనలు తెలుసుకునేందుకు దావోస్ వేదిక ఎంతో ఉపయోగకరమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఏపీని గ్లోబల్ బ్రాండ్‌గా నిలిపేందుకు, కొత్త పాలసీలపై మార్కెట్ స్పందన అంచనా వేయడానికి ఈ పర్యటన ఎంతో దోహదపడుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. 2025 దావోస్ పర్యటనలో నిర్వహించిన చర్చల ఫలితంగా ఇప్పటికే రూ.2.50 లక్షల కోట్ల పెట్టుబడులు ఏపీలో గ్రౌండ్ అయ్యాయని సీఎం వెల్లడించారు. దావోస్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ గురువారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ ఏడాది దావోస్ పర్యటనపై ముఖ్యమంత్రిని అడిగి చంద్రశేఖరన్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్పందిస్తూ...మూడు రోజుల పాటు నిర్వహించిన వేర్వేరు సమావేశాల ద్వారా గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, ఏఐ, అగ్రికల్చర్, టూరిజం వంటి కీలక రంగాల్లో రాష్ట్రం సాధిస్తున్న విజయాలను వివరించారు. గతంతో పోలిస్తే భారత్ పట్ల ప్రపంచ దిగ్గజ కంపెనీలు మరింత ఆసక్తి చూపుతున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. యువశక్తి, సమర్థ నాయకత్వం, అనుకూల విధానాల కారణంగా నేడు ప్రతి రంగంలో భారత్‌లో కంపెనీల స్థాపనకు విస్తృత అవకాశాలు పెరిగాయని సీఎం అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రితో వివిధ రంగాల్లో ప్రపంచ దిగ్గజ కంపెనీల ఆలోచనలు, తన అనుభవాలను టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ పంచుకున్నారు. విశాఖలో టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్, అమరావతిలో క్వాంటం వాలీ, కర్నూలులో ప్రతిపాదించిన సోలార్ పవర్ ప్రాజెక్టుల పురోగతిపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా చేపట్టే కార్యక్రమాల నిర్వహణపై ప్రత్యేకంగా టాటా ట్రస్ట్ నుంచి అధికారులను పంపి చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని చంద్రశేఖరన్ తెలిపారు. రాష్ట్రంలో టాటా గ్రూప్ చేపడుతున్న టూరిజం ప్రాజెక్టులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి కోరారు. అలాగే రాష్ట్రంలో మూడు స్పోర్ట్స్ సిటీల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని, ఈ రంగంలో పెట్టుబడుల అవకాశాలను పరిశీలించాలని టాటా గ్రూపును సీఎం కోరారు. రాష్ట్రంలో టాటా గ్రూప్‌నకు సంబంధించిన అన్ని ప్రాజెక్టులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేయగా, వాటన్నింటినీ సమీక్షించి ప్రాజెక్టుల పూర్తికి సహకారం అందిస్తామని టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ హామీ ఇచ్చారు.

### 4 రోజులు... 36కు పైగా సమావేశాలు

నాలుగు రోజుల దావోస్ పర్యటన ముగించుకుని గురువారం సాయంత్రం సీఎం చంద్రబాబు స్వదేశానికి బయల్దేరారు. శుక్రవారం ఉదయం 8.25 నిమిషాలకు హైదరాబాద్‌కు చేరుకున్న అనంతరం అక్కడి నుంచి రాష్ట్ర సచివాలయానికి వెళతారు. మొత్తంగా నాలుగు రోజుల దావోస్ పర్యటనలో 36కు పైగా సమావేశాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. ఇజ్రాయెల్, యూఏఈ, స్విట్జర్లాండ్ దేశాల ప్రతినిధులతో 3 సమావేశాల్లో పాల్గొన్నారు. ప్రపంచ ఆర్థిక సదస్సు వేదిక వద్ద ఆర్సెలార్ మిట్టల్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్, గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్, ఐబీఎం సీఈఓ అర్వింద్ కృష్ణ సహా 16 దిగ్గజ పారిశ్రామిక వేత్తలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. 9కి పైగా సెషన్స్, సమావేశాలకు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను మరింత విస్తరించేందుకు రాష్ట్రంలో అమలు చేస్తున్న వివిధ పాలసీలను అంచనా వేసేందుకు కూడా వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సు దోహదం చేసిందని సీఎం అభిప్రాయపడ్డారు. తన పర్యటనలో యూరప్ లోని తెలుగు ప్రజలతో మమేకం అవుతూ తెలుగు డయాస్పోరా ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం నింపారు. దావోస్ వేదికగా జాతీయ, అంతర్జాతీయ మీడియా సంస్థల ప్రతినిధులకూ ప్రత్యేక ఇంటర్వ్యూలు ఇచ్చారు.

## విశాఖలో ఇంటిగ్రేటెడ్ ఐటీ డెవలప్‌మెంట్ సెంటర్

- ఏర్పాటు చేయాలని క్యాప్ జెమినిని కోరిన మంత్రి లోకేష్
- సంస్థ సీఈవో ఐమన్ ఎజ్జట్‌తో దావోస్‌లో మంత్రి భేటీ

దావోస్/స్విట్జర్లాండ్ (చైతన్యరథం): క్యాప్ జెమిని సీఈవో ఐమన్ ఎజ్జట్‌తో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఐటీ హబ్‌గా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నంలో ఇంటిగ్రేటెడ్ ఐటీ డెవలప్‌మెంట్ సెంటర్, జీసీసీ, వర్టికల్ బీపీఎం కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. డిజిటల్ టాలెంట్ పైప్ లైన్ కో డెవలప్‌మెంట్, ఎమర్జింగ్ టెక్నాలజీ ల్యాబ్‌ల (ఏఐ, క్లౌడ్, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ ఇంజనీరింగ్) కోసం ఏపీ విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యం వహించండి. డీప్ టెక్, ఏఐ, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ ఇంజనీరింగ్‌లో స్టార్టప్ లకు మార్గదర్శకత్వం వహించేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (RTIH)తో కలిసి పనిచేయాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. దీనిపై క్యాప్ జెమిని సీఈవో ఐమన్ ఎజ్జట్ స్పందిస్తూ... భారత్‌లో ఏఐ అండ్ క్లౌడ్-రెడీ వర్క్‌ఫోర్స్‌ను నిర్మించడానికి 45వేల మంది ఉద్యోగుల నియామక ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. ఏఐ- ఆధారిత నిర్వహణ సేవలు, ఆటోమోటివ్, ఏరోస్పేస్, ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్, ఎంటర్‌ప్రైజ్ క్లౌడ్ ఆధునీకరణ, నియంత్రిత రంగాలకు సైబర్ భద్రతపై దృష్టిసారించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని ఐమన్ ఎజ్జట్ చెప్పారు.

## టీడీపీకి కార్యకర్తలే కొండంత బలం

- మంత్రి పయ్యావుల కేశవ్ ఉద్ఘాటన
- శిక్షణలో భాగంగా క్యాడర్‌తో ఉత్సాహంగా 'కాఫీ కబుర్లు'



అమరావతి (చైతన్యరథం): తెలుగు దేశంపార్టీకి కార్యకర్తలే మూల స్తంభాలని రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. మంగళగిరిలోని తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయం వేదికగా పార్టీ క్యాడర్‌కు నిర్వహిస్తున్న శిక్షణా తరగతుల్లో భాగంగా గురువారం క్యాడర్‌తో నేరుగా ముచ్చటిం చేందుకు 'కాఫీ కబుర్లు' పేరుతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవిరావు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, మాజీ ఎమ్మెల్సీ పీ అశోక్‌బాబు, తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా క్యాడర్‌తో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీతో తనకున్న దశాబ్దాల అను బంధాన్ని, తన రాజకీయ ప్రస్థానం లోని కీలక అనుభవాలను పంచుకున్నారు. క్రమ శిక్షణతో కూడిన శిక్షణా తరగతులు కార్యకర్తల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే కాకుండా, రాజకీయంగా వారికి ఎంతో ప్రయోజనం చేకూరుస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. సంస్థాగతంగా తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే వెన్నెముక అని, వారి నిస్వార్థ సేవలే పార్టీని ఇన్నేళ్లుగా పటిష్టంగా ఉంచాయని ఆయన కొనియాడారు.

టీడీపీ క్యాడర్‌ను పార్టీకి కొండంత బలంగా అభివర్ణించిన మంత్రి, కార్యకర్తలే పార్టీకి వెలకట్టలేని సంపద అని పేర్కొన్నారు. కార్యకర్తలకు అత్యంత గౌరవం, సరైన గుర్తింపు ఇచ్చే సంస్కృతి కేవలం తెలుగుదేశం పార్టీలోనే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నా, లేకపోయినా ప్రజల పక్షాన నిలబడి పోరాడే కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసాఇచ్చారు. రానున్న రోజుల్లో క్షేత్ర స్థాయిలో మరింత చైతన్య వంతంగా కృషి చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీని గ్రామస్థాయి నుండి మరింత బలోపేతం చేయాలని చెప్పారు. ఈ భేటీలో నేతలు, కార్యకర్తలు పలు రాజకీయ అంశాలపై చర్చించుకోవడంతో పాటు, పార్టీ మరింత బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

## స్వార్థ ప్రయోజనాల కోసమే జగన్ యాత్ర
## టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు

అమరావతి(చైతన్యరథం): తన స్వార్థ ప్రయోజనాల కోసమే జగన్ పాదయాత్ర చేస్తానంటున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యు డు యనమల రామకృష్ణుడు ధ్వజమెత్తారు. అధికారం అనే కుర్చీ కోసమే అర్రులు చాస్తున్నారన్నారు. జగన్‌కు ఒక్కసారి కుర్చీ ఇచ్చి నందుకే రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారు. ఐదేళ్ల జగన్ పాలన రాష్ట్రాన్ని 20 ఏళ్లు వెనక్కి నెట్టింది. జగన్ పాలనలో అవినీతి, దోపిడీ, వ్యవస్థీకృత నేరాలు, శాంతిభద్రతల వైఫల్యంతో రాష్ట్రం నిండిపోయింది. జగన పాలనలో ప్రజలు ఇప్పటికే నానా కష్టాలు పడ్డారు. జగన్ అంటే అరాచకం, ధరల పెరుగుదల, సున్నా అభివృద్ధి, ఆర్థిక వ్యవస్థ సంక్షోభం వంటివే గుర్తొస్తాయి. నియంతృ త్వ, ఫ్యాక్షనిస్ట్ స్వభావం కలిగిన వ్యక్తి జగన్. జగన్ ప్రవర్తన హిట్లర్, తుగ్లక్, ముస్సోలిని తరహాలో ఉంటుంది. జగన్‌రెడ్డిని, వైసీపీని ప్రజలు ఎప్పటికీ నమ్మరని హితవుపలికారు.

# మా ప్రత్యేకత... వేగం!

- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో సత్ఫలితాలు
- నమ్మకం, వేగంతో పెట్టుబడుల గమ్యస్థానంగా ఏపీ
- 2035 నాటికి 'డే-జీరో రెడీ స్టేట్'గా ఏపీ గుర్తింపే లక్ష్యం
- డీ-రెగ్యులేషన్ డ్రైవ్‌లో గత 18 నెలల్లో 50కి పైగా సంస్కరణలు
- ప్రతి జిల్లాలో ఎంఎస్ఎంఈ ఆధారిత వృద్ధికి కృషి
- దావోస్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేష్




దావోస్/స్విట్జర్లాండ్ (చైతన్యరథం): స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఏపీ ప్రత్యేకత.. నమ్మకం, వేగం ఏపీని పెట్టుబడుల గమ్యస్థానంగా మార్చాయి.. పెట్టుబడులు వారాల వ్యవధిలోనే సాకారమయ్యేలా 2035 నాటికి ఏపీ 'డే-జీరో రెడీ స్టేట్'గా గుర్తింపు పొందడమే లక్ష్యమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. 'వృద్ధి వేగానికి అనుగుణంగా పెట్టుబడులు' (The Fast Lane: Investing at the Speed of Growth) అనే అంశంపై దావోస్‌లో జరిగిన ఏపీ స్టేట్ రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మోడల్‌కు మారిందన్నారు. సమయం ఆదా చేయడమే పెట్టుబడిదారులకు పెద్ద లాభంగా మారుతోంది. అదే రాష్ట్రానికి ఆర్థిక పోటీలో ఆధిక్యత ఇస్తోంది. రాష్ట్ర పెట్టుబడి ప్రోత్సాహక మండలి (SIPB).. వివిధ ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించేందుకు, వివిధ శాఖల మధ్య నెలకొన్న అంతర్గత సమస్యలు పరిష్కరించేందుకు నెలకోసారి సమావేశమవుతోంది. అదేవిధంగా కొత్త ప్రాజెక్టులకు ఆమోదం తెలుపుతోంది. గ్లోబల్ పెట్టుబడిదారుల దృష్టిలో విధానపరమైన సౌకర్యాల కంటే అమలు, కాలపరిమితులపై స్పష్టతే ముఖ్యం. అందుకే మా గవర్నెన్స్ మోడల్ ముందే అంచనా వేయగల, కాలపరిమితితో కూడిన ఫలితాలపై ఆధారపడింది. ల్యాండ్, యుటిలిటీస్, పర్యావరణ అనుమతులు, స్కిల్లింగ్ వంటి అంశాల్లో వరుస అనుమతుల స్థానంలో ప్యారలల్ ప్రాసెసింగ్‌ను ప్రవేశపెట్టడం ద్వారా ప్రాజెక్టుల గ్రౌండింగ్‌కు పట్టే సమయాన్ని గణనీయంగా తగ్గించాం. ఇది నియంత్రణా క్రమశిక్షణను, సంస్థాగత పర్యవేక్షణను కాపాడుతూ మూలధన వేగాన్ని పెంచుతుందని మంత్రి లోకేష్ తెలిపారు.

## 2035 నాటికి "డే-జీరో రెడీ స్టేట్"గా గుర్తింపే లక్ష్యం

ఆంధ్రప్రదేశ్‌లో నిర్ణయాలు వ్యక్తుల ఇష్టానుసారం కాకుండా వ్యవస్థ ఆధారంగా జరుగుతాయి. చట్టబద్ధత, డిజిటలైజేషన్, బాధ్యత.. వేగానికి బలం ఇస్తాయి. పెట్టుబడుల ప్రణాళికలోనే మానవ వనరుల సంసిద్ధతను అనుసంధానించడం జరుగుతోంది. దీంతో పెట్టుబడులు ఎంత వేగంగా వస్తాయో.. అదే వేగంతో నైపుణ్యం కలిగిన కార్మిక శక్తి కూడా అందుబాటులోకి వస్తుంది. 2035 నాటికి ఆంధ్రప్రదేశ్ "డే-జీరో రెడీ స్టేట్"గా గుర్తింపు పొందడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. అంటే పెట్టుబడి నిర్ణయాల అనంతరం.. వారాల వ్యవధిలోనే అమలు ప్రారంభమవుతుంది. రియల్ టైం డేటాతో పనిచేసే యూనిఫైడ్ డిజిటల్ గవర్నెన్స్ ద్వారా జాప్యం, అవరోధాలను ముందుగానే గుర్తించి తదనుగుణంగా మార్పులు చేస్తున్నామని మంత్రి లోకేష్ వివరించారు.

## గత 18 నెలల్లో 50కి పైగా సంస్కరణలు

మా ఆర్టీజీఎస్ ఆధారిత పాలనా విధానం.. విపత్తుల స్పందన, ఆక్వాకల్చర్ నిర్వహణ, ఆరోగ్య సంసిద్ధత, పౌర సేవల్లో ఇప్పటికే ప్రభావాన్ని చూపింది. చట్టబద్ధమైన కాలపరిమితుల విషయంలో డీమ్డ్ అప్రూవల్స్‌ను ప్రవేశపెట్టాం. తద్వారా పెట్టుబడిదారుల్లో అనిశ్చితి తొలగుతుంది. డీ-రెగ్యులేషన్ డ్రైవ్‌లో భాగంగా గత 18 నెలల్లో 50కి పైగా సంస్కరణలు చేపట్టాం. నాలా చట్టాన్ని రద్దు చేశాం. డీ-క్రిమినలైజేషన్ దిశగా మరిన్ని చర్యలు ప్రణాళికలో ఉన్నాయి. మేం రిస్క్ బేస్డ్ రెగ్యులేటరీ ఫ్రేమ్ వర్క్‌ను అనుసరిస్తున్నాం. దీంతో తక్కువ రిస్క్ ఉన్న ప్రాజెక్టులను వేగంగా ఆమోదిస్తాం. అధిక ప్రభావం ఉన్న ప్రాజెక్టుల విషయంలో లోతైన పరిశీలన చేస్తాం. పర్యావరణ, సామాజిక భద్రతా చర్యలను ముందుగానే అమలు చేయడం ద్వారా సుస్థిరత మరింత బలపడుతోంది. సంస్థాగతంగా శాఖలకు స్పష్టమైన అధికారాలు, బాధ్యతలు ఇవ్వడం వల్ల వివిధ శాఖల మధ్య అవరోధాలు, ఫైల్ మూవ్‌మెంట్ తగ్గాయి. ఫలితంగా వేగవంతమైన నిర్ణయాలు, తక్కువ ప్రమాదం, దీర్ఘకాల స్థిరత్వం సాధ్యమవుతున్నాయి. ఇవే గ్లోబల్ పెట్టుబడిదారుల ప్రధాన అంచనాలుగా మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## ప్రతి జిల్లాలో ఎంఎస్ఎంఈ ఆధారిత వృద్ధికి కృషి

పెట్టుబడులకు అనువుగా 175 నియోజకవర్గాల్లోనూ ఎంఎస్ఎంఈ పార్కులను ఏర్పాటు చేస్తున్నాం. పరిశ్రమలు కొన్ని నగరాలకే పరిమితం కాకుండా ప్రతి జిల్లాలో ఎంఎస్ఎంఈ ఆధారిత వృద్ధి ద్వారా ఉద్యోగాలు, ఆదాయం, సంపద సమానంగా పంపిణీ జరుగుతుంది. ప్రతి పార్క్ స్థానిక వనరుల ఆధారంగా రూపొందిస్తున్నాం. అగ్రో-ప్రాసెసింగ్, సముద్ర ఉత్పత్తులు, టెక్స్‌టైల్స్, ఎలక్ట్రానిక్స్ వంటి రంగాలకోసం ప్రత్యేక క్లస్టరింగ్ ఉంటుంది. పరిశ్రమలను ప్రజలకు దగ్గరగా తీసుకురావడం ద్వారా టైర్-2, టైర్-3 ప్రాంతాల్లో ఉపాధి సృష్టి జరుగుతుంది. వలసలు తగ్గుతాయి. ఎంఎస్ఎంఈ పార్కులు పెద్ద పరిశ్రమలకు సప్లైయర్ ఎకోసిస్టమ్స్‌ను బలోపేతం చేస్తాయి. వాల్యూ చైన్ ఇంటిగ్రేషన్ ను మెరుగుపరుస్తాయని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## నమ్మకం, వేగంతో పెట్టుబడుల గమ్యస్థానంగా ఏపీ

పరిశ్రమల వృద్ధి ద్వారా ఉద్యోగ, ఉపాధి సృష్టి, పేదరిక నిర్మూలనతోపాటు సమగ్ర ఆర్థిక వృద్ధి సాధ్యమవుతుంది.పరిశ్రమలకు వేగవంతమైన అనుమతులు, మౌలిక వసతులు,మానవ వనరుల కల్పన ఏపీ ప్రత్యేకత. విధానాల స్థిరత్వం,సంస్థల విశ్వసనీయత కలిసి దీర్ఘకాలిక పెట్టుబడులకు గట్టి భరోసా ఇస్తున్నాయి. నమ్మకం,వేగం కలిసి ప్రపంచపోటీ వాతా వరణంలో ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేక పెట్టుబడి గమ్యస్థానంగా నిలబెడుతున్నాయని మంత్రి లోకేష్ చెప్పారు.

ఈ కార్యక్రమంలో కెర్నీ(Kearney) సీనియర్ పార్ట్‌నర్ సుకేతు గాంధీ, గూగుల్ ఏసియా-పసిఫిక్ ప్రెసిడెంట్ సంజయ్ గుప్తా, కాగ్నిజెంట్ గ్లోబల్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ జతిన్ దలాల్, రెన్యూ(ReNew) ఛైర్మన్, సీఈవో సుమంత్ సిన్హా , తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో టెక్ డెలివరీ సెంటర్ ఏర్పాటు చేయండి

**- హెచ్‌సీఎల్ సీఈవో, ఎండీ విజయకుమార్‌తో భేటీలో మంత్రి లోకేష్**



దావోస్/స్విట్జర్లాండ్ (చైతన్యరథం): హెచ్‌సీఎల్ సీఈవో, ఎండీ సి.విజయ కుమార్‌తో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్ లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... గ్లోబల్ డెలివరీ, మేనేజ్డ్ సర్వీసులకు అనుసంధానించి కనీసం 10వేల మంది ఉద్యోగుల సామర్థ్యంతో విశాఖపట్నంలో ఒక కొత్త హెచ్‌సీఎల్ టెక్ డెలివరీ సెంటర్ /జీసీసీ సర్వీస్ లైన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. హెచ్‌సీఎల్ టెక్ గన్నవరం క్యాంపస్‌ను రాబోయే 3-5 ఏళ్లలో 20వేల మంది ఉద్యోగులకు విస్తరించడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన డిజిటల్ ఇంజ నీరింగ్, ఐటీ సేవల హబ్‌గా తీర్చిదిద్దండి. హెచ్‌సీఎల్ ఫౌండేషన్ నిర్మాణాత్మక మార్గదర్శకత్వం, ఇంక్యుబేషన్, ఎంటర్‌ప్రైజ్ టెక్నాలజీ మార్గదర్శకత్వం, మార్కెట్ యాక్సెస్‌ను అందిస్తూ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా ఏపీలో 100స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వండి. ఏపీలోని ఐఐటీలు, రాష్ట్ర విశ్వవిద్యాలయాలు, నైపుణ్య సంస్థలతో కలిసి ఉమ్మడి ఏఐ ఇన్నోవేషన్, ఎడ్‌టెక్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయండి. ఏపీలోని గ్రామీణ ప్రాంతాలు, టైర్-2 నగరాల్లో యువత కోసం ఏపీఎస్ఎస్‌డీసీతో కలిసి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిం చండి. విశాఖపట్నంలో హెచ్‌సీఎల్ టెక్ జీసీసీ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏర్పాటు చేయాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ తాజా ప్రతిపాదనలను పరిశీలిస్తామని హెచ్‌సీఎల్ సీఈవో చెప్పారు.

# టీడీపీ10వ బ్యాచ్ క్యాడర్ శిక్షణ తరగతులు ఘనంగా ప్రారంభం

అమరావతి (చైతన్యరథం): మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం 10వ బ్యాచ్ క్యాడర్ శిక్షణ తరగతులు ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. శాసనమండలి ప్రభుత్వ విప్, పార్టీ మానవ వనరుల విభాగం ఛైర్మన్ డాక్టర్ వేపాడ చిరంజీవిరావు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు టీడీ జనార్దన్, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, తదితర ముఖ్య నేతలు హాజరయ్యారు. శిక్షణ ప్రారంభానికి ముందు నాయకులందరూ పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని, ముఖ్యంగా 'సూపర్ సిక్స్' వంటి ప్రతిష్టాత్మక పథకాల ప్రయోజనాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించిన గణాంకాలను ప్రతి కార్యకర్త పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలని, అప్పుడే క్షేత్రస్థాయిలో ప్రజలకు వాస్తవాలను వివరించడం సాధ్యమవుతుందని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా విచ్చేసిన మండల స్థాయి అధ్యక్షులు, జనరల్ సెక్రటరీలకు ఈ తరగతుల్లో పార్టీ చరిత్ర, సిద్ధాంతాలు, కూటమి ప్రభుత్వ విజయాలు మరియు ప్రస్తుత కాలంలో సాంకేతికతను సమర్థవంతంగా ఎలా వినియోగించుకోవాలో నిపుణులు శిక్షణ ఇస్తున్నారు. పార్టీ కేడర్‌ను అన్ని విధాలా సన్నద్ధం చేసి, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య బలమైన వారధిగా నిలపడమే ఈ శిక్షణ తరగతుల ముఖ్య ఉద్దేశమని నాయకులు ఈ సందర్భంగా వెల్లడించారు.



# విశాఖపట్నంలో గ్లోబల్ డెలివరీ సెంటర్




- ఏర్పాటు చేయాలని యాక్సెంచర్‌కు మంత్రి లోకేష్ వినతి
- సంస్థ సీఎస్ఓ మనీష్ శర్మతో దావోస్‌లో భేటీ

దావోస్/స్విట్జర్లాండ్ (చైతన్యరథం): టెక్నాలజీ, డిజిటల్, కన్సల్టింగ్ సేవల్లో అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన యాక్సెంచర్ (Accenture) సంస్థ చీఫ్ స్ట్రాటజీ అండ్ సర్వీస్ ఆఫీసర్ మనీష్ శర్మతో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నంలో మౌలిక సదుపాయాలు, ప్రతిభ లభ్యత, పెరుగుతున్న సాంకేతిక పర్యావరణ వ్యవస్థను ఉపయోగించుకుని ఏఐ, క్లౌడ్, డిజిటల్ కార్యకలాపాలపై దృష్టి సారించడానికి విశాఖలో గ్లోబల్ డెలివరీ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. యువతను భవిష్యత్తుకు సిద్ధం చేసే డిజిటల్ టాలెంట్ పైప్ లైన్‌ను నిర్మించడం, యాక్సెంచర్‌కు అవసరమైన వర్క్ ఫోర్స్ తయారీ, ఆంధ్రప్రదేశ్‌లో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు ఫ్యూచర్ రైట్ స్కిల్స్ నెట్‌వర్క్ (FRSN) ద్వారా సహకారం అందించండి. క్వాంటం కంప్యూటింగ్ అప్లికేషన్లు, ఎకోసిస్టమ్ డెవలప్‌మెంట్ తో పాటు స్టార్టప్ లకు మద్దతు ఇచ్చేందుకు అమరావతి క్వాంటం వ్యాలీలో భాగస్వామ్యం వహించండి. జెన్ ఏఐ, ఎక్స్ ఆర్, బ్లాక్ చైన్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై దృష్టి సారించిన యాక్సెంచర్ ఇన్నోవేషన్ ల్యాబ్‌ను రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (RTIH)తో అనుసంధానించి సహ ఆవిష్కరణలపై దృష్టిసారించాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. మంత్రి లోకేష్ ప్రతిపాదనలపై యాక్సెంచర్ చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ మనీష్ శర్మ మాట్లాడుతూ... తమ సంస్థ 2023లో బెంగుళూరులో ఒక జనరేటివ్ ఏఐ స్టూడియోను ప్రారంభించిందన్నారు. ఇది రాబోయే మూడేళ్లలో ఏఐపై ప్రపంచవ్యాప్తంగా 3 బిలియన్ డాలర్ల పెట్టుబడిలో భాగమన్నారు. యాక్సెంచర్ సంస్థ ఏఐ, డిజిటల్ టాలెంట్ అభివృద్ధిపై గణనీయంగా పెట్టుబడులు పెడుతోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో 80వేల ఏఐ ఫోకస్డ్ ప్రొఫెషనల్స్‌ను తయారు చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో అధికభాగం భారత్ పైనే దృష్టి పెట్టామని చెప్పారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

# కలిసి పనిచేద్దాం




- జాయింట్ రీసెర్చి, కరిక్యులమ్ డెవలప్‌మెంట్‌పై సహకరించండి
- కేంబ్రిడ్జి యూనివర్సిటీ వీసీ డెబ్బీ ప్రెంటిస్‌కు మంత్రి లోకేష్ వినతి

దావోస్/స్విట్జర్లాండ్ (చైతన్యరథం): ప్రపంచ ప్రఖ్యాతి చెందిన యూనివర్సిటీ ఆఫ్ కేంబ్రిడ్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డెబ్బీ ప్రెంటిస్‌తో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ, ఎయిడెడ్ స్కూళ్లలో 8-10 తరగతుల విద్యార్థులకు కెపాసిటీ బిల్డింగ్‌లో భాగంగా వాతావరణ మార్పులపై అవగాహన, సుస్థిరత, భవిష్యత్ నైపుణ్యాలపై కేంబ్రిడ్జి సర్టిఫైడ్ ఆన్‌లైన్ కోర్సులను ప్రారంభించాలని కోరారు. ఏపీలోని యూనివర్సిటీలతో కలిసి జాయింట్ రీసెర్చి, కరిక్యులమ్ డెవలప్‌మెంట్, ఫ్యాకల్టీ ఎక్స్చేంజీలపై నిర్మాణాత్మక ఒప్పందానికి చొరవ చూపండి. సౌతాంప్టన్ - కేంబ్రిడ్జి మోడల్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రతిభావంతులైన విద్యార్థులకు డెడికేటెడ్ స్కాలర్ షిప్‌లు, ఫాస్ట్‌ట్రాక్ అడ్మిషన్ల ద్వారా ప్రోత్సాహం కల్పించండి. ఏఐ, డేటా సైన్స్ ఇంజనీరింగ్ వంటి అధునాతన సాంకేతికతలపై జాయింట్ రీసెర్చ్ ప్రోగ్రామ్‌ల కోసం ఆంధ్రా యూనివర్సిటీ, ఐఐటీ-తిరుపతి వంటి సంస్థలతో కేంబ్రిడ్జి వర్సిటీ కలిసి పనిచేసే అంశాన్ని పరిశీలించండి. భారత్‌లో కేంబ్రిడ్జి విద్యాసంస్కరణలకు అనుగుణంగా ఏపీ విశ్వవిద్యాలయాల కోసం ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్, అధునాతన బోధనా పద్ధతులపై ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. దీనిపై కేంబ్రిడ్జి వైస్ ఛాన్సలర్ డెబ్బీ ప్రెంటిస్ స్పందిస్తూ... భారత్ లో సిఐఆర్ఎఫ్ ద్వారా తాము క్లైమెట్ ఎడ్యుకేషన్, బోధనా పద్ధతులు, డిజిటల్ స్కిల్స్, లాంగ్వేజ్ ప్రోగ్రామ్స్‌పై దృష్టిసారించి నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని తెలిపారు.

# ఆర్‌టీఐహెచ్‌తో కలిసి స్టార్టప్‌లకు మార్గదర్శకత్వం

**- టెక్ మహీంద్రా సీఈవో మోహిత్ జోషికి మంత్రి లోకేష్ వినతి**



దావోస్/స్విట్జర్లాండ్ (చైతన్యరథం): టెక్ మహీంద్ర సీఈవో అండ్ ఎండీ మోహిత్ జోషీతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్ లో భేటీ అయ్యారు. విజయవాడలో టెక్ మహీంద్ర ఐటీ క్యాంపస్ (5నుంచి 10వేలమంది ఉద్యోగులతో) ఏర్పాటు చేయాలని, విశాఖపట్నంలో డెలివరీ విస్తరణ పనులను వేగవంతం చేయాలని కోరారు. ఏఐ అండ్ ఎంఎల్, క్లౌడ్ ఐఓటీ, సైబర్ సెక్యూరిటీ, ఇండస్ట్రీ 4.0 కోసం విజయవాడ లేదా వైజాగ్‌లో టెక్ మహీంద్రా స్కిల్లింగ్ క్యాంపస్ ఏర్పాటు చేయండి. ఏపీ బేస్ట్ టెక్నాలజీ స్టార్టప్‌లకు మార్గదర్శకత్వం, స్కేల్ చేయడానికి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (RTIH)తో భాగస్వామ్యం వహించండి. స్మార్ట్ మ్యానుఫ్యాక్చరింగ్, అడ్వాన్స్‌డ్ ఇండస్ట్రియల్ ఆటోమేషన్‌పై దృష్టిసారించి తిరుపతి ఐఐటీలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయండి. టెక్ మహీంద్రా -- స్ట్రేంజ్‌వర్క్స్ తో అనుసంధానించిన అమరావతి క్వాంటం వ్యాలీలో క్వాంటం కంప్యూటింగ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయండి. ఏఐ అండ్ ఎంఎల్, క్వాంటం టెక్నాలజీల్లో ఆచరణాత్మక శిక్షణ, అప్లయిడ్ రీసెర్చ్, టాలెంట్ పైప్‌లైన్ కోసం ఏపీలోని విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యం వహించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. దీనిపై మోహిత్ జోషీ స్పందిస్తూ... టెక్ మహీంద్రా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో భాగస్వామ్యం కుదుర్చుకుని, భారతదేశపు మొట్టమొదటి రాష్ట్రవ్యాప్త సైబర్ సెక్యూరిటీ ఆపరేషన్స్ సెంటర్ (ఏపీ-సీఎస్ఓసీని) నెలకొల్పిందని తెలిపారు. ఏపీ తాజా ప్రతిపాదనలను పరిశీలిస్తామని మోహిత్ జోషి పేర్కొన్నారు.

# తెలుగు రాష్ట్రాల అభివృద్ధి మంత్రం.. పరస్పర సహకారం!

- ప్రగతి ప్రణాళికలపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, ఏపీ మంత్రి లోకేష్ చర్చలు
- విద్యా సంస్కరణలు, ఐటీ ప్రగతి గురించి స్నేహపూర్వక సంభాషణ
- తెలంగాణ స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం పరిశీలించాలని ఏపీ విద్యామంత్రిని కోరిన తెలంగాణ సీఎం
- దావోస్‌లో సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మంత్రి లోకేష్



దావోస్/స్విట్జర్లాండ్ (చైతన్యరథం): పరస్పర సహకారంతోనే తెలుగు రాష్ట్రాల అభివృద్ధి సాధ్యమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, ఏపీ మంత్రి నారా లోకేష్ అభిప్రాయ పడ్డారు. దావోస్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కలిశారు. ఈ సందర్భంగా సీఎంను మంత్రి లోకేష్ మంగళగిరి శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. అదే విధంగా మంత్రి లోకేష్‌ను సీఎం రేవంత్ సత్కరించారు. ఏపీ విద్యాశాఖలో చేపట్టిన సంస్కరణలు, ఐటీ ప్రగతి గురించి మంత్రి లోకేష్ వివరించారు. ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కోసం తీసుకుంటున్న చర్యలు, వస్తున్న ఫలితాలపై చర్చసాగింది. తెలంగాణలో సాగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి సీఎం రేవంత్‌రెడ్డి తెలియజేశారు. ముఖ్యంగా స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా టాటా సంస్థ సహకారంతో తెలంగాణ రాష్ట్రంలో ఐటీఐలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశామని, స్కిల్ క్యాంపస్‌లుగా తీర్చిదిద్దిన ఐటీఐలను సందర్శించాలని సీఎం కోరారు. కోట్లాది మంది దర్శించుకునే ములుగు జిల్లాలో వనదేవతల సన్నిధి మేడారం సమ్మక్క సారలమ్మ దేవస్థానం ఆధునీకరణ పనులు వందల కోట్లతో చేపట్టామని వివరించారు. దశాబ్దాలుగా ఏ ఒక్క ప్రభుత్వం చూపని చొరవ ఇదని, రహదారులు, మౌలిక సదుపాయాలన్నీ కల్పించామని, వనదేవతలను దర్శించుకోవాలని మంత్రి నారా లోకేష్‌ని సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. పరస్పర సహకారంతోనే తెలుగు రాష్ట్రాల అభివృద్ధి సాధ్యమని సీఎం చెప్పారు. పెట్టుబడుల సాధనలో పోటీపడి దేశానికే తెలుగు రాష్ట్రాలు ఆదర్శంగా నిలవనున్నాయని సీఎం, మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

# మిక్స్‌డ్ యూజ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుల్లో పెట్టుబడి పెట్టండి

**- బ్లాక్‌స్టోన్ చైర్మన్ స్టీఫెన్ ఎ స్వార్జ్‌మాన్‌కు మంత్రి లోకేష్ వినతి**

దావోస్/స్విట్జర్లాండ్ (చైతన్యరథం): బ్లాక్ స్టోన్ చైర్మన్ అండ్ సీఈవో, సహ వ్యవస్థాపకుడు స్టీఫెన్ ఎ. స్వార్జ్‌మాన్ తో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఎంబసీ ఆఫీస్ పార్క్స్, నెక్సస్ సెలెక్ట్ ట్రస్ట్ వంటి సంస్థల ద్వారా విశాఖపట్నంలో గ్రేడ్ ఎ ఆఫీస్ స్పేస్, ఇంటిగ్రేటెడ్ మిక్స్‌డ్ యూజ్ డెవలప్‌మెంట్‌లో పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలించాలని కోరారు. మ్యానుఫ్యాక్చరింగ్ లెడ్ సప్లయ్ చైన్స్, పోర్టు లింక్డ్ లాజిస్టిక్స్, రీజనల్ డిమాండ్‌ను లక్ష్యంగా చేసుకుని చెన్నై -- బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్ (సీబీఐసీ), విశాఖపట్నం-చెన్నయ్ ఇండస్ట్రియల్ కారిడార్ (వీసీఐసీ)ల పరిధిలో ఇండస్ట్రియల్, లాజిస్టిక్ పార్కుల అభివృద్ధిపై దృష్టిసారించండి. పెరుగుతున్న పట్టణీకరణ, వ్యవస్థీకృత రిటైల్ వృద్ధి, కార్యాలయాల ఆధారిత వినియోగాన్ని అందిపుచ్చుకోవడానికి, అమరావతితో సహా ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన పట్టణ కేంద్రాల్లో సంస్థాగత స్థాయి రిటైల్, వినోదం, ఆతిథ్య, బహుళ-వినియోగ ఆదాయాన్ని సృష్టించే వాణిజ్య సముదాయాల ఏర్పాటును పరిశీలించండి. తీరప్రాంత కనెక్టివిటీ, స్కేలబుల్ విద్యుత్ లభ్యత, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, టెక్నాలజీ హబ్‌గా ఉన్న విశాఖపట్నంలో హైపర్ స్కేల్ డేటా-సెంటర్ పెట్టుబడులను పరిశీలించాల్సిందిగా మంత్రి లోకేష్



విజ్ఞప్తి చేశారు. బ్లాక్ స్టోన్ చైర్మన్ స్టీఫెన్ ఎ. స్వార్జ్‌మాన్ స్పందిస్తూ... పంచశీల్ రియల్టీతో కలిసి, నవీ ముంబైలో సుమారు 500 మెగావాట్ల హైపర్‌స్కేల్ డేటా-సెంటర్ క్యాంపస్‌ను అభివృద్ధి చేస్తున్నామని, దీనిపై సుమారు రూ.20వేల కోట్ల పెట్టుబడి పెడుతున్నట్లు చెప్పారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని తెలిపారు.

- పాలనకు కేంద్ర బిందువుగా డిజిటల్ వ్యవస్థలు
- ఏపీకి 160 గిగావాట్ల పునరుత్పాదక శక్తి సామర్థ్యం
- భారత్‌లోనే తొలి గ్రీన్ అమ్మోనియా టెర్మినల్ మా రాష్ట్రంలోనే
- రెన్యూ పవర్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేష్

## ఎలక్ట్రానిక్స్, క్లీన్ మ్యానుఫ్యాక్చరింగ్‌కు..
# నమ్మకమైన గమ్యస్థానంగా ఏపీ



దావోస్ (చైతన్యరథం): ఎలక్ట్రానిక్స్, క్లీన్ మ్యానుఫ్యాక్చరింగ్‌కు నమ్మకమైన గమస్థానంగా ఏపీని తీర్చిదిద్దుతున్నామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. దావోస్‌లో 'బహుళ వాస్తవాలను సమతుల్యం చేస్తూ ముందుకు సాగడం.. శక్తి దౌత్యం, కార్బన్ ఉద్గారాల తగ్గింపు, డిజిటలైజేషన్' (Navigating Multiple Realities: Energy Diplomacy, Decarbonization & Digitalization) అంశంపై రెన్యూ(=వచీవఞ) పవర్ సంస్థ ఆధ్వర్యంలో దావోస్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రపంచంలో మూడు 'డి'లు ప్రాముఖ్యత సంతరించుకున్నాయన్నారు. డిజిటలైజేషన్, డీ కార్బనైజేషన్, డీ–గ్లోబలైజేషన్ అనే మూడు శక్తివంతమైన ధోరణులు నిర్ణయిస్తున్న ఒక చారిత్రక మలుపు దశలో మనం ఉన్నాం. ఇవి ఊహాత్మక ఆలోచనలు కాకుండా, ప్రభుత్వాలు సమాంతరంగా ఎదుర్కొని నిర్వహించాల్సిన స్పష్టమైన, పరస్పరం అనుసంధానమైన వాస్తవాలు. డిజిటల్ వ్యవస్థలు పాలనకు కేంద్ర బిందువుగా మారాయి. ఆంధ్రప్రదేశ్ ఐటీ మంత్రిగా డిజిటలైజేషన్ నా ప్రధాన బాధ్యత. ఏఐ, డేటా సెంటర్ల నుంచి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వరకు వృద్ధి పూర్తిగా డిజిటల్ ఆధారితమే. కానీ డిజిటలైజేషన్ వెనుక కఠోర వాస్తవం కూడా ఉంది. డిజిటల్ వృద్ధికి భారీ ఇంధన అవసరం ఉంటుంది. డేటా సెంటర్లు, క్లౌడ్ ప్లాట్‌ఫామ్ లు, ఏఐ కంప్యూట్.. స్వచ్ఛమైన, నమ్మదగిన విద్యుత్ లేకుండా విస్తరించలేవని మంత్రి లోకేష్ వివరించారు.

### 160 గిగావాట్ల పునరుత్పాదక శక్తి సామర్థ్యం ఏపీకి ఉంది

డీ కార్బనైజేషన్ డిజిటల్ భవిష్యత్తుకు సుస్థిర ఇంధనం. డీ కార్బనైజేషన్ వేరే అజెండా కాదు. ఇది డిజిటలైజేషన్‌కు విడదీయరాని భాగం. మా వ్యూహం చాలా స్పష్టం. ప్రతి కొత్త మెగావాట్ డిజిటల్ సామర్థ్యానికి సమానంగా గ్రీన్ ఎనర్జీ ఉండాలి. ఈ మార్పునకు ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకంగా అనుకూలంగా ఉంది. సోలార్ పవర్, విండ్ పవర్, పంప్డ్ స్టోరేజీ అభివృద్ధి చెందుతున్న దీర్ఘకాలిక నిల్వ సాంకేతికతలు. మొత్తంగా సుమారు 160 గిగావాట్ల పునరుత్పాదక శక్తి సామర్థ్యం ఏపీకి ఉంది. ఇది అంతరాయంగా వచ్చే విద్యుత్ కాదు.. 24x7 గ్రీన్ పవర్ అందించే సామర్థ్యం. ఇది ఆంధ్రప్రదేశ్‌ను కేవలం స్వచ్ఛమైన విద్యుత్ ఉత్పత్తికే కాదు, దిగువ స్థాయి గ్రీన్ పరిశ్రమలకు కూడా ఆదర్శ కేంద్రంగా మారుస్తోందని మంత్రి లోకేష్ తెలిపారు.

### భారత్‌లోనే తొలి గ్రీన్ అమ్మోనియా టెర్మినల్ ఏపీలో

గ్రీన్ అమ్మోనియా, గ్రీన్ విమాన ఇంధనం, గ్రీన్ అల్యూమినియం విషయంలో.. భారత్‌లోనే తొలి గ్రీన్ అమ్మోనియా టెర్మినల్, ప్రపంచంలోనే అతిపెద్దది (1.5 మీూూ సామర్థ్యంతో) ఆంధ్రప్రదేశ్‌లో ఉంది. వచ్చే ఏడాదికి ఈ ప్రాజెక్టును అప్పగించనున్నారు. మూడు 'డీ'లు ఎలా ఒకచోట కలుస్తాయో చెప్పే అద్భుత ఉదాహరణ ఇదని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

### ఎలక్ట్రానిక్స్, క్లీన్ మ్యానుఫ్యాక్చరింగ్‌కు నమ్మకమైన గమ్యస్థానంగా ఏపీ

మూడో 'డీ' అయిన డీ–గ్లోబలైజేషన్. అంటే గ్లోబలైజేషన్ నుంచి వెనక్కి రావడం కాదు. గ్లోబల్ సప్లయి చైన్స్‌కు సమతుల్యతను తిరిగి తీసుకురావడం. తయారీ రంగం ఇప్పుడు కేంద్రీకరణ నుంచి స్థిరత్వం, వైవిధ్యం, నమ్మకంపై ఆధారపడే దిశగా మారుతోంది. ఆంధ్రప్రదేశ్‌ను ఎలక్ట్రానిక్స్, క్లీన్ మ్యానుఫ్యాక్చరింగ్, ఎగుమతి ఆధారిత పారిశ్రామిక వ్యవస్థలకు నమ్మకమైన గమ్యస్థానంగా తీర్చిదిద్దుతున్నాం. భారీ స్థాయిలో అమలు చేసే సామర్థ్యం, వేగవంతమైన కార్యాచరణ, స్థిరమైన అభివృద్ధి, విధానాల్లో నిశ్చితత్వం ఏపీ సొంతమని మంత్రి లోకేష్ చెప్పారు.

నాలుగో 'డీ'రాజనీతి. డిజిటలైజేషన్, డీకార్బనైజేషన్, డీ–గ్లోబలైజేషన్.. ఇవన్నీ చివరకు నాలుగో 'డీ'లో కలుస్తాయి. ఈ మార్పులేవీ ఒంటరిగా జరగవు. ఇంధనం సరిహద్దులు దాటి ప్రవహిస్తుంది. సాంకేతిక ప్రమాణాలు గ్లోబల్‌గా నిర్ణయించడం జరుగుతుంది. సరఫరా గొలుసులు నమ్మకం, సమన్వయంపై ఆధారపడి ఉంటాయి. ప్రభుత్వాలు అన్నీ ఒకే వేగంతో లేదా ఒకే ప్రాధాన్యాలతో ముందుకు సాగవు. ఒక రాష్ట్ర ప్రభుత్వంగా, జాతీయ స్థాయిలో ఎన్డీయే భాగస్వామిగా సమన్వయమైన, అనుకూల విధానాలను క్రియాశీలంగా రూపుదిద్దుతున్నాం. ఈ సమన్వయం పెట్టుబడిదారులు, భాగస్వాములకు స్పష్టత, అంచనా, విశ్వాసాన్ని ఇస్తుంది. ఇవి భవిష్యత్ సవాళ్లు కాదు.. ఇవి నేటి అమలు ప్రాధాన్యాలు. ఈ కొత్త బహుళ 'డీ'ల ప్రపంచానికి ఆంధ్రప్రదేశ్ పూర్తిగా సిద్ధంగా ఉందని, ఏపీతో భాగస్వామ్యం కావాలని మంత్రి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర పునరుత్పాదక విద్యుత్ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి, ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఫాతిహ్ బిరోల్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో శాశ్వత ఉబెర్ టెక్నాలజీ క్యాంపస్ ఏర్పాటు చేయండి

- ఉబెర్ వైస్ ప్రెసిడెంట్ మధుకన్నన్‌తో భేటీలో మంత్రి లోకేష్ వినతి



దావోస్/స్విట్జర్లాండ్ (చైతన్యరథం): ఉబెర్ వైస్ ప్రెసిడెంట్ మధుకన్నన్‌తో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్ లో భేటీ అయ్యారు. విస్తృతమైన కనెక్టివిటీ, మౌలిక సదుపాయాలు కలిగిన విశాఖపట్నంలో శాశ్వత ఉబెర్ టెక్నాలజీ క్యాంపస్ ఏర్పాటు చేయాలని కోరారు. రవాణా మౌలిక సదుపాయాల ప్రణాళిక, పట్టణ మొబిలిటీ నిర్వహణ, లాజిస్టిక్స్ ఆప్టిమైజేషన్‌లో ఉబర్ ప్లాట్‌ఫారమ్‌లు, డేటా విశ్లేషణలపై దృష్టిసారించిన ఉబెర్... ఏపీలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిర్మాణాత్మక సాంకేతిక సహకారాన్ని అందించాలి. విశాఖలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (జశీజు) ద్వారా గ్లోబల్ సేఫ్టీ ఫీచర్ ఇన్నోవేషన్‌లపై దృష్టిసారించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఉబెర్ వైస్ ప్రెసిడెంట్ మధుకన్నన్ స్పందిస్తూ... భారత్ లో 2013 నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తున్న తమ సంస్థ ... దేశంలోని 129 నగరాల్లో సేవలందిస్తోందన్నారు. ప్రపంచంలో అతిపెద్ద మొబిలిటీ మార్కెట్‌లో ఒకటిగా ఉన్నాం. భారత్ లో మల్టీమోడల్ మొబిలిటీ, డెలివరీ సేవలు (రైడ్ హైలింగ్, ఉబెర్ ఈట్స్, ఉబెర్ డైరెక్ట్, ఇంటర్ సిటీ ట్రావెల్) అందిస్తున్నాం. ఉబెర్ ఇంటర్ సిటీ దేశవ్యాప్తంగా 3వేలకు పైగా మార్గాల్లో పనిచేస్తోంది. మిలియన్ కంటే ఎక్కువగా డ్రైవర్, డెలివరీ భాగస్వాములతో దేశవ్యాప్తంగా పర్యావరణ వ్యవస్థ, సౌకర్యవంతమైన ఉపాధి కల్పనకు దోహదపడుతున్నాం. ప్రస్తుతం బెంగళూరు, హైదరాబాద్ లలో మేజర్ టెక్నాలజీ అండ్ ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ హబ్ లను నిర్వహిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని ఆండ్రూ మెక్ డోనాల్డ్ తెలిపారు. (ప్రపంచవ్యాప్తంగా 70కి పైగా దేశాల్లో మొబిలిటీ సేవలను అందిస్తున్న ఉబెర్ సంస్థ... రూ.14.73లక్షల కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ కలిగి ఉంది.)

## జగన్ తీర్థయాత్రలు చేసుకోవాల్సిందే

- మంత్రి నిమ్మల రామానాయుడు ఎద్దేవా
- సహచర మంత్రి సత్యకుమార్‌తో కలిసి చిలకలూరిపేటలో ఎడ్ల పోటీల సందర్శన
- విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన మంత్రులు



చిలకలూరిపేట (చైతన్యరథం): జగన్ రెడ్డి పాదయాత్రలు, బస్సు యాత్రలు కాదు.. తీర్థయాత్రలు చేసుకోవాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఎద్దేవా చేశారు. పల్నాడు జిల్లా చిలకలూరి పేటలో గురువారం ఒంగోలు జాతి ఎడ్ల పోటీలను సందర్శించిన మంత్రులు నిమ్మల రామానాయుడు, సత్యకుమార్ యాదవ్.. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ఒంగోలు జాతి ఎడ్లు రాష్ట్రానికే కాదు యావత్ ప్రపంచానికే తలమానికం అన్నారు. జగన్ పాలనలో రాష్ట్రంలో ఇరిగేషన్ రంగం విధ్వంసానికి గురయిందన్నారు. రాష్ట్రంలో 1050 ఎత్తిపోతల పథకాలు ఉంటే, వాటి నిర్వహణకు జగన్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. జగన్ నిర్లక్ష్యం వల్ల 840 పథకాలు పని చేయడం లేదు. రాష్ట్రంలో ఉన్న 1050 ఎత్తిపోతల పథకాలకు మరమ్మతులు చేసి, 6 ఏళ్ళు నిర్వహణ బాధ్యతలు చూసేలా టెండర్లు పిలుస్తున్నాం. గత ప్రభుత్వం లాకులు, గేట్లు, షటర్లు, రోప్స్‌కు కనీసం గ్రీజు కూడా పెట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించింది. నేడు సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో ఇరిగేషన్ రంగాన్ని గాడిలో పెడుతున్నాం. జగన్ యాత్ర చేస్తాను అనేది ప్రజలకు సేవ చేయడానికి కాదు. నాడు ఒక్క ఛాన్స్ అంటే జగన్ నిజస్వరూపం తెలియక జనం అధికారం ఇచ్చారు. జగన్ అసలు నైజం ప్రజలకు పూర్తిగా అర్థమయింది. ఆయన ఎన్ని యాత్రలు చేసినా ఇక జనం నమ్మబోరు. ల్యాండ్, మైన్, లిక్కర్, మాదిరి ప్రజల ఆస్తులు దోచుకోవడానికే జగన్ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చారు. వారసత్వంగా వచ్చిన ఆస్తులను సైతం జగన్ దోచుకోవాలని చూసాడు. ప్రజల ఆశీర్వాదంతో వచ్చిన కూటమి ప్రభుత్వం దానిని రద్దు చేసింది. రాజముద్ర ఉండాల్సిన పాస్ పుస్తకాలను జగన్ ఫొటోలతో, వైసీపీ రంగుల్లో ముద్రించారు. నేడు కూటమి ప్రభుత్వం రాజముద్రతో, క్యూ ఆర్ కోడ్‌తో అత్యంత భద్రంగా పాస్ పుస్తకాలు ముద్రిస్తోందని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.

# క్వాంటమ్ నిపుణుల కొరత

- ప్రపంచవ్యాప్తంగా అందుబాటు మూడింట ఒకవంతు మాత్రమే
- అధిగమించేందుకు ఏపీ నిర్మాణాత్మక చర్యలు
- మూడు దశల్లో క్వాంటం నైపుణ్య పైప్‌లైన్ సన్నద్ధ ప్రణాళిక
- జులై నాటికి దక్షిణాసియాలో శక్తివంతమైన క్వాంటమ్ కంప్యూటర్ ఏపీలో ఆవిష్కరిస్తాం
- అమరావతిలో క్వాంటమ్ కంప్యూటర్ తయారీ, ఎగుమతులే మా లక్ష్యం
- డబ్ల్యూఈఎఫ్ క్వాంటమ్ కంప్యూటింగ్ సదస్సులో మంత్రి నారా లోకేష్



దావోస్/స్విట్జర్లాండ్ (చైతన్యరథం): క్వాంటమ్ కంప్యూటింగ్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగమని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. నైపుణ్యాలు, కొలాబరేషన్ ద్వారా క్వాంటం ఆవిష్కరణలను వేగవంతం చేయడం (Skills & Collaboration: Accelerating Quantum Innovation) అనే అంశంపై వరల్డ్ ఎకనమిక్ ఫోరం వేదికగా జరిగిన సదస్సులో మంత్రి లోకేష్ ప్రసంగించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... 2024లో 1.3 బిలియన్లు (రూ.10,790 కోట్లు)గా ఉన్న క్వాంటం కంప్యూటింగ్ మార్కెట్... 2025లో 3.77 బిలియన్ డాలర్లకు చేరుకుందన్నారు. ఇది దాదాపు మూడు రెట్లు అధికం. ప్రపంచ క్వాంటం కంప్యూటింగ్ మార్కెట్... 41.8% సమ్మిళిత వార్షిక వృద్ధి రేటు (CAGR)తో 2030 నాటికి 20 బిలియన్ డాలర్లకు చేరుకుంటుంది. 2035 నాటికి క్వాంటం టెక్నాలజీలు 97 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని సృష్టించగలవని మెకిన్సే అంచనా వేసింది. ప్రభుత్వాలు, వ్యాపారసంస్థలు, విద్యాసంస్థలు క్వాంటం టెక్నాలజీల ట్రాన్స్‌ఫర్మేషన్ సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడానికి క్వాంటం ఎకానమీ నెట్‌వర్క్ ఒక ముఖ్యమైన వేదికను అందిస్తుంది. భారతదేశంలో క్వాంటం హబ్‌గా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన నేను... దక్షిణాసియాలో అత్యంత శక్తివంతమైన క్వాంటం కంప్యూటర్‌కు త్వరలో ఆతిథ్యం ఇవ్వనున్న దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాను. ఈరోజు మన చర్చలు క్వాంటం భవిష్యత్తు నిర్మాణాన్ని రూపొందిస్తాయని నేను విశ్వసిస్తున్నాను. MIT క్వాంటం ఇండెక్స్ 2025 ప్రకారం 2018 నుంచి క్వాంటం నైపుణ్య అవసరాలు దాదాపు మూడు రెట్లు పెరిగాయి. 2020 నుంచి క్వాంటం ఉద్యోగాలు 180% పెరిగాయి. ప్రస్తుత ప్రపంచ క్వాంటమ్ మార్కెట్‌కు అవసరమైన అభ్యర్థుల్లో మూడోవంతు (30 వేల మంది) మాత్రమే అర్హత కలిగిన నిపుణులు ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా 176 విశ్వవిద్యాలయాలు క్వాంటం ప్రోగ్రామ్‌లలో విద్యను అందిస్తుండగా, 29 మాత్రమే గ్రాడ్యుయేట్ డిగ్రీలను అందిస్తున్నాయి. ఈ అంతరం పీహెచ్‌డీలకు సంబంధించినది కాదు, హైబ్రిడ్ ప్రాక్టీషనర్లది. క్వాంటం భవిష్యత్తును టెక్నాలజీ మాత్రమే నిర్ణయించదు. మనం నైపుణ్యాలు, పరిశోధన పర్యావరణ వ్యవస్థలు, వాణిజ్యీకరణ మార్గాలను ఎంత సమర్థవంతంగా నిర్మిస్తామన్న దానిపై ఆధారపడి ఉంటుందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

### జూలై 2026 నాటికి..

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో జూలై 2026 నాటికి, దక్షిణాసియాలో మొట్టమొదటి, అత్యంత శక్తివంతమైన క్వాంటం కంప్యూటర్ – 133–క్విట్ హెరాన్ ప్రాసెసర్‌తో కూడిన ఐబీఎం క్వాంటం సిస్టమ్ 2ను ఐబీఎం, టీసీఎస్ భాగస్వామ్యంతో ఆవిష్కరిస్తున్నాం. ఇది భారతదేశంలోని మొట్టమొదటి డెడికేటెడ్ క్వాంటం వ్యాలీ టెక్ పార్క్ కేంద్రకం. ఇది 50 ఎకరాల్లో Innovation districtను సమగ్రపరుస్తుంది. గ్లోబల్ క్వాంటం ల్యాబ్‌లతో పరిశ్రమ–ఎంబెడెడ్ పరిశోధన కేంద్రాలు, ప్రముఖ కంపెనీలతో ఉమ్మడి పీహెచ్‌డీ, పోస్ట్–డాక్టోరల్ ప్రోగ్రామ్‌లు, 50వేలకు పైగా అభ్యాసకుల కోసం క్వాంటం–రెడీ స్కిల్లింగ్ పైప్‌లైన్‌లు ఇందులో అంతర్భాగంగా ఉంటాయి. జనవరి 2026 నాటికి 100 క్వాంటం అల్గోరిథంలు పరీక్షించడం, 15 ఆగస్టు 2026 నాటికి 100 క్వాంటం వినియోగ కేసులు మా లక్ష్యం. భారతదేశం నేషనల్ క్వాంటం మిషన్ ద్వారా క్వాంటం కంప్యూటింగ్, కమ్యూనికేషన్, సెన్సింగ్ మెటీరియల్‌లను రూ.6వేల కోట్లతో అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉంది. ఐబీఎంలో చేరిన క్వాంటం కంప్యూటింగ్ అభ్యాసకుల సంఖ్యలో భారతదేశం ప్రపంచవ్యాప్తంగా రెండవ స్థానంలో ఉందని మంత్రి లోకేష్ తెలిపారు.

### మూడు దశల్లో క్వాంటం నైపుణ్య పైప్‌లైన్

మేము మూడు దశల్లో క్వాంటం నైపుణ్య పైప్‌లైన్‌ను నిర్మిస్తున్నాం. ఇది ప్రాథమిక అక్షరాస్యత, ఇండస్ట్రీ రెడీ నైపుణ్యాలు, ఉన్నత పరిశోధనలు, ఆవిష్కరణలను కవర్ చేసే ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా ఉంటుంది. మొదటి దశలో మేము 10లక్షల మందికి క్వాంటం అక్షరాస్యతను లక్ష్యంగా చేసుకున్నాం. ఇందులో క్వాంటం మెకానిక్స్, అల్గోరిథంలు, కంప్యూటింగ్ ఫండమెంటల్స్‌ను కవర్ చేస్తాం. భవిష్యత్తు అవసరాలకు సిద్ధంగా ఉండే ప్రతిభా స్థావరాన్ని ఏర్పాటుచేస్తాం. ఇంజనీరింగ్, సైన్స్, ఫిజిక్స్ నేపథ్యాలు గల 51శాతం మహిళా భాగస్వామ్యం ద్వారా 54 వేల మందికి త్వరలో వైజర్ ద్వారా శిక్షణ అందించబోతున్నాం. రెండోదశలో సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, సెన్సింగ్, కమ్యూనికేషన్‌లలో ఇండస్ట్రీ రెడీ క్వాంటం ప్రతిభపై దృష్టి పెడతాం. అప్లయ్డ్ ట్రైనింగ్, NPTEL– ఎలైన్డ్ కోర్సులు పరిశ్రమ సహకారంతో చేపడతాం. నీతి ఆయోగ్ లక్ష్యాలతో ఎలైన్ చేసిన 3వ దశలో ఐపీ క్రియేషన్, గ్లోబల్ లీడర్‌షిప్ కోసం నేషనల్ క్వాంటమ్ మిషన్ హబ్‌లు, అమరావతి క్వాంటం వ్యాలీతో అనుసంధానమయ్యే అడ్వాన్స్‌డ్ రిసెర్చర్స్, స్టార్టప్ వ్యవస్థాపకులు, సిస్టమ్ బిల్డర్లు కలిపి లక్షమంది దేవలపర్లను తయారుచేస్తామని మంత్రి లోకేష్ వివరించారు.

### క్వాంటం కంప్యూటర్ల తయారీ, ఎగుమతి లక్ష్యంగా..

అమరావతి నుంచి క్వాంటం కంప్యూటర్‌లను తయారు చేయడం, ఎగుమతి చేయడం అనే స్పష్టమైన లక్ష్యంతో హార్డ్‌వేర్ తయారీ, అసెంబ్లీ సామర్థ్యాలతో పాటు క్వాంటం రిఫరెన్స్, టెస్టింగ్ సౌకర్యాలను ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చేస్తోంది. అమరావతిలో పెట్టుబడి పెట్టడానికి, నిర్మించడానికి సిద్ధంగా ఉన్న ప్రపంచ ఓఈఎం (రాజువీ)లతో సహ–అభివృద్ధి భాగస్వామ్యాలను కూడా మా రాష్ట్రం ఆహ్వానిస్తోంది. పూర్తిస్థాయి వాల్యూ చైన్‌తో క్వాంటం కంప్యూటింగ్, కమ్యూనికేషన్లు, సెన్సింగ్ ఎనేబుల్ టెక్నాలజీలకు మద్దతు ఇవ్వడానికి, నేషనల్ క్వాంటం మిషన్‌తో అనుసంధానమైన స్టేట్ క్వాంటం మిషన్ నేతృత్వంలోని విధానాన్ని ఆంధ్రప్రదేశ్ అమలులోకి తెచ్చింది. ఆస్ట్రాజెనెకా, అయానొక్స్, ఏడబ్ల్యూఎస్, ఎన్విడియా స్మాల్ మాలిక్యూల్ ఔషధ సంశ్లేషణ కోసం క్వాంటం–యాక్సిలరేటెడ్ కంప్యూటేషనల్ కెమిస్ట్రీ వర్క్‌ఫ్లోలను ప్రదర్శించాయి. క్వాంటం కంప్యూటింగ్ 2035 నాటికి ఒక్క లైఫ్ సైన్సెస్ రంగంలోనే 200–500 బిలియన్ డాలర్ల విలువను సృష్టించగలదని మెకిన్సే అంచనా వేసింది. ప్రపంచంలోని టాప్ 50 బ్యాంకులలో దాదాపు 80% ఇప్పుడు క్వాంటం టెక్నాలజీలో పెట్టుబడి పెడుతున్నాయని మంత్రి లోకేష్ తెలిపారు.

### దీర్ఘకాలిక భాగస్వామిగా ఏపీ..

విశ్వవిద్యాలయాలు, స్టార్టప్‌లు లేదా ప్రభుత్వాలు విడివిడిగా పనిచేయడం ద్వారా క్వాంటం ఆర్థిక వ్యవస్థ నిర్మాణం సాధ్యం కాదు. దీనికి సప్లయ్ చైన్ అంతటా బలమైన సంస్థాగత భాగస్వామ్యాలు అవసరం. ప్రపంచవ్యాప్తంగా అనుసంధానమైన పర్యావరణ వ్యవస్థల ద్వారా వేగంగా అమలు చేయాలని మేము కోరుకుంటున్నాం. క్వాంటం నైపుణ్యాలు, అనువాద పరిశోధన, పారిశ్రామిక స్థాయి విస్తరణలో ప్రావీణ్యం సాధించిన ప్రాంతాలు ఆర్థిక, సాంకేతిక నాయకత్వాన్ని సాధిస్తాయి. ఆ ప్రయాణంలో ఒక కీలకమైన, దీర్ఘకాలిక భాగస్వామిగా ఉండటానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉంది. ఈ రోజు మేం చేస్తున్న ప్రయత్నాలు, చర్చలు ఫలవంతమై వాస్తవ పెట్టుబడులుగా మారాలని తాము ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## డబ్ల్యూఈఎఫ్-ఏపీ సీ4ఐఆర్..

# ఏడాదిలో కార్యాచరణలోకి

### - డబ్ల్యూఈఎఫ్ గవర్నమెంట్ ఎఫైర్స్ హెడ్ మరూన్ ఖైరోజ్‌తో భేటీలో మంత్రి లోకేష్

దావోస్/స్విట్జర్లాండ్ (చైతన్యరథం): వరల్డ్ ఎకనమిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) గవర్నమెంట్ ఎఫైర్స్ హెడ్ మరూన్ ఖైరోజ్ తో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏడాదిలోగా WEF-AP C4IR (Centre for the Fourth Industrial Revelution)ను కార్యాచరణలోకి తీసుకురావడానికి అవసరమైన విధివిధానాలపై చర్చించారు. (ఇందులో గవర్నెన్స్ స్ట్రక్చర్, హోస్ట్ ఇన్‌స్టిట్యూషన్, స్టాఫింగ్, ఫండింగ్ మెకానిజం, డిఫైన్డ్ పాలసీ, పైలట్ ప్రాజెక్టులు, సమావేశాల ద్వారా సాధించాల్సిన ఫలితాలతో కూడిన స్పష్టమైన 12నెలల అమలు ప్రణాళిక (Execution roadmap) ఉంటుంది.) C4IR AP పైలట్‌లు, పాలసీ అవుట్ పుట్ లకు వ్యూహాత్మక మార్గదర్శకత్వం అందించడానికి ఇంధన సంస్థలు, సైబర్ సెక్యూరిటీ సంస్థలు, బీమా సంస్థలు, మల్టీలేటరల్ సంస్థల అధినేతలతో కూడిన గ్లోబల్ నిపుణుల అడ్వయిజరీ ప్యానెల్ ఏర్పాటుపై కూడా సమావేశంలో చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లోకి బ్యాంకబుల్ ఎనర్జీ ట్రాన్సిషన్, సైబర్ సెక్యూరిటీ ప్రాజెక్టులపై దృష్టి సారించేలా ప్రధాన పెట్టుబడిదారులతో డబ్ల్యూఈఎఫ్ ఆధ్వర్యాన భారత్ లేదా దావోస్‌లో రౌండ్ టేబుల్ నిర్వహించాల్సిందిగా కోరారు. ఏపీలో ఇంధన మౌలిక సదుపాయాలు, సైబర్ సెక్యూరిటీ, డేటా గవర్నెన్స్, సిస్టమ్ రెసిలెన్స్ కోసం రాష్ట్రస్థాయి పాలసీ ఫ్రేమ్ వర్క్ రూపకల్పనలో సహకారం అందించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. డబ్ల్యూఈఎఫ్ గవర్నమెంట్ ఎఫైర్స్ హెడ్ మరూన్ ఖైరోజ్ స్పందిస్తూ... గత ఏడాది నవంబర్‌లో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్–ఆంధ్రప్రదేశ్ సెంటర్ ఫర్ ఎనర్జీ & సైబర్ రెసిలెన్స్ (C4IR AP)ను స్థాపించడానికి వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ – ఏపీ ప్రభుత్వం ఒక అవగాహన ఒప్పందంపై సంతకాలు చేసినట్లు చెప్పారు. దీనిద్వారా ఇంధన పరివర్తన, సైబర్? సెక్యూరిటీ, సరికొత్త సాంకేతిక పరిజ్ఞాన పాలన (frontier technology govenance)పై దీర్ఘకాలిక సహకారాన్ని అధికారికంగా ప్రారంభించినట్లు చెప్పారు. మహారాష్ట్ర, తెలంగాణలలో కూడా వేర్వేరు అంశాలపై డబ్ల్యూఈఎఫ్ ఆధ్వర్యాన సీ4ఐఆర్ లను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఏపీ ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు సాధ్యమైనంత త్వరగా ఆంధ్రప్రదేశ్‌లో డబ్ల్యూఈఎఫ్ సీ4ఐఆర్‌ను ఏర్పాటుచేస్తామని తెలిపారు.

# ప్రజల ఆస్తులపై జగన్ బొమ్మలెందుకు?

- ఆ అధికారం ఎవరిచ్చారు
- ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ వేరు, రీసర్వే వేరు
- ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌తో భూ దోపిడీకి వైసీపీ నేతల యత్నం
- విజయసాయిరెడ్డి ఈడీ విచారణపై దృష్టి మళ్లించడానికే ప్రెస్ ముందుకు జగన్
- మంత్రి పయ్యావుల కేశవ్ మండిపాటు

అమరావతి (చైతన్యరథం): ఏ 2 విజయ సాయి రెడ్డి ఈడీ విచారణకు వెళ్లిన వేళ ప్రజలు, మీడియా దృష్టిని మరల్చడానికే జగన్మోహన్ రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశాడని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం మీడియాతో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ప్రజలకు సంబంధించిన ఆస్తులపై జగన్మోహన్‌రెడ్డి బొమ్మలు వేసుకోవడానికి ఎవరు అధికారం ఇచ్చారని ప్రశ్నించారు. దీనిపై రాష్ట్ర ప్రజలకు జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ ప్రెస్ మీట్‌లో రాష్ట్రానికి గాని, ప్రజలకు గాని ఉపయోగ పడే ఒక్క అంశం కూడా లేదన్నారు. జగన్ చేసిన తప్పులు, పాపాలు ఎదుటి వాళ్లకి అంటించే ప్రయత్నం చేస్తున్నాడని మండిపడ్డారు. క్రెడిట్, క్రెడిబిలిటీ లేనటువంటి వ్యక్తి జగన్.. అలాంటి వ్యక్తి క్రెడిట్ ఎవరు తీసుకుంటారని ఎద్దేవా చేశారు.

### ప్రజల ఆస్తిపై జగన్ బొమ్మలు ఎందుకు?

పట్టా దారు పాస్ పుస్తకాల మీద జగన్ బొమ్మలు వేయించుకున్నాడు. సర్వేరాళ్ల మీద ఏడు వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి జగన్ బొమ్మలు వేయించుకొని ప్రజాధనం దుర్వినియోగం చేశాడు. ఏ అధికారంతో జగన్ బొమ్మలు ముద్రించుకున్నాడు. దీనిపై ప్రజలకు జగన్ సమాధానం చెప్పాలి. ఇవన్నీ కూడా భూములు కాజేసే కుట్రలో భాగం కాదా? ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌కి రీసర్వేకి ముడిపెట్టి మాట్లాడుతున్నారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ వేరు, రీసర్వే వేరు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ద్వారా మీరు దోపిడీకే ప్రయత్నం చేశారు. పాస్ పుస్తకాల మీద మీ బొమ్మలు వేసుకున్నారు, రాళ్ళ మీద మీ బొమ్మలు వేసుకున్నారు. చివరికి రేపు ఈ ఆస్తులు మావే అని చెప్పుకున్నా కూడా దిక్కులేనటువంటి పరిస్థితి తెచ్చారని జగన్‌పై మంత్రి పయ్యావుల ఆగ్రహం వ్యక్తం చేశారు.

### లా అండ్ ఆర్డర్ గురించి జగన్ మాట్లాడటమా..

జగన్మోహన్‌రెడ్డి లా అండ్ ఆర్డర్ గురించి మాట్లాడమంటే.. దెయ్యాలు వేదాలు వల్లించడమే. సొంత బాబాయిని హత్య చేసిన వాళ్లు ఆయన చుట్టూ తిరుగుతూ ఉంటే.. ఆ హత్యను టీడీపీకి అంటగట్టే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. జగన్ హయంలో తెలుగుదేశం పార్టీ నాయకుల మీద అనేక దాడులు చేశారని గుర్తు చేశారు. బోండా ఉమా, బుద్ధా వెంకన్నలపై మాచర్లలో దాడి చేయించారని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు ఇంటిపై దాడి చేయించి.. ఆ గూండాలను పక్కన పెట్టుకున్నాడని ధ్వజమెత్తారు. నందం సుబ్బయ్య, తోట చంద్రయ్యలను గొంతు కోసి హత్య చేశారన్నారు.



జగన్ హయంలో అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, అయ్యన్న పాత్రుడు లాంటి నాయకులను రాత్రి మీద అరెస్టు చేశారని మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు అమరావతిలో తిరిగితే రాళ్లు వేయించారని.. దానికి అప్పట్లో రౌడీలకు వత్తాసు పలకుతూ.. వాళ్ల వాక్ స్వాతంత్ర్యమంటూ డీజీపీ మాట్లాడరని గుర్తు చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి మతాల పేరుతో రాజకీయం చేస్తే.. జగన్ కులాల పేరుతో రాజకీయం చేస్తున్నారు. రాష్ట్రంలో ఒకప్పుడు ఫ్యాక్షన్ దెబ్బకి ఊళ్లు ఖాళీ చేసి పోయిన సంఘటనలు చూశామని.. నేడు కూటమి ప్రభుత్వంలో లా అండ్ ఆర్డర్ సక్రమంగా పని చేస్తోందని మంత్రి పయ్యావుల స్పష్టం చేశారు.

### శాంతి భద్రతల విషయంలో రాజీలేదు

రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్న వేళ.. చూసి ఓర్వలేక లా అండ్ ఆర్డర్ సరిగ్గా లేదని పెట్టుబడిదారులను తరిమేసేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారని మంత్రి పయ్యావుల మండిపడ్డారు. విజయసాయి రెడ్డి ఈడీ విచారణకు వెళ్లిన వేళ.. జగన్ భయపడి.. ప్రజల దృష్టిని మరల్చేందుకు మీడియా సమావేశం ఏర్పాటు చేశారని విమర్శించారు. శాంతి భద్రతల విషయంలో కూటమి ప్రభుత్వం రాజీ పడదని.. పార్టీలకు అతీతంగా ఎవరు తప్పు చేసినా శిక్షార్హులని పేర్కొన్నారు. సమాజంలో శాంతిని నెలకొల్పడం, ప్రజల ఆస్తులకు, ప్రాణాలకి, మానాలకి రక్షణ ఇవ్వడమే కూటమి ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆఫీసుపై దాడి చేస్తే.. నాడు కనీసం జగన్ స్పందించలేదని ధ్వజమెత్తారు. జగన్ అరాచకాలని ప్రజలు ఇంకా మర్చి పోలేదన్నారు. చివరకు జగన్ ప్రభుత్వంలో ఉద్యోగస్థులకు కూడా రక్షణ కరవైందన్నారు. వారు ధర్నాలు చేస్తే.. కేసులు పెట్టించారని విమర్శించారు. గ్రామ స్థాయి వాలంటీర్లు దగ్గర నుంచి డీజీపీల వరకు ప్రజల్ని భయపెట్టే ప్రయత్నం చేశారని.. అలాంటి జగన్ శాంతి భద్రతలు గురించి మాట్లాడటం సిగ్గు చేటని మంత్రి పయ్యావుల దుయ్యబట్టారు.

# కూటమి ప్రభుత్వ విధానాలతో రైతులకు లాభాలు

- రికార్డు స్థాయిలో మిర్చి, పామాయిల్ ధరలు
- ఈ ఏడాది ధరలతో రైతుల ముఖాల్లో చిరునవ్వు
- రైతులకు భరోసా ఇచ్చిన కూటమి ప్రభుత్వ పాలసీలు
- డ్రిప్ ఇరిగేషన్‌కు పూర్తి మద్దతు...రైతులకు ఆర్థిక భరోసా
- గతంలో నెగిటివ్ స్టేట్‌మెంట్స్‌తో రైతులను భయపెట్టిన జగన్
- వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ ఏడాది మిర్చి, పామాయిల్ పంటల ధరలు ఆశాజనకంగా, రైతులకు లాభదాయకంగా ఉన్నాయని వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. గత సంవత్సరం మిర్చి ధరలు తీవ్రంగా పడిపోవడంతో ప్రభుత్వం వెంటనే అప్రమత్తమై కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి మార్కెట్ జోక్య ధరను ప్రకటించి ధరను స్థిరీకరించిందని గుర్తు చేశారు. అయితే ఈ ఏడాది పరిస్థితి పూర్తిగా మారిపోయిందని మంత్రి స్పష్టం చేశారు. గత ఏడాది ఎదురైన అనుభవాలను దృష్టిలో పెట్టుకుని రైతులు పంటల వైవిధ్యీకరణ చేపట్టడం, అలాగే కూటమి ప్రభుత్వం తీసుకున్న సమయోచిత విధాన నిర్ణయాల ఫలితంగా ఈ ఏడాది మిర్చి ధరలు నిలకడగా పెరుగుతున్నాయని చెప్పారు. ప్రస్తుతం మార్కెట్లో ధరలు బాగుండటంతో రైతులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. అవసరమైన సందర్భాల్లో మాత్రమే ప్రభుత్వం మార్కెట్‌లో జోక్యం చేసుకుంటుందని, అనవసరంగా మార్కెట్‌ను గందరగోళానికి గురిచేసే విధానాలు కూటమి ప్రభుత్వానికి లేవని మంత్రి స్పష్టం చేశారు.

మిర్చి సాగుపై సమగ్ర దృష్టి...నాణ్యతే లక్ష్యం

ఆంధ్రప్రదేశ్‌లో మిర్చి సాగు పల్నాడు, కర్నూలు, ప్రకాశం, అనంతపురం, ఎన్టీఆర్, నంద్యాల, గుంటూరు, బాపట్ల జిల్లాలలో విస్తృతంగా సాగుతోందని మంత్రి తెలిపారు. 2024-25లో సుమారు 1.96 లక్షల హెక్టార్లలో సాగు జరగగా, 2025-26 ఖరీఫ్‌లో 2.67 లక్షల ఎకరాల్లో మిర్చి నాట్లు సాగుతున్నాయని చెప్పారు. ఈ సీజన్‌లో సుమారు 5.39 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాధ్యమవుతుందని అంచనా వేశారు. రైతు సేవా కేంద్రాల ద్వారా నాణ్యమైన విత్తనాలు, నారుమడి పెంపకం, సమగ్ర సస్యరక్షణపై గ్రామస్థాయిలో నిరంతర శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పురుగుమందుల అవశేషాలు లేకుండా నాణ్యమైన మిర్చి ఉత్పత్తి లక్ష్యంగా ×ూవీ, ×చీవీ విధానాలపై శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. డిజిటల్ గ్రీన్, ఐటీసీ సంస్థల సహకారంతో మిర్చి నాణ్యత ప్రమాణాలు పెంచుతున్నామని తెలిపారు. గత సీజన్‌లో కామన్ రకాలకు క్వింటాలుకు రూ.12,500, స్పెషల్ రకాలకు రూ.13,500 ధర లభించగా, ఈ ఏడాది ప్రస్తుతం రూ.15,000 నుంచి రూ.19,500 వరకు ధరలు నమోదవుతున్నాయని మంత్రి వెల్లడించారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న విధాన నిర్ణయాల వల్ల కేవలం మిర్చి మాత్రమే కాకుండా అన్ని పంటలకు కూడా మెరుగైన ధరలు లభిస్తున్నాయని పేర్కొన్నారు.

### ఆయిల్ పామ్ రాష్ట్రానికి బలమైన ఆదాయ ఆధారం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం, ఉత్పత్తి, ఉత్పాదకతలో దేశంలోనే అగ్రస్థానంలో ఉందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో సుమారు 1.97 లక్షల మంది రైతులు 2.49లక్షల హెక్టార్లలో ఆయిల్ పామ్ సాగు చేస్తుండగా,హెక్టారుకు సగటున 19.81 మెట్రిక్ టన్నుల ఉత్పాదకత సాధిస్తున్నారని చెప్పారు. రైతుల ఆదాయం పెంపుదల లక్ష్యంగా ఆయిల్ ఎక్స్‌ట్రాక్షన్ రేషియో (ఓఈఆర్)ను అనుసరించేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో, మెట్రిక్ టన్నుకు సగటున రూ.19,579 ధర లభించిందని, ఇది గత 10 సంవత్సరాల్లో అత్యధిక సగటు ధరగా నమోదు అయిందని తెలిపారు. ఇప్పటివరకు 24,130 హెక్టార్లలో కొత్తగా ఆయిల్ పామ్ విస్తరణ సాధించామని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని సద్వినియోగం చేసుకుంటూ రాష్ట్ర రైతులకు గరిష్ట లాభాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

### భయపెట్టి మార్కెట్‌ను కుదిపేసిన జగన్

ధరలు పడిపోతున్న సమయంలో రైతులకు భరోసా ఇవ్వకుండా వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరింత నెగిటివ్ స్టేట్‌మెంట్స్ ఇస్తూ రైతుల జీవితాలతో ఆడుకున్నారని మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రంగా విమర్శించారు. మార్కెట్ ఎప్పుడూ ఒకేలా ఉండదని తెలిసి కూడా, ధరలు పడిన ప్రతిసారి మరింత భయం కలిగించే వ్యాఖ్యలు చేస్తూ మార్కెట్‌ను ఇంకా పతనమయ్యేలా చేశారని ఆరోపించారు. అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో ధరలు పడుతున్న సమయంలో ఏ రాజకీయ నేత అయినా రైతుల వెన్నంటి ఉండాల్సి ఉండగా, జగన్మోహన్ రెడ్డి మాత్రం రాజకీయ లాభం కోసం రైతుల భవిష్యత్తుతో చెలగాటం ఆడారని మండిపడ్డారు.

### కూటమి ప్రభుత్వం భరోసాతో సత్ఫలితాలు

రైతులకు భరోసా ఇచ్చిన కూటమి ప్రభుత్వం సరైన నిర్ణయాలు తీసుకున్నందునే నేడు మిర్చి, పామాయిల్ ధరలు రికార్డుస్థాయిలో కొనసాగుతున్నాయని మంత్రి చెప్పారు. రైతులు సంతోషంగా ఉన్నారని, ఇదే కూటమి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని అన్నారు. పామాయిల్ పంటలను మరింత ప్రోత్సహించేందుకు డ్రిప్ ఇరిగేషన్‌లో పూర్తి స్థాయిలో సహకారం అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి డ్రిప్ ఇరిగేషన్ రాయితీలను ఎగ్గొట్టి రైతులను అన్యాయం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రతి ఏడాది లక్ష హెక్టార్లకు పైగా డ్రిప్ ఇరిగేషన్‌ను అమలు చేస్తూ రైతులను ప్రోత్సహిస్తోందని, ఇది వ్యవసాయ రంగంలో దీర్ఘకాలిక మార్పులకు దారితీస్తుందని స్పష్టం చేశారు. రైతుల ఆదాయం పెరగడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ధరల స్థిరత్వం, సాగు ఖర్చుల తగ్గింపు, ఆధునిక పద్ధతుల అమలే తమ విధానమని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులకు మాటలతో కాదు, చర్యలతో మేలు చేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనని ఆయన తేల్చిచెప్పారు. పూర్వోదయ పథకం ద్వారా రాయలసీమలో హార్టికల్చర్, ఉత్తరాంధ్రలో కాఫీ పంట ఉత్పత్తులు, జీడి, కొబ్బరి తోటలు, కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్‌ను ప్రోత్సహించేలా యాక్షన్ ప్లాన్ తయారు చేసినట్లు తెలిపారు. ఆయా రంగాల్లో చేపట్టే ప్రాజెక్టులకు కేంద్రం పూర్వోదయ పథకంలో నిధులు కేటాయిస్తే మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు. రాయలసీమ ఇప్పటికే హార్టికల్చర్ హబ్‌గా ఉంది. అక్కడి రైతులు 65 రకాల పండ్లు, కూరగాయలు, పూల సాగు చేపడుతున్నారు. పూర్వోదయ పథకం కింద భారీగా సబ్సిడీలు, రాయితీలు పొందవచ్చు. తద్వారా రైతులకు చాలా ఖర్చులు తగ్గనున్నాయని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

# గ్రామీణ పారిశ్రామికాభివృద్ధే లక్ష్యం



- రాష్ట్ర చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత
- ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు ఆధ్వర్యంలో యువతకు ఉపాధి భరోసా
- 2025-26లో లక్ష్యానికి మించి యూనిట్ల ఏర్పాటు
- రూ.127.17 కోట్ల సబ్సిడీ అందజేత
- 3,744 యూనిట్ల స్థాపనతో 41,184 మందికి లబ్ధి
- అర్హులైన వారందరికీ యూనిట్ల మంజూరు
- స్వయం ఉపాధి యూనిట్ల మంజూరుపై విస్తృత ప్రచారం
- ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు అధికారులతో మంత్రి సవిత సమీక్ష

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో గ్రామీణ ప్రాంత పారిశ్రామికాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని రాష్ట్ర చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత తెలిపారు. యువతకు ఉపాధి కల్పనలో ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు అందిస్తున్న సేవలు అద్వితీయమని కొనియాడారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యానికి మించి యూనిట్లు ఏర్పాటు చేయడంపై ఆ బోర్డు అధికారులను మంత్రి అభినందించారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో చేనేత, జౌళి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్పీ సిసోడియాతో కలిసి ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు అధికారులతో మంత్రి గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు ఆధ్వర్యంలో చేపడుతున్న ఉపాధి కల్పనా వివరాలను ఆ బోర్డు సీఈవో సింహాచలం వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 1,060 యూనిట్ల స్థాపన లక్ష్యం కాగా, టార్గెట్‌కు మించి 3,744 యూనిట్లు ఏర్పాటు చేశామన్నారు. రూ.127.17 కోట్లు సబ్సిడీ రూపంలో అందజేశామని, దీనివల్ల 41,184 మందికి ఉపాధి లభించిందని సీఈవో సింహాచలం తెలిపారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, 2025-26 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యానికి మించి యూనిట్లు ఏర్పాటు చేయడంపై ఆ బోర్డు అధికారులను మంత్రి అభినందించారు. 2029 నాటికి 20 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. ప్రతి కుటుంబం నుంచి ఒకరిని పారిశ్రామిక వేత్తగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. దీనిలో భాగంగా గ్రామీణ ప్రాంత పారిశ్రామికాభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు.

### అర్హులందరికీ యూనిట్లు...

ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు ద్వారా పట్టణ, గ్రామీణ ప్రాంత యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. స్థానికంగా యువతకు ఉపాధి కల్పించడమే కాకుండా వలసల నివారణే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజల అవసరాలు, డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని యూనిట్లు మంజూరు చేస్తున్నామన్నారు. యూనిట్ల ఏర్పాటుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, అర్హులందరికీ యూనిట్లు మంజూరు చేస్తామని వెల్లడించారు. టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్కులు, కొవ్వొత్తులు, ఆకులతో కప్పులు, ప్లేట్ల తయారీపై కూడా శిక్షణ అందజేస్తూ యూనిట్లు మంజూరు చేస్తున్నామన్నారు. రూ.10 లక్షల వరకూ వ్యక్తిగత పూచీకత్తు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు.

### యూనిట్ల మంజూరుపై విస్తృత ప్రచారం...

మరింత యువతకు ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేయాలని, ఇందుకోసం గ్రామీణ స్థాయిలో ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు ద్వారా అందజేసే యూనిట్లపై విస్తృత ప్రచారం నిర్వహించాలని మంత్రి సవిత ఆదేశించారు. నియోజకవర్గాల స్థాయిలో ఎమ్మెల్యేలతోనూ, బోర్డు చైర్మన్, డైరెక్టర్లతోనూ సమన్వయం చేసుకుంటూ యూనిట్లను స్థాపించాలని సూచించారు. దీనివల్ల మరింతగా యువతకు ఉపాధి అందించే అవకాశం కలుగుతుందన్నారు. ప్రస్తుతం యూనిట్లు స్థాపించిన వారితో పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహించాలన్నారు. అనంతరం రాష్ట్ర స్థాయిలో భారీస్థాయి సమావేశం నిర్వహిద్దామన్నారు. యువతకు కూటమి ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు అధికారులపై ఉందన్నారు. ఈ సమావేశంలో ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు చైర్మన్ కె.కె.చౌదరి,డైరెక్టర్లు, వివిధజిల్లాల ఖాదీ,విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు ఏడీలు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రథసప్తమి వేడుకలకు అరసవల్లిలో పటిష్ట ఏర్పాట్లు

- సమన్వయంతో, దిగ్విజయంగా నిర్వహించాలి
- అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశం
- రాష్ట్ర పండుగగా.. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్, ఎస్పీతో కలిసి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి




శ్రీకాకుళం (చైతన్యరథం): అరసవల్లి శ్రీసూర్యనారాయణస్వామి ఆలయంలో ఈనెల 25న నిర్వహించనున్న రథసప్తమి మహోత్సవాలకు హాజరయ్యే లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. రథసప్తమిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో, ఈ వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని మంత్రి స్పష్టం చేశారు. గురువారం మంత్రి అరసవల్లి దేవస్థానాన్ని సందర్శించి, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డితో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి ఏర్పాట్లపై సమీక్షించారు. భక్తులకు వేగంగా, సౌకర్యవంతంగా దర్శనం కల్పించడమే ప్రధాన లక్ష్యంగా అధికారులు పనిచేయాలని మంత్రి సూచించారు. మంచినీరు, విద్యుత్ సరఫరా, పారిశుధ్యం విషయంలో ఎక్కడా చిన్న లోటుపాట్లు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రత్యేకంగా ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ వ్యవస్థపై పటిష్ట ప్రణాళిక అమలు చేయాలని ఆదేశించారు. ఆలయ పరిసరాల్లోని అన్ని సెక్టార్లను మంత్రి స్వయంగా పరిశీలించి, టికెట్ల విక్రయ కేంద్రాల సమాచారం భక్తులకు స్పష్టంగా తెలియజేయేలా విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. కమాండ్ కంట్రోల్ రూమ్‌నుంచి250కి పైగాసీసీ కెమెరాలతో భద్రతాపర్యవేక్షణ ఏర్పాట్లను మంత్రి స్వయంగా పరిశీలించి, అక్కడ విధులు నిర్వహిస్తున్న అధికారులతో మాట్లాడి అవసరమైనసూచనలు చేశారు.

### ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు

రథసప్తమి సందర్భంగా అరసవల్లిలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భారీ సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో, వారి రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రత్యేకంగా ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి సారించి, వాహనాల కదలిక సజావుగా సాగేందుకు ట్రాఫిక్ పోలీసులు సమర్థవంతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన దర్శనానికి అన్ని ఏర్పాట్లు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు.

### ప్రధాన కూడళ్ల వద్ద వైద్య బృందాలు

రథసప్తమి సందర్భంగా ప్రధాన కూడళ్ల వద్ద వైద్య బృందాలను అందుబాటులో ఉంచాలని అధికారులను మంత్రి ఆదేశించారు. భారీ సంఖ్యలో భక్తులు విచ్చేసే అవకాశం ఉన్నందున ఎమర్జెన్సీ పరిస్థితులు ఎదురైతే వెంటనే చికిత్స అందించే విధంగా వైద్య సదుపాయాలు ముందస్తుగా ఏర్పాటు చేయడం అత్యవసరం అని పేర్కొన్నారు. ఫస్ట్ ఎయిడ్ కిట్‌లు, వైద్యసిబ్బంది, అంబులెన్స్‌లు, అవసరమైన మందులు, తదితరాలను సమకూర్చి భక్తుల ఆరోగ్య భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

### ఏర్పాట్లపై అధికారులకు కితాబు

గతంతో పోలిస్తే ఈసారి రథసప్తమి ఏర్పాట్లు మరింత మెరుగ్గా ఉన్నాయని అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు కితాబు ఇచ్చారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు దేవాదాయ, విద్యుత్, పురపాలక శాఖలు నిరంతరం అప్రమత్తంగా ఉండి భక్తులకు మెరుగైన సేవలు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గొండు శంకర్, బగ్గు రమణమూర్తి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ దొనక పృథ్విరాజ్ కుమార్, ఆర్డీవోలు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి సేవలో పవన్ కళ్యాణ్

- మేధా దక్షిణామూర్తి స్వరూపానికి అర్చనలు
- స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఉప ముఖ్యమంత్రి

కోటప్పకొండ (చైతన్యరథం): రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రముఖ శైవ క్షేత్రం కోటప్పకొండను సందర్శించారు. గురువారం మధ్యాహ్నం కోటప్పకొండలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు విచ్చేసిన ఆయన త్రికోటేశ్వరస్వామివారిని దర్శించుకుని, మధ్యాహ్న వేళ ప్రత్యేక పాదాభిషేక సేవలో పాల్గొన్నారు. అర్చక స్వాములు మేధా దక్షిణామూర్తి స్వరూపుడైన కోటయ్య స్వామికి పాదాభిషేకం చేసి, పుణ్య జలాన్ని పవన్ శిరస్సుపై చల్లారు. పవన్ కళ్యాణ్ స్వామి వారికి పట్టు వస్త్రాలు, ఫల ప్రసాదం సమర్పించారు. పాదాభిషేకానంతరం పవన్ కళ్యాణ్‌కి వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. కొటప్పకొండ ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రాజా మల్రాజు రామకృష్ణ ఆధ్వర్యంలో ఆలయ అధికారులు స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు. అంతకు ముందు ఆలయానికి విచ్చేసిన పవన్ కళ్యాణ్‌కి ఆలయ ముఖ్య అర్చకులు, దేవాదాయశాఖ ఆర్జేసీ చంద్రశేఖర్ ఆజాద్, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖరరావు అధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సంప్రదాయబద్ధంగా తలపాగా చుట్టగా, ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి ఉత్తరద్వారం నుంచి లోనికి ప్రవేశించారు. శాస్త్రోక్తంగా పాదాభిషేకాదులు నిర్వహించారు. పవన్ కళ్యాణ్‌తోపాటు ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ కళ్యాణం శివశ్రీనివాస్, పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా, తదితరులు స్వామివారి పూజలో పాల్గొన్నారు.

### హెలీప్యాడ్ వద్ద ఘనస్వాగతం

అంతకు ముందు కోటప్పకొండ పర్యటనకు వచ్చిన పవన్ కళ్యాణ్‌కి స్థానిక శాసన సభ్యులు డాక్టర్ అరవిందబాబుతో పాటు జిల్లా అధికారులు, అటవీశాఖ అధికారులు ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు, జనసైనికులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి ఘన స్వాగతం పలికారు. హెలీప్యాడ్ నుంచి కోటప్పకొండ ఆలయం వరకు, ఆలయం నుంచి నూతన రహదారి ప్రారంభోత్సవం వరకు పెద్ద సంఖ్యలో జనసైనికులు, వీరమహిళలు, కూటమి పక్షాల కార్యకర్తలు రోడ్డుకి ఇరువైపులా నిలబడి పూలు, హారతులతో స్వాగతం పలికారు. దారిపొడుగునా నిల్చున్న ప్రజలకు అభివాదం చేస్తూ, ప్రజల నుంచి సమస్యలపై అర్జీలు స్వీకరిస్తూ, తక్షణం పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలిస్తూ పవన్ కళ్యాణ్ ముందుకు సాగారు.

### కోటప్పకొండ - కొత్తపాలెం రోడ్డును ప్రారంభించిన పవన్

కోటప్పకొండ శ్రీత్రికోటేశ్వరస్వామి వారి భక్తులకు ఇచ్చిన మాటను పవన్ నిలబెట్టుకున్నారు. కోటప్పకొండ – కొత్తపాలెం గ్రామాల మధ్య పంచాయతీరాజ్ శాఖ నిధులతో నిర్మించిన నూతన రహదారిని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. గురువారం కోట్పకొండ క్షేత్ర దర్శనం అనంతరం కొండ దిగువన ఉన్న శివస్థూపం వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రోడ్డుపై నడుస్తూ నాణ్యతను పరిశీలించారు. రూ. 3.9 కోట్ల నిధులతో 8 కిలోమీటర్ల మేర ఈ నూతన రహదారిని నిర్మించారు.



గత అసెంబ్లీ సమావేశాల్లో స్థానిక శాసన సభ్యులు డాక్టర్ అరవింద్ బాబు భక్తుల సౌకర్యార్థం ఈ రోడ్డు నిర్మాణం చేపట్టాలని పవన్ కళ్యాణ్‌కి అర్జీ ఇచ్చారు. శివరాత్రి ఉత్సవాలలోపు రోడ్డు నిర్మిస్తామని ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. కోటప్పకొండ – కొత్తపాలెం మధ్య నిర్మించిన ఈ రోడ్డుతో శివరాత్రి ఉత్సవాలకు వచ్చే సుమారు లక్షన్నర మంది భక్తుల ప్రయాణ కష్టాలు తీరనున్నాయి. కొత్తపాలెం గ్రామ పరిసరాల్లోని రైతులకు, గోనేపూడి పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు ఇబ్బందులు తొలగనున్నాయి.

### గిరి ప్రదక్షిణ మార్గం లే అవుట్ పరిశీలన


త్రికోటేశ్వర స్వామి దర్శనానంతరం ఆలయ ప్రాంగణంలో కొండ చుట్టూ గిరి ప్రదక్షిణ మార్గం నిర్మాణానికి సంబంధించి రూపొందించిన లే అవుట్‌ని పవన్ పరిశీలించారు. పల్నాడు రేంజ్ డీఎఫ్ఓ జి. కృష్ణప్రియ అటవీ మార్గంలో రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయాల్సిన ప్రదేశాన్ని చూపించారు. అటవీశాఖ నుంచి ఇవ్వాల్సిన అనుమతుల ప్రక్రియను వివరించారు. కోటప్పకొండ గిరి ప్రదక్షిణకు వచ్చే భక్తుల సంఖ్య రాను రాను పెరుగుతున్న నేపథ్యంలో త్వరితగతిన మార్గం నిర్మాణ ప్రక్రియ పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఈ సందర్భంగా అధికారులను పవన్ కళ్యాణ్ ఆదేశించారు.

### వనవిహారి పార్క్ సందర్శన

అనంతరం కోటప్పకొండ ఘాట్ రోడ్డులో అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనవిహారి జింకల పార్కును పవన్ కళ్యాణ్ సందర్శించారు. పార్కులోనికి వెళ్లి జింకలకు స్వయంగా ఆహారం అందించారు. ఈ జింకల పార్కులో మచ్చల జింకలు ఉన్నాయని, జింకల సంరక్షణకు, వాటికి ఇబ్బందులు కలగకుండా పర్యాటకుల సందర్శనకు ఏర్పాట్లు చేసినట్టు అటవీశాఖ అధికారులు ఆయనకు వివరించారు. వనవిహారి పార్కుకు అనుసంధానంగా ఉన్న అటవీ భూబాగాన్ని పార్కులో ఉన్న వివిధ రకాల పక్షి జాతుల వివరాలు తెలియజేశారు. పార్క్ సందర్శన నిమిత్తం ఏర్పాటు చేసిన ట్రైన్‌ను పరిశీలించిన పవన్ దాని నిర్వహణ, తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# రీ సర్వేపై జగన్ తప్పుడు మాటలు

- 2018లోనే రీ సర్వే ప్రారంభించిన టీడీపీ ప్రభుత్వం
- సీఎం చంద్రబాబు కాలిగోటికి సరిపోని జగన్
- ఆయన క్రిమినల్ క్రెడిట్ మాకెందుకు
- ప్రజల ఆస్తులను భక్షించిన జగనన్న భూరక్ష పథకం
- ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌తో 22ఏ దుర్వినియోగం
- కొత్త పాస్ పుస్తకంలో 15 రకాల భద్రతాపరమైన అంశాలు
- మీడియాతో రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్




అమరావతి (చైతన్యరథం): అబద్ధాలను అలవాటుగా చేసుకున్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరోసారి భూములు, రీ సర్వేపై అసత్యపు విషం కక్కారని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు. రీ సర్వేను 2018లోనే జగ్గయ్య పేట మండలం తక్కెళ్లపాడు గ్రామంలో టీడీపీ ప్రభుత్వం ప్రారంభించిందని గుర్తుచేశారు. అప్పుడే రీ సర్వేను అత్యాధునిక టెక్నాలజీతో చేసేందుకు ఆర్వోఆర్ చట్టంలో మార్పులు తీసుకువస్తూ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చారని చెప్పారు. కానీ జగన్ రెడ్డి మాత్రం తానే రీ సర్వేను కనిపెట్టినట్లు క్రిమినల్ క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారని విమర్శించారు. అమరావతిలో గురువారం మీడియాతో మంత్రి అనగాని మాట్లాడుతూ చంద్రబాబు గురించి మాట్లాడే కనీస అర్హత జగన్‌కు లేదన్నారు. చంద్రబాబు కాలిగోటి కూడా జగన్ సరిపోడన్నారు. వైసీపీ ప్రభుత్వం రీ సర్వేను పూర్తిగా తప్పుల తడకగా నిర్వహించిందని, అందుకే ప్రజలు రీ సర్వే పై తమ ప్రభుత్వానికి 2.7 లక్షల ఫిర్యాదులు చేశారని చెప్పారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను అడ్డం పెట్టుకొని ప్రజల భూములను భక్షించేందుకు వీలుగా రీ సర్వేను నీరు కార్చారన్నారు. అందువల్లే గత ప్రభుత్వ రెవెన్యూ పాపాలపై 70 శాతం ప్రజల నుండి తమకు ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. వైసీపీ నేతలకు భూములు అమ్మేందుకు అంగీకరించని వారిని బెదిరించేందుకు ఆ భూములన్నీ 22 ఏ నిషేధిత జాబితాలో పెట్టారని విమర్శించారు. నేడు కూటమి ప్రభుత్వం భారీ స్థాయిలో భూ సంస్కరణలను అమలు చేస్తోందని, రెవెన్యూ క్లినిక్ లను ఏర్పాటు చేసి 22 ఏ భూములను చాలా వరకు నిషేధిత జాబితా నుండి తొలగించిందని చెప్పారు.

### జగన్ రెడ్డి క్రెడిట్ మాకు అక్కర్లేదు

చంద్రబాబు 75 ఏళ్ల వయస్సులోనూ ప్రజా సంక్షేమం కోసం కష్టపడుతున్నారని, ఇప్పుడు కూడా దావోస్‌లో రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని, అదీ ఆయన క్రెడిట్ అని అన్నారు. గులకరాయి, కోడి కత్తి, బాబాయి గొడ్డలి లాంటివి జగన్ రెడ్డి క్రెడిట్ అని, ఆ క్రెడిట్ తమకు అస్సలు అక్కర్లేదని మంత్రి ఎద్దేవా చేశారు. తమకు అభివృద్ధి, సంక్షేమం ముఖ్యమని, హెల్తీ, వెల్తీ, హ్యాపీ సమాజం కోసం పనిచేయడమే తమ నాయకుని లక్ష్యమని మంత్రి అనగాని స్పష్టం చేశారు.

### నీ బొమ్మల పిచ్చి కోసం ప్రజాధనం ఖర్చు చేస్తావా?

జగన్ రెడ్డి తన ప్రచార పిచ్చి కోసం సర్వేరాళ్లపై, పాస్ పుస్తకాలపై తన బొమ్మలు ముద్రించుకునేందుకు 700కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేసారని మంత్రి ధ్వజమెత్తారు. ప్రజాధనాన్ని సొంత ప్రచారం కోసం ఖర్చు చేసే అధికారం జగన్‌కు ఎక్కడదని ప్రశ్నించారు. పాస్ పుస్తకాలను కూడా తప్పుల తడకగా ప్రచురించారని, జగన్ బొమ్మ, భూమికి సంబంధించిన ఒకటి రెండు వివరాలు తప్ప ఏ ఒక్కటీ అందులో సరిగ్గా లేదని అన్నారు. తాము రాజముద్రతో పాస్ పుస్తకం ఇచ్చామని, అందులో దాదాపు 15కు పైగా భద్రతా అంశాలను జోడించి ఇచ్చామని చెప్పారు. అర్బన్ ప్రాంతంలో భూముల విలువకు, రిజిస్ట్రేషన్ విలువకు మధ్య వ్యత్యాసం ఎక్కువగా ఉన్న చోట రేట్ల పెంపుదలపై కసరత్తు చేస్తున్నామని, ఇంకా ఒక నిర్ణయం తీసుకోలేదని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

# క్యారెక్టర్ లేని జగన్.. క్రెడిట్ గురించి మాట్లాడటమా?



- ఐదేళ్ల పాలనలో ఏం చేశారని క్రెడిట్ ఇవ్వాలి
- రూ. 30 వేల కోట్ల విద్యుత్ భారాన్ని ప్రజలపై వేసినందుకా
- 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచినందుకా
- ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

అమరావతి (చైతన్యరథం): క్రెడిట్ చోరీ అంటూ జగన్ చేస్తున్న విమర్శలను రాష్ట్ర ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ గట్టిగా తిప్పికొట్టారు. ఐదేళ్ల పాటు ఆంధ్రప్రదేశ్‌ను చోరీ చేసిన జగన్ రెడ్డి... క్రెడిట్ చోరీ గురించి మాట్లాడితే ప్రజలు నువ్వుతున్నారని విమర్శించారు. క్యారెక్టర్ లేని జగన్ రెడ్డి.. క్రెడిట్ గురించి మాట్లాడుతున్నారా అని మండిపడ్డారు. అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఏం చేశారని క్రెడిట్ ఇవ్వాలని జగన్ రెడ్డిని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని అధోగతి పాలు చేయడంతో పాటు విద్యుత్ శాఖను సర్వనాశనం చేసినందుకు జగన్‌రెడ్డికి కచ్చితంగా క్రెడిట్ ఇవ్వాల్సిందే అన్నారు. ఐదేళ్లలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచడంతో పాటు.. రూ.30 వేల కోట్ల భారాన్ని ప్రజలపై వేసినందుకు జగన్‌కు క్రెడిట్ ఇవ్వాలా అని మంత్రి గొట్టిపాటి ప్రశ్నించారు. పీపీఏలను రద్దు చేసినందుకు కచ్చితంగా మరో క్రెడిట్ ఇవ్వాలంటూ విమర్శలు గుప్పించారు. మళ్లీ ఏ మొహం పెట్టుకుని.. జగన్ ఉండి ఉంటే.. అని మాట్లాడుతున్నావంటూ మండిపడ్డారు. నిజంగా జగన్ ఉండి ఉంటే ఆంధ్రప్రదేశ్ అప్పుల కుప్పగా మారేదని, విద్యుత్ వ్యవస్థ నిర్వీర్యం అయ్యేదని తీవ్ర స్థాయిలో మంత్రి గొట్టిపాటి విమర్శలు గుప్పించారు.

# వైద్య విద్య పరీక్షల తీరుపై మరింత నిఘా

- ఎన్టీఆర్ వర్శిటీలో రిమోట్ కమాండ్ కంట్రోల్ సెంటర్
- ప్రారంభించిన మంత్రి సత్యకుమార్ యాదవ్
- ఎగ్జామ్స్ నిర్వహణలో పెరగనున్న మరింత పారదర్శకత
- 37 వైద్య కళాశాలలు సీసీ కెమెరాలతో అనుసంధానం
- కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడితే కఠిన చర్యలు



అమరావతి(చైతన్యరథం): వైద్య విద్య పరీక్షల్లో పారదర్శకతను పెంచే చర్యల్లో భాగంగా ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయంలో 'రిమోట్ కమాండ్ కంట్రోల్‌'ను ఏర్పాటుచేసినట్లు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. రాష్ట్రంలోని 37 ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలల్లో జరిగే యూజీ, పీజీ మెడికల్ వార్షిక/సప్లిమెంటరీ పరీక్షల తీరును సీసీ కెమెరాల ద్వారా విశ్వ విద్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూము నుంచి పర్యవేక్షిస్తుంటారని తెలిపారు. దీనివల్ల కాపీయింగ్ వంటి ఘటనలకు అవకాశం ఉండదని తెలిపారు. గతానుభవాల దృష్ట్యా వైద్యవిద్య పరీక్షల్లో కాపీయింగ్ నిరోధానికి ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలల్లోని పరీక్షలు జరిగే గదుల్లో ఉండే సీసీ కెమెరాలకు విశ్వవిద్యాలయంలోని రిమోట్ కమాండ్ కంట్రోలు రూముకు అనుసంధానం చేసినట్లు మంత్రి తెలిపారు. విశ్వవిద్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమును మంత్రి గురువారం మధ్యాహ్నం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి విలేకర్లతో మాట్లాడుతూ అన్ని కోర్సుల్లో కలిపి వార్షిక, సప్లిమెంటరీ పరీక్షల కింద ఏడాదికి సుమారు 60 వేల మంది పరీక్షలు రాస్తుంటారని తెలిపారు. ఎంబీబీఎస్, పీజీ పరీక్షల నుంచి దశల వారీగా డెంటల్ ఆయుర్వేద, హోమియో, నర్సింగ్ ఇతర కోర్సుల్లో చదివే విద్యార్థులకు నిర్వహించే పరీక్షలను సైతం రిమోట్ కమాండ్ కంట్రోల్ రూము ద్వారా పర్యవేక్షిస్తామని వివరించారు. ప్రస్తుతానికి 5 వైద్య కళాశాలల్లో ప్రస్తుతం జరిగే పరీక్షల తీరును గమనించడం ప్రారంభించినట్లు తెలిపారు. కాలేజీల సంఖ్య క్రమంగా పెరుగు తుందన్నారు. ఈ రిమోట్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రస్తుతం ఉన్న విధానానికి అదనంగా ఉంటుందన్నారు. కళాశాలలోని గదుల్లో పరీక్షలు రాసే విద్యార్థుల కదలికలు కమాండ్ కంట్రోల్ రూములోని కంప్యూటర్లలో నిక్షిప్తమవుతాయి. 70 రోజుల వరకు అందుబాటు లో ఉంటుంది. ప్రతి వైద్య కళాశాలలో సగటున 25 సీసీ కెమెరాలు ఉంటాయి. కమాండ్ కంట్రోల్ రూములో మొత్తం ఆరు స్క్రీన్ల వీడియో వాల్‌తో పాటు పది కంప్యూటర్లు ఉన్నాయి. వీటిని ఉద్యోగులు నిశితంగా పరిశీలన చేస్తుంటారు. కళాశాలల్లో సీసీ కెమెరాలు పనిచేయకుండా ఉన్నా.. వెంటనే కమాండ్ కంట్రోల్ రూములోని వారికి ఏఐ ద్వారా తెలిసేలా చర్యలు తీసుకున్నారు. ఉద్యోగులకు ర్యాండమ్ విధానంలో విధులను కేటాయిస్తారు. ఒకవేళ కళాశాలలో ఇంటర్నెట్ కనెక్షన్ పనిచేయని సమయంలో జరిగిన దృశ్యాలు సైతం కనిపించేలా చర్యలు తీసుకున్నారు. పరీక్షలు ముగిసిన అనంతరం ప్రస్తుత విధానంలో మాదిరిగా కళాశాలల యాజమాన్యాలు సీసీ కెమెరాల వినియోగ హార్డ్ డిస్కును విశ్వవిద్యాలయానికి పంపించాల్సిన అవసరం ఉండదు.

### అన్ని పరీక్షలు రిమోట్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పరిశీలించేలా చర్యలు

ఓరిగో బిజ్ సొల్యూషన్స్ సిస్టమ్ ఆధ్వర్యంలో కమాండ్ కంట్రోల్ కార్యకలాపాలు కొనసాగుతాయి. దూరాంక్ సంస్థ వారు సాఫ్ట్వేర్ అందించారు. కంద్రం ఏర్పాటుకు రూ.30 లక్షల వరకు ఖర్చు అయింది. రెండేళ్ల నిర్వహణ కింద రూ.1.5 కోట్ల వరకు ఖర్చు అవుతుంది విశ్వవిద్యాలయం ద్వారా జరిగే ఇతర పరీక్షలను కూడా రిమోటు కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పరిశీలించే విధంగా చర్యలు తీసుకుంటామని విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ చంద్రశేఖర్, రిజిస్ట్రార్ రాధికారెడ్డి వివరించారు. విలేకరుల సమావే శంలో యూనివర్సిటీ కంట్రోల్ ఆఫ్ ఎగ్జామ్స్ శ్రీకాంత్, ఏపీ వైద్య మండలి ఛైర్మన్ శ్రీహరిరావు పాల్గొన్నారు.



## అమర్నాథ్.. ఒక్క పరిశ్రమనైనా తీసుకొచ్చారా

**మేం చర్చకు సిద్ధం..మీరు సిద్ధమా?**

**శాప్‌చైర్మన్ అనిమిని రవినాయుడు**

తిరుపతి(చైతన్యరథం): చంద్ర బాబు, లోకేష్ దావోస్ పర్యటనతో జగన్‌కు భయం పట్టుకుంది.. చంద్రబాబు దావోస్ పర్యటనపై ఫేక్ వీడియోలతో వైసీపీ నేతలు దుష్ప్ర చారం మొదలుపెట్టారని శాప్‌చైర్మన్ అనిమిని రవినాయుడు ధ్వజమెత్తారు. దావోస్‌లో మైనస్ డిగ్రీ ఉష్ణోగ్రత ఉన్న లెక్కచేయకుండా పర్యటిస్తున్నారు. సీఎంను ప్రముఖ పారిశ్రామికవేత్తలు కలిసి పెట్టుబడు లు పెట్టేందుకు సుముఖత వ్యక్తం చేశారు. గ్రీన్ ఎనర్జీ వైపు రాష్ట్రం ముందుకు వెళుతోంది. పారిశ్రామికవేత్తలు ఏపీకి క్యూ కట్టా రు. దిగ్గజ కంపెనీలన్నీ ఏపీ వైపు చూస్తు న్నాయి. జగన్ పాలనలో వందలమంది పారిశ్రామిక వేత్తలు వెనక్కి వెళ్లిపోయారు. గుడివాడ అమ ర్నాథ్ మంత్రిగా ఉన్నప్పుడు ఒక్క పరిశ్రమ అయినా తీసుకొచ్చాడా? అని ప్రశ్నించారు. పరిశ్రమలపై చర్చ కు సిద్ధమని అమర్నాథ్‌చెప్పడం హాస్యా స్పదమని మండిపడ్డారు. కూ ట మి ప్రభుత్వంలో తీసుకువచ్చిన పరిశ్రమలపై ఎక్కడైనా చర్చకు సిద్ధ మని సవాల్ విసిరారు. తాడేపల్లి ప్యాలెస్‌లో అయినా చర్చకు సిద్ధం.. జగన్ సిద్ధమా? అని ప్రశ్నించారు. రాష్ట్రం అభివృద్ధి చెందడం వైసీపీ నేతలకు ఏ మాత్రం ఇష్టం లేదు. రాయలసీమ అభివృద్ధిపై జగన్ నాటకా లాడుతున్నారని మండిప డ్డారు. కూట మి ప్రభుత్వం రాయల సీమను సస్యశ్యామలం చేస్తుందని పేర్కొన్నారు.

## గాలివీడులో వెటర్నరీ మందుల షాపు ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

అన్నమయ్య జిల్లా(చైతన్యరథం): రవాణా, యువజన క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి గురువారం గాలివీడు మండలం కదిరి రోడ్డులో నూతనంగా గుంటిమడుగు గ్రామానికి చెందిన విశ్వనాథ ఏర్పాటు చేసిన ప్రణయ్ వెటర్నరీ మెడికల్ షాపును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ పశువులకు సోకే వివిధ వ్యాధులకు సంబంధించి గాలివీడు మండలంలో ప్రణయ్ వెటర్నరీ మందుల షాపు ఏర్పాటు చేయడం ఎంతో శుభ పరిణామమన్నారు. రాబోయే రోజులలో ఈ షాపు దినదినాభివృద్ధి చెందాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు కుమార్‌రెడ్డి, పలువురు ముఖ్య టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ టీవీ కెమెరాలు పనిచేసేలా చూడండి

సీఎస్ కె.విజయానంద్ ఆదేశం

జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో ప్రభుత్వపరంగా వివిధ ముఖ్య కూడళ్ళు, ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉండే ప్రాంతాలు తదితర చోట్ల ఏర్పాటు చేసిన 14 వేల సీసీ టీవీ కెమెరాలన్నీ సక్రమంగా పనిచేసే విధంగా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజ యానంద్ అధికారులను ఆదేశించారు. సీసీ టీవీ ప్రాజెక్టు, డాక్యుమెంట్ అఫ్లోడ్ ఫర్ ఏజెంట్ స్పేస్, పాజిటివ్ పబ్లిక్ పెరసెప్ష న్ అంశాలపై గురువారం సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్ష సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించగా ఇప్పటికే 14 వేలకు పైగా కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పటికే వివిధ ప్రాంతాల్లో నిఘా నేత్రాల సాయంతో పోలీసులు క్లిష్టమైన నేరాల గుట్టును విప్పుతున్నారు. రాష్ట్రాన్ని పూర్తిగా నిఘా నీడలోకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ సందర్భంగా సీఎస్ విజయానంద్ మాట్లా డుతూ రాష్ట్ర వ్యాప్తంగా శాంతి భద్రతలను కాపాడేందుకు ముఖ్యం గా నేరాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ట్రాఫిక్ ఉల్లంఘ నలు తదితరం అందుపు చేసేందుకు సీసీ టీవీ కెమెరాలను రియల్ టైం గవర్నెన్స్ కేంద్రంతో అనుసంధానించి నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. అంతేగాక ముఖ్యమం త్రి చంద్రబాబు ప్రతి సోమవారం ఆర్టీజీఎస్‌పై సమీక్షిస్తున్నారని తెలిపారు. జిల్లాల్లో ఏర్పాటు చేసిన సీసీ టీవీ కెమెరాలన్నీ సక్రమంగా పనిచేసేలా జిల్లా కలక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. విద్యుత్ సంబంధిత సమస్యలను తక్షణం పరిష్కరించి సీసీ టీవీ కెమెరాలన్నీ పనిచేసేలా చూడాలన్నారు. ఈ వీడియో సమావేశంలో మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్‌కుమార్ మాట్లాడు తూ వివిధ పట్టణ ప్రాంతాల్లో 123 సీసీ టీవీ కెమెరాలు పనిచేయడం లేదని గుర్తించామని వాటిని సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అదనంగా మరో 188 కొత్త కూడళ్ళను గుర్తించి ఏర్పాటుకు ఇప్పటికే ఏజెన్సీకి పనులు అప్పగించడం జరిగిందని తెలిపారు. ఆర్టీజీఎస్ ఎక్స్ అఫీషియో జాయింట్ సెక్రటరి మల్లికార్జున్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 14 వేలకు పైగా సీసీటీవీ కెమెరాలను ఆర్టీజీఎస్‌తో అనుసంధానించి నిరంతరం పర్యవేక్షణ చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ వీడియో సమావేశంలో సీడీఎంఏ జి.సంపత్‌కు మార్, అదనపు సీఈవో ఆర్టీజీఎస్, డ్రోన్ కార్పొరేషన్ ఎండీ సూర్యమన్ పటేల్ పాల్గొన్నారు. అదేవిధంగా వర్చువల్‌గా వివిధ జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### హోంమంత్రిని కలిసిన కానిస్టేబుల్ జయశాంతి

## యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న అనిత

విజయవాడ(చైతన్యరథం): కానిస్టేబుల్ జయశాంతి ఏపీ హోంమంత్రి వంగలపూడి అనితను గురువారం ఉదయం విజయవాడలో కలిశారు. ఆమెతో కలిసి మంత్రి అనిత అల్పాహారం చేశారు. రంగంపేటకు చెందిన జయశాంతి ఇటీవల విధి నిర్వహణలో లేకపోయినా బిడ్డను చంకనెత్తుకుని ట్రాఫిక్ ను చక్కదిద్దారు. విషయం తెలుసుకున్న మంత్రి అనిత రెండ్రోజుల క్రితం ఆమెకు ఫోన్ చేసి అభినందించారు. ఆ సంభాషణలో మంత్రిని కలవాలనుందని జయశాంతి కోరారు. ఈ నేపథ్యంలోనే కానిస్టేబుల్ ను పిలిపించుకొని వారితో కలిసి అనిత అల్పాహారం చేశారు. ఆమె కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.జయశాంతి పిల్లలతో మంత్రి సరదాగా ముచ్చటించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత కానిస్టేబుల్ జయశాంతి కుటుంబ సభ్యులను సత్కరించారు. మంత్రిని కలవడం పట్ల జయశాంతి ఆనందం వ్యక్తం చేశారు.



# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఐకాన్ నారా లోకేష్!

## 23-1-2026 న లోకేష్ పుట్టిన సందర్భంగా వ్యాసం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో నారా లోకేష్ కేవలం ఒక వారసుడిగా కాకుండా, ఆధునిక రాష్ట్ర నిర్మాణానికి అవసరమైన విజన్ ఉన్న నాయకుడిగా, అభివృద్ధికి ఒక ఐకాన్?గా ఎదిగారు. యువత–ప్రేరేపిత నాయకుడు గా రాష్ట్రానికి నూతన తరహా నాయకుడిగా ఉద్భవించారు. ఆయన నాయకత్వం ఆంధ్రప్రదేశ్?కు ఒక శ్రేష్ఠమైన ప్రత్యామ్నాయం. సాంకేతికతతో పరిపాలనలో పారదర్శకతను తీసుకురావడంలో ఆయన చూపిస్తున్న ప్రతిభ విశేషమైనది. భవిష్యత్?లో రాష్ట్ర అభివృద్ధికి ఒక కీలకమైన మార్గదర్శకుడిగా ఎదిగారు. ఐటీ, పరిశ్రమలే లక్ష్యంగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సంస్థలను ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఆయన సాగిస్తున్న పారిశ్రామిక వేట నేటికీ రాష్ట్రానికి పెట్టుబడుల రూపంలో ఊపిరి పోస్తోంది. పోటీ ప్రపంచంలో రాష్ట్రం పరుగులు తీయాలంటే కేవలం అనుభవం ఉంటే సరిపోదు, దానికి తోడు ఆధునిక ఆలోచనలు, వేగవంతమైన నిర్ణయాలు అవసరం. నారా లోకేష్ ఈ రెండింటి కలయిక. సంక్షేమం మరియు అభివృద్ధిని రెండు కళ్ళగా భావిస్తూ ఆయన వేస్తున్న అడుగులు ఆంధ్రప్రదేశ్?ను ప్రగతి పథంలో నిలుపుతాయనడంలో సందేహం లేదు. అందుకే రాష్ట్ర సమగ్రాభివృద్ధికి లోకేష్ ఒక ఆదర్శప్రాయమైన ఐకాన్ అని చెప్పాలి. లోకేష్ కేవలం చంద్రబాబు తనయుడిగా మాత్రమే కాదు, డేటా ఆధారిత రాజకీయాలు చేసే ఒక మోడ్రన్ లీడర్. అభివృద్ధిని, సంక్షేమాన్ని సమతుల్యం చేస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించగల సత్తా ఉన్న నేతగా రుజువు చేసుకొన్నారు.

తెలుగు రాజకీయాల్లో వారసత్వంతో అడుగు పెట్టినా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకొన్నారు. తన స్వయంకృషితో ప్రజానాయకుడు గా, విమర్శలను తన విజయాలకు పునాదులుగా మార్చుకున్న ధీశాలి నారా లోకేష్. ఆయన పుట్టినరోజు వేడుక కేవలం వ్యక్తి వేడుక మాత్రమే కాదు, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని కాంక్షించే కోట్లాది ప్రజల ఆశల పండుగ. ఆయన కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, ఉన్నత విద్యావంతుడు. స్టాన్?ఫర్డ్ గ్యాడ్యుయేట్, ప్రపంచ స్థాయి యూనివర్సిటీ నుంచి వీదీూ పట్టా పొందిన లోకేష్ ప్రజాక్షేత్రంలోకి దుకారు. కార్పొరేట్ నైపుణ్యాన్ని ప్రజా సేవలో ఎలా ఉపయోగించాలో స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగుతున్న యువనేత. ఆయన ఆలోచనలు ఎప్పుడూ సమస్య ఎక్కడుందో గణాంకాలతో సహా విశ్లేషించి పరిష్కారం చూపడం ఆయన శైలి. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో తనదైన ముద్ర వేయాలని తపించే ఒక విజనరీ లీడర్?గా ఆయన ప్రస్థానం ఎందరికో ఆదర్శం. లోకేష్ రాజకీయ జీవితంలో యువగళం పాదయాత్ర ఒక మైలురాయి. మూడువేల కిలోమీటర్లు సాగిన ఆ యాత్రలో ఆయన ప్రజల కష్టాలను స్వయంగా విన్నారు. ఎండను, వానను లెక్కచేయకుండా కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు సాగిన యాత్ర ఆయనను ప్రజలకు మరింత దగ్గర చేసింది. యువగళం పాదయాత్ర కేవలం ఒక యాత్ర కాదు. అది లోకేష్?లోని పోరాట పటిమను ప్రపంచానికి పరిచయం చేసిన యాత్ర.. ప్రజల కష్టాల్లో తోడుగా లాఠీ ఛార్జీలు, నిర్బంధాలను ఎదుర్కొని ప్రజల గొంతుకయ్యారు. యువత నిరుద్యోగం, రైతుల కష్టాలు, మహిళల రక్షణపై ఆయన చేసిన పోరాటం జనహృదయాలను గెలుచుకుంది. ఎదురుదాడులు, విమర్శలను ఎదుర్కొంటూనే ఒక పరిణతి చెందిన నాయకుడిగా ఎదిగారు. ప్రస్తుతం రాష్ట్ర పునర్నిర్మాణంలో లోకేష్ పాత్ర అత్యంత కీలకంగా మారింది. నాలెడ్జ్ ఎకానమీ సాంకేతికతను సామాన్యుడికి చేరువ చేయడం. ఉపాధి కల్పన, యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు సృష్టించడం. అభివృద్ధి –సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే, సంపద సృష్టించడం ద్వారా రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించాలనే లక్ష్యంతో శ్రమిస్తున్నారు.

.ఐటీ మరియు విద్యాశాఖ మంత్రిగా లోకేష్ ఆంధ్రప్రదేశ్?ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే ప్రయత్నంలో ఉన్నారు. ఉద్యోగాల కల్పన,'టాటా టు టెస్లా" అనే నినాదంతో గ్లోబల్ కంపెనీలను ఏపీకి రప్పించడంలో ఆయన తీవ్రంగా శ్రమిస్తున్నారు. సిలికాన్ వ్యాలీ నుంచి దావోస్ వరకు, అమెరికా, యూరప్, జపాన్, సింగపూర్ వరకు ఆంధ్రప్రదేశ్ ప్రతినిధిగా నిలిచిన వ్యక్తి లోకేష్. అంతర్జాతీయ వేదికలపై, పెట్టుబడిదారులతో చర్చలు, టెక్నాలజీ దిగ్గజ కంపెనీలతో ఒప్పందాలు, విద్య, ఇన్నోవేషన్?పై భాగస్వామ్యాలు, అవి ఆయన రాజకీయ పర్యటనలు కాదు ,రాష్ట్ర భవిష్యత్ కు వేసిన పునాదులు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకు వచ్చి రాష్ట్రాన్నిఇన్వెస్ట్ మెంట్ డెస్టినేషన్ గా మార్చారు. విద్యాశాఖ మంత్రిగా ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు విద్యార్థుల భవిష్యత్తును మారుస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారు. ఆయన హయాంలో విద్యకు వచ్చిన మార్పు సాధారణం కాదు. విద్యా సంస్కరణలు, విద్యార్థులకు కేవలం డిగ్రీలు మాత్రమే కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో నైపుణ్యం, స్కిల్ డెవలప్ మెంట్ అందేలా పాఠ్యప్రణాళికను తీర్చిదిద్దు తున్నారు.. ఇది లోకల్ విద్యను గ్లోబల్ స్థాయికి తీసుకెళ్లే ప్రయత్నం. అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో వీశీఖం,నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి, డిజిటల్ ఎడ్యుకేషన్, స్టార్టప్ కల్చర్, విద్యను ప్రపంచంతో పోటీపడే శక్తిగా మారుస్తున్నారు. ఆయన ఆలోచనలే ఆంధ్రప్రదేశ్ బ్రాండ్. ఆయన రాజకీయాల్లోకి వచ్చి పాత పద్ధతులను అనుసరించటం లేదు. కొత్త ఆలోచనలు ప్రవేశ పెట్టాడు. ఆయన మాట్లాడుతున్న ప్రతి మాటలో రాష్ట్ర భవిష్యత్ ఉంది. యువతను ప్రపంచానికి సరిపడేలా తయారు చేయాలనే తపన వుంది. రాష్ట్రానికి లోకేష్ నిజమైన రాజకీయ మూలధనం. ఆయనను వారసుడు అంటూ తక్కువ చేస్తున్నారు కొందరు. కానీ వారసత్వం పేరు ఇస్తుంది, పోరాటం గుర్తింపు ఇస్తుంది, పనితీరు రాజకీయ బలం ఇస్తుంది, ఈ మూడింటినీ లోకేష్ తన సమర్ధత,పని తీరు ద్వారా సాధించాడు.

నారా లోకేష్ వ్యూహకర్త నుండి ప్రజా నాయకుడి వరకు అభివృద్ధికి సరికొత్త నిర్వచనం. ఆయన పుట్టినరోజు సందర్భంగా, ఆయన సాధించిన అసాధారణ విజయాలు మరియు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుపై ఆయనకున్న స్పష్టమైన విజన్. గతంలో ఐటీ శాఖ మంత్రిగా లోకేష్ కేవలం రెండేళ్ల లోనే సుమారు 150కి పైగా ఐటీ మరియు ఎలక్ట్రానిక్స్ కంపెనీలను రాష్ట్రానికి తెచ్చారు. వీటి ద్వారా దాదాపు 40,000 పైగా ప్రత్యక్ష ఉద్యోగాలను యువతకు కల్పించారు: ప్రపంచ స్థాయి సంస్థలైన ఎజూ, ఫాక్స్?కాన్ వంటి కంపెనీలు ఆంధ్రప్రదేశ్?లో యూనిట్లు స్థాపించడంలో ఆయన చూపిన చొరవ అత్యంత కీలకం. పంచాయితీ రాజ్ మంత్రిగా గ్రామీణ రూపురేఖలు మార్చారు. పంచాయతీ రాజ్ సంస్కరణలు,పాలనలో సాంకేతికతను జోడించి గ్రామీణ వ్యవస్థను ప్రక్షాళన చేశారు,ూజుణ బల్బులు ప్రవేశ పెట్టి దేశంలోనే తొలిసారిగా గ్రామీణ ప్రాంతాల్లో దాదాపు 30 లక్షల ఎల్?ఈడీ వీధి దీపాలను ఏర్పాటు చేసి ఏపీని వెలుగుల రాష్ట్రంగా మార్చారు. అంతర్గత రహదారులు 25,000 కిలోమీటర్ల మేర సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపట్టి, గ్రామాల రూపురేఖలను మార్చారు. భూగర్భ డ్రైనేజీ ఎంపిక చేసిన గ్రామాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ప్రయోగాత్మకంగా అమలు చేసి పారిశుద్ధ్యంలో కొత్త ప్రమాణాలు నెలకొల్పారు. ఆయన సమర్థతకు నిదర్శనంగా తక్కువ కాలంలోనే అనేక ప్రతిష్టాత్మక అవార్డులు వరించాయి అర్బన్ అండ్ రూరల్ డెవలప్?మెంట్ స్కోచ్ వంటి సంస్థల నుండి వరుసగా ఉత్తమ మంత్రిగా ప్రశంసలు పొందారు. మహా నాయకుడు ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం లో మూడో తరం నాయకత్వం తెరపైకి వచ్చింది. నారా లోకేష్ సంచలన యువ తరంగం. ఎన్టీఆర్ వారసత్వాన్ని నిలబెట్టగలడన్న నమ్మకాన్ని కలిగించడమే కాకుండా, ఆధునిక ప్రపంచంలో సాంకేతికతను ప్రజలకు మరింత దగ్గర చేసేందుకు తండ్రి పంథాలోనే తండ్రికి తగ్గ తనయుడిగా లోకేష్ రుజువు చేసుకొన్నారు. అభివృద్ధి అంటే కేవలం అంకెలు కాదని, ప్రజల జీవితాల్లో వచ్చే మార్పు అని నమ్ముతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నిజమైన ఐకాన్ గా నిలిచిన నారా లోకేష్ గారి పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నాను .

- నీరుకొండ ప్రసాద్

# కమీషన్ ఆశ చూపి చిట్టీ పేరిట మోసం..

**డబ్బులు అడిగితే బెదిరింపులు**

**ప్రజావినతుల్లో బాధితుడి ఫిర్యాదు**

**అర్జీలు స్వీకరించిన పయ్యావుల, అశోక్‌బాబు**

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, మాజీ ఎమ్మెల్సీ, సెంట్రల్ ఆఫీస్ సెక్రట రీ పరుచూరి అశోక్‌బాబు అర్జీలు స్వీకరించారు. అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం చేరుకూరు గ్రామానికి చెందిన చంద్రశే ఖర్‌రెడ్డి అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. పెంచుపాడు క్లస్టర్‌లో డీఆర్‌డీఏ అవుట్ సోర్సింగ్ ఉద్యోగినిగా పనిచేస్తున్న లక్ష్మీదేవి నిబంధనలకు విరుద్ధంగా గత 2019, 2024 ఎన్నికలలో బహిరంగంగా వైసీపీకి మద్దతుగా పనిచేశారు. ప్రభుత్వ సేవలను కేవలం ఆ పార్టీ కార్యక ర్తలకు మాత్రమే అందేలా చూస్తూ సామాన్య ప్రజలను, ఇతర పార్టీల మద్దతుదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. డబ్బులు ఇస్తేనే పనులు చేస్తూ లేని పక్షంలో సాకులు చెబుతూ కాలయాపన చేస్తున్నారు. విచారణ జరిపి ఆమెను బాధ్యతల నుంచి తొలగించాలని కోరారు.

**చిట్టీ పేరిట మోసం**

సత్యసాయి జిల్లా ధర్మవరానికి చెందిన చౌడయ్య గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. ప్రముఖ చిట్ ఫండ్స్ (అనంతపురం బ్రాంచ్) నిర్వాహకులు కోట్లాది రూపాయల ఆశ చూపి నిట్టనిలువు నా ముంచేశారు. షూరిటీలు సమర్పించినా డబ్బులు ఇవ్వకుండా మానసిక వేదనకు గురిచేస్తున్నారు. అనంతపురం బ్రాంచ్ మేనేజర్ శేఖర్ ండ్డి, ఇంచార్జ్ నరేంద్ర, ఏజెంట్ సుజీర్ బాషా.. తమ వద్దకు వచ్చి "కోటి రూపాయల చిట్టీ వేసుకోండి, 3 నెలలకే డబ్బులు ఇస్తాం, లక్ష రూపాయల కమీషన్ ఇస్తాం" అని నమ్మించారు. 3 నెలల తర్వాత కమీషన్ ఇవ్వకపోగా, చిట్ ఆపేస్తే 5 శాతం కటింగ్ అవుతుందని బెదిరించారు. దీంతో గత్యంతరం లేక 14 నెలల పాటు కష్టపడి కట్టాను. 31.10.2025న చిట్టీ ఎత్తారు (డివిడెండ్ పోను రావాల్సిన మొత్తం రూ.61,18,000. దీని కోసం ఒక ప్రభుత్వ ఉద్యోగి, ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, ముగ్గురు ఐటీఆర్ ఫైల్ చేసే వారిని షూరిటీగా ఇచ్చినా ఆస్తి పత్రాలు సమర్పించినా డబ్బులు ఇవ్వకుండా నెలల తరబడి తిప్పించుకు న్నారు. హైదరాబాద్, కూకటపల్లి, కడప అంటూ బ్రాంచ్‌ల చుట్టూ ఆరుసార్లు తిప్పించి వేధించారు. చివరకు ఎం.డి విష్ణువర్ధనరావు, జోనల్ మేనేజర్ నాగమణి స్పందించకుండా "డబ్బులు ఇవ్వం, మళ్లీ ఈఎంఐ కట్టాలి" అని అమాను షంగా మాట్లాడారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.



**అక్రమ పట్టాను రద్దు చేయాలి**

అనంతపురం జిల్లా డీ హీరేహాళ్ మండలం మురడి గ్రామా నికి చెందిన దుర్గమ్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ తండ్రికి 1928లో ప్రభుత్వం ద్వారా పులికల్లు పొలం సర్వే నంబర్లు 235–దీ, 236–బీలలో 19 ఎకరాల 10 సెంట్లు అసైన్‌మెంట్ భూమి మంజూరు చేసింది. తండ్రి బతికుండగానే భూమిని ఇద్దరి కుమార్తెలకు విభజించి, తమ అక్క గంగమ్మకు 9 ఎకరాలు 56 సెంట్లు, తనకు 9 ఎకరాలు 56 సెంట్లుగా పట్టాలు ఇచ్చారు. 1999లో అక్క గంగమ్మ మరణించగా, ఆమె కు సంతానం లేకపోవడంతో ఆమె భూమిని తామే సాగు చేసుకుంటున్నారు. అయితే తమ చిన్నాన్న హనుమంతప్ప గారి మనవరాలు హరిజన బసవిరాలు గంగమ్మ అలాగే పెద్ద గంగన్న అనే వ్యక్తులు అనుమతి లేకుండా ఆ భూమిని గుత్తకు ఇచ్చి, తరువాత తమకు తెలియకుండానే తమ పేరుపై పట్టా పాస్ పుస్తకం చేయించుకున్నారు. ఈ విషయంలో పలుమార్లు ఫిర్యా దు చేసినా న్యాయం జరగలేదు. అక్రమ పట్టాను రద్దు చేసి తమ భూమిని రక్షించాలని కోరారు.

**అక్రమంగా భూమి రిజిస్ట్రేషన్**

బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం గుల్లిపల్లి గ్రామానికి చెందిన మారుతి రామ గోపాల్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో తమ కొంత స్థలం ఉంది. దానిని మేక శ్రీనివాసరావు అనే వ్యక్తి, కొంతమంది ప్రభుత్వ అధికారులతో కుమ్మక్కై, తప్పుడు ధృవీకరణ పత్రాలను సృష్టించి తమ స్థలాన్ని రిజిస్టర్ చేసుకున్నారు. దీనిపై నేను పోలీసులకు ఫిర్యాదు చేయ గా వారు కనీస విచారణ చేయకుండా, సాక్ష్యాధారాలను పరిశీ లించకుండా కేసును 'సివిల్ మేటర్' అని క్లోజ్ చేశారు. సంబంధిత సర్వేయర్ అసలు పని చేయలేదు. విచారణలో భాగంగా ఏ.అన్నపూర్ణమ్మ, చెరుకుపల్లి వారు సంతకాలు చేసిన ట్లు తప్పుడు సమాచారం ఇచ్చారు. తాము అన్ని ఆధారాలను సమర్పించినప్పటికీ పోలీసులు నిందితులను విచారించకుండా వారు చెప్పిన అబద్ధాలనే నిజమని నమ్మి కేసును పక్కన పెట్టారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరిం చాలని కోరాడు.

# భూ కబ్జాల కోసమే జగన్ భూ సర్వే

- లిక్కర్‌పై స్కాంపై ఈడీ విచారణ డైవర్షన్ కోసమే ప్రెస్‌మీట్
- చెప్పిన అబద్ధమే మళ్లీ వందసార్లు చెప్పడం ఆయన నైజం
- తన అవలక్షణాన్ని చంద్రబాబుకు అంటగడుతున్నారు
- ఈ ప్రశ్నలకు సైకో ముఠా సమాధానం చెప్పగలదా?



మంగళగిరి(చైతన్యరథం): భూ కబ్జాల కోసమే జగన్ భూ సర్వే తెచ్చారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ధ్వజమె త్తారు. లిక్కర్‌పై స్కాంపై ఈడీ విచారణ డైవర్షన్ కోసమే ప్రెస్‌మీట్ నిర్వహించారని వ్యాఖ్యానించారు. చెప్పిన అబద్ధమే మళ్లీ వంద సార్లు చెప్పడం ఆయన నైజం. తన అవలక్షణాన్ని చంద్రబాబుకు అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

**ఈ ప్రశ్నలకు సైకో ముఠా సమాధానం చెప్పగలదా?**

1. నేడు ప్రభుత్వానికి వస్తున్న ప్రజా ఫిర్యాదుల్లో 70 శాతం పైగా భూ సర్వే ఆక్రమాలపై వస్తున్నవే. జూగస్ భూ సర్వేలో సమస్యలు చోటుచేసుకోకుంటే ఎందుకు భూ సమస్యలతో ప్రజలు అల్లాడుతున్నారు.
2. జగన్ పాలపలో తన సొంత ఒంటిమిట్ట మండలం, మాదవరానికి చెందిన చేనేత కుటుంబానికి చెందిన సుబ్బారావు భూ విద్యార్థులు తారుమారు చేయడంలో అతనితో పాటు అతని భార్య, కుమార్తె ముగ్గురు ఆత్మహత్య చేసుకుని చనిపోయింది వాస్తవం కాదా? అతని మాసైడ్ నోట్‌లో ఈ విషయం రాసింది వాస్తవం కాదా?
3. కూటమి ప్రభుత్వం చేసిన భూ సర్వేలో 5 లక్షల ఎకరాలకు పైగా అసైన్డ్ భూములు కబ్జాకు గురైన విషయం వెల్లడైన సంగతి నిజం కాదా?
4. సర్వేరాళ్లు, పాస్ పుస్తకాలపై జగన్ బొమ్మ, పేరు కోసం రూ.700 కోట్లకు పైగా ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం చేసింది నిజం కాదా?
5. భూ కబ్జాలు కప్పిపెట్టుకోవడానికి మదనపల్లి ఆర్డీవో కార్యాలయంలోని ఫైళ్లు రగలబెట్టించింది వాస్తవం కాదా?
6. అక్రమంగా 22 ఏలో పెట్టించి కారు చౌకగా రైతుల భూములు మీ గ్యాంగ్ రాయించుకున్నది బురి కాదా?
7. పరాకాష్టగా ల్యాండ్ టైట్లింగ్ చట్టం తెచ్చి భూ కబ్జాలకు భారీ కుట్ర చేసింది నిజం కాదా? ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేసి వుండకపోతే ప్రజలు ఆస్తులను రక్షణ వుండేదా?
8. 2018 నవంబర్‌లోనే జగ్గయ్య పేట మండలంలో భూ సర్వే పైలెట్ ప్రాజెక్టు ప్రారంభించింది చంద్రబాబు ప్రభుత్వం కాదా?
9. ఆనాడు చంద్రబాబు ప్రారంభించిన భూసర్వేను ఆక్రమాల సర్వేగా మార్చింది జగన్ రెడ్డి కాదా?
10. చంద్రబాబు భూ సర్వే క్రెడిట్‌ను మీరు చోరీ చేస్తూ మీ అవలక్షణాన్ని చంద్రబాబుకు అంటగట్టడం దిగజారుడుతనం కాదా?
11. మీకు క్రిమినల్ క్రెడిట్ తప్ప మరేమున్నది? పిన్నమ్మ తాళి తెంచిన నరహంతకుల్ని కాపాడుతున్న మీ క్రిమిన్‌ల్ క్రెడిట్‌ను ఎవరు చోరీ చేస్తారు?
12. చంద్రబాబు అభివృద్ధి క్రెడిట్ అనేది జగమెరిగిన సత్యం కాదా? అభివృద్ధిలో, వినూత్న ఆలోచపల్లో చంద్రబాబుతో పోటీ పడటం నీవు తల్లకిందులుగా తపస్సు చేసినా సాధ్యం కాదు అనేది లోక విదితం కాదా?
13. రూ.3,500 కోట్ల లిక్కర్ స్కాంపై ఈడీ విజయ సాయిరెడ్డిని, మిధున్‌రెడ్డిని విచారణ చేస్తున్నది. దీనిపై ప్రజాదృష్టి మళ్ళించడానికే బెంగుళూరు నుంచి వచ్చి ప్రెస్ మీట్ పెట్టిందిలోగుట్టు కాదా?
14. దావోస్‌లో చంద్రబాబు, లోకేష్ తెస్తున్న పెట్టుబడులపై ప్రజా డైవర్షన్ కోసం ప్రెస్ మీట్ పెట్టింది నిజంకాదా?
15. కూటమి ప్రభుత్వ సర్వేలో అభ్యంతరాలు స్వీకరించి ఆపై గ్రామసభలో కొత్తపాస్ పుస్తకం లబ్ధిదారునికి ఇస్తున్నారు. ఇలా మీరు ఎందుకు పారదర్శకంగా చేయలేదు? భూముల కోసమే కదా?
16. కూటమి ప్రభుత్వం రాజముద్రతో క్వాలిటీతో పాస్ పుస్తకం మంజూరు చేస్తున్నది - రైతు ఆస్తి అయిన పాస్ పుస్తకంపై జగన్ బొమ్మ ముద్రించడం దురుద్దేశం కాదా ? మీరు ఇచ్చింది నాసిరకం పాసు పుస్తకం కాదా?
17. మీ పాలనలో పిన్నెల్లి, మాచవరం, ఆత్మకూరు గ్రామాల నుండి దళితులు, బీసీలు, ముస్లింలను గ్రామాల నుంచి తరిమి కొట్టింది వాస్తవం కాదా?
18. ఆత్మకూరు గ్రామ ప్రజలు గుంటూరులో ఏళ్ళ తరబడి కాందిసీకులుగా ఉన్నది వాస్తవం కాదా? చంద్రబాబు చలో ఆత్మకూరు పిలుపు వస్తే ఆయన ఇంటి గేటు తాళం కట్టించింది నిజం కాదా?
19. మాదల నియోజకవర్గంలో పిన్నెవి రామకృష్ణారెడ్డి సోదరులు 12 మందిని చంపించింది నిజం కాదా?
20. నాడు మాచర్ల పోలీసుస్టేషన్ వెళుతున్న బోండా ఉమ, బుద్ధా వెంకన్న, హైకోర్టు లాయర్ కిషోర్‌పై తురకా కిశోర్ ముఠా తో హత్యా ప్రయత్నం చేసేసింది నిజం కాదా? ఇందుకు అతనికి నజరానాగా మున్సిపల్ చైర్మన్ కట్టబెట్టింది నిజం కాదా?
21. రెండు దళిత కుటుంబాల మధ్య వ్యక్తిగత సమస్యపై జరిగిన పరస్పర కొట్లాటలో సాల్మన్ చనిపోతే దాన్ని శవ రాజకీయం చేయడమేమిటి?
22. తునిలో టీడీపీ బీసీ నేత బంగారయ్యను వైసీపీ నేతలు పథకం ప్రకారం హతమార్చింది నిజం కాదా?

# మన సంస్కృతి తెలియజెప్పేలా ఎడ్ల పందేలు

*ఒంగోలు గిత్తలు రాష్ట్ర గర్వం.. వాటిని కాపాడుకోవాలి*

*గనులు, భూగర్భవనరుల మంత్రి కొల్లు రవీంద్ర*



చిలకలూరిపేట(చైతన్యరథం): తెలుగువారి సంస్కృతిని, వ్యవ సాయ రంగ ప్రతిష్ఠను భవిష్యత్ తరాలకు చాటిచెప్పేలా చిలకలూ రిపేటలో ఎడ్ల బలప్రదర్శన పోటీలు ఏర్పాటు చేయడం అభినంద నీయమని గనులు భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. చిలకలూరిపేటలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లా రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎడ్ల బలప్రదర్శన పోటీలను ఆయ న తిలకించారు. స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి నుంచి నారా లోకేష్ పుట్టినరోజు వరకు ఎడ్ల బలప్రదర్శన ఏర్పాటు సంతోషంగా ఉంది. ప్రతియేటా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మన సంస్కృతిని భవిష్యత్ తరాలకు చాటి చెప్పే అవకాశం లభిస్తుంది. రాష్ట్రానికి గర్వంగా నిలిచే ఒంగోలు గిత్తలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాష్ట్రం కూటమి పాలనలో అన్ని రంగా ల్లో అభ్యున్నతి సాధిస్తోంది. 20 నెలల కాలంలో అభివృద్ధి సంక్షే మం పెట్టుబడుల రంగాల్లో రికార్డులు సృష్టించాం. 2025లో దేశంలో వచ్చిన పెట్టుబడుల్లో 26 శాతం ఏపీకి రావడం ముఖ్య మంత్రి చంద్రబాబు కృషికి నిదర్శనం. గత పాలనలో దావోస్‌లో చలి, జ్వరం వస్తుందని అప్పటి ఐటీ మంత్రులు చెప్పి తప్పించుకు న్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రం కోసం చలిని సైతం పట్టించుకోకుండా పెట్టుబడుల కోసం తిరుగుతున్నారు. గత ఐదేళ్లు రాష్ట్ర అభివృద్ధిని జగన్ ముఠా నాశనం చేసింది. అభివృద్ధిని అడ్డుకుని, పరిశ్రమలను తరిమేసి ఇప్పుడు కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి క్రెడిట్ చోరీకి ప్రయత్నిస్తున్నాడు. భోగాపురం, అమరావతి, పోలవరం పనులలో కూటమి వేగం పెంచడంతో అదంతా మా ఘనతే అని జగన్‌రెడ్డి అండ్ కో చెప్పుకోవడం సిగ్గు చేటు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నాం. రాయలసీమలో ప్రాజెక్టులను కూడా పూర్తి చేసి అభివృద్ధికి కేరాఫ్ అడ్రెస్స్ చేస్తాం. గత ఐదేళ్లు జగన్‌రెడ్డి ల్యాండ్, శాండ్, వైన్, మైన్ కుంభకోణాలకు పాల్పడ్డారు. ఇప్పుడు బాగోతాలన్నీ బయటకు వస్తుండటంతో కొత్త డ్రామాలకు తెర లేపారు.

జగన్‌రెడ్డి పాద యాత్ర కాదు..ఎన్ని యాత్రలు చేసిన ప్రజలు నమ్మేందుకు సిద్ధంగా లేరు. జగన్ చేసిన అవినీతిని అరాచకాన్ని ప్రజలు ఛీత్కరించారు. తెలుగుజాతి గౌరవాన్ని ప్రపంచ వ్యాప్తం చేసిన ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు విషయంలో కూడా రాజకీయాలు చేయడం సిగ్గుచేటు. ప్రజలు ఏకమై చేస్తున్న పనికి కూడా కులం మతం ఆపాదించడం దుర్మార్గం. తెలుగు జాతిబ్గౌరవాన్ని దశదిశలా వ్యాపించేలా విగ్ర హం ఏర్పాటు చేస్తున్నాం. ఈ విషయంలో రాజకీయం చేస్తే జగన్ రెడ్డికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

# చింతలపూడి పూర్తి చేస్తాం

## ఉభయగోదావరి, కృష్ణా జిల్లాలకు నీరు అందిస్తాం

## జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

అమరావతి(చైతన్యరథం): చింతలపూడి ఎత్తిపోతల పథకంపై తమకు చిత్తశుద్ధి ఉందని, దీనిని పూర్తి చేయడం ద్వారా ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాలకు నీరందిస్తామని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. చింతలపూడి ఎత్తిపోత ల పథకానికి సంబంధించి విజయవాడ క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. చింతలపూడి పనులను పూర్తి చేయాలనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు. ఈ పథకానికి ఉన్న అడ్డంకులను అధిగమించేలా చంద్రబాబు చొరవ తీసుకుంటున్నారని చెప్పారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో 40 శాతానికి పైగా పనులు పూర్తి చేస్తే, వైసీపీ పాలనలో పూర్తిగా పనులను నిలిపేశారని విమర్శించారు. ఎన్జీటీ మూడు నెలల్లో పర్యావరణ అనుమతులు తీసుకోవాలని సూచించినా వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. జగన్ పాలనా నిర్లక్ష్యం కారణం గానే చింతలపూడి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు నిలిచిపోయాయని ఆవేదన చెందారు. వరదల సమయంలో 90 రోజుల పాటు 53.50 టీఎంసీల నీటిని ఎత్తిపోసేలా గత టీడీపీ ప్రభుత్వం ప్రాజెక్టుకు రూపకల్పన చేసినట్లు వివరించారు. ఇంత గొప్ప ఎత్తిపోతల పథకాన్ని జగన్ నిర్లక్ష్యం చేసి నీరుగార్చడం దారుణమ న్నారు. చింతలపూడి పూర్తయితే పశ్చిమగోదావరి, కృష్ణాజిల్లాల మెట్టప్రాంతాలకు సాగు, తాగునీరు సమస్య తీరుతుం దన్నారు. సమీక్షలో ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్‌సీ నరసిం హమూర్తి, ప్రాజెక్ట్ సీఈ, ఎస్ఈ, ఈఈలు పాల్గొన్నారు.



# రహదారుల పనులను వేగంగా పూర్తి చేయాలి

## బిల్లులు అప్‌లోడ్ చేయాలి - ఆర్అండ్‌బీ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి



అమరావతి(చైతన్యరథం): రహదారుల అభివృద్ధి, మరమ్మతు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ శాఖ అధికారులకు మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి దిశానిర్దేశం చేశా రు. ఆర్ అండ్ బీ శాఖ రోడ్ల పనుల పురోగతిపై స్పెషల్ సీఎస్ ఎం.టి.కృష్ణబాబుతో కలిసి మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు. రాష్ట్రంలో ప్రస్తుతం రూ.2,526 కోట్లతో రహదారు లు అభివృద్ధి పనులు చేస్తున్నాం. గతేడాదిన్నరగా ఆర్ అండ్ బీ శాఖ పనితీరుపై ప్రజల్లో సంతృప్తి నెలకొంది. ఏప్రిల్ నాటికి రోడ్ల అభివృద్ధి – మరమ్మతు పనులు పూర్తి చేసి ప్రభుత్వంపై ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి. క్షేత్రస్థాయిలో పనులు జరుగుతు న్న తీరును జిల్లా స్థాయిలో అధికారులు స్వయంగా పర్యవేక్షిం చాలి. పనులకు సంబంధించి త్వరితగతిన బిల్లులు అప్ లోడ్ చేయాల్సిన బాధ్యత అధికారులదే. త్వరితగతిన బిల్లుల చెల్లింపు లతో కాంట్రాక్టర్లు కొత్త పనులు చేపట్టడానికి వెసులుబాటు ఉంటుంది. పనుల్లో అనవసర జాప్య నివారణకు సింగిల్ బిడ్‌కు ఆమోదం, షార్ట్ టర్మ్ టెండర్లు వంటి సంస్క రణలు తీసుకొచ్చాం. వచ్చే సమావేశం నాటికి పనుల్లో మరింత పురోగతి కనిపించాలి. శని, ఆది, సెలవు రోజుల్లో కూడా విధులకు హాజరై టెండర్ల ప్రక్రియను పూర్తి చేయాలని సూచిం చారు. పనుల్లో జాప్యం వహిస్తే అధికారులపై తీవ్ర చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు. యుద్ధప్రాతిపదికన క్షేత్రస్థాయి లో పనులు చేపట్టి వచ్చే జూన్ నాటికి పూర్తి చేయాలని సూచిం చారు. ఈ సమీక్షలో ఈఎన్సీలు రామచంద్ర, వివేకానంద రెడ్డి, చీఫ్ ఇంజనీర్లు శ్రీనివాస్‌రెడ్డి, శేషుకుమార్, మాధవి సుకన్య, నిర్మల, విజయశ్రీ పాల్గొన్నారు.

# రామచంద్రపురం టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు



**- పార్టీలో చేరిన 50 మంది వైసీపీ కార్యకర్తలు**

**- ఆహ్వానించిన మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యం**

రామచంద్రపురం(చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనకు రోజురోజుకూ ఆదరణ పెరుగుతుందని, సీఎం చంద్రబాబు నాయుడు ఆదర్శ పాలనకు ఆకర్షితులై వైసీపీ నుంచి టిడిపి పార్టీలో చేరుతున్నారని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్ర పురం 13వ వార్డు బ్రాడీపేటలో లంక శ్రీనివాస్‌తో పాటు మరో 50 మంది వైసీపీ కార్యకర్తలు, మహిళలతో కలిసి తెలుగు దేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మంత్రి వాసంశెట్టి సుభాష్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యంలు పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే తెలుగుదేశం పార్టీపై ప్రజలకు పెరుగుతున్న విశ్వాసానికి ఈ చేరికలే నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకు లు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్‌రాయ్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఉండవెల్లి శివ, ఉపాధ్యక్షులు చందమా మ వాసు, ఎస్‌కేపీపీ ట్రస్ట్ చైర్మన్ సలాదినాయుడు, శివాలయం ట్రస్ట్ చైర్మన్ గణేష్‌శర్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, ఏఎంసీ డైరెక్టర్ నారపురెడ్డి బలరాం, కంచుమ ర్తి బాబురావు, కవల నానాజీ, బ్రాడీపేట వార్డ్ ప్రెసిడెంట్ గిరిబా బు, కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి

## న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఫరూక్ - శిరివెళ్ల ప్రమాద స్థల పరిశీలన

ఆళ్లగడ్డ(చైతన్యరథం): ఆళ్లగడ్డ నియోజకవర్గం శిరివెళ్ల మెట్ట వద్ద రోడ్డు ప్రమాద స్థలాన్ని మంత్రి ఫరూక్ పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం అత్యంత హృదయ విదారకమని, ప్రాణనష్టం జరగడం తనను ఎంతో కలచివేసిందని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద సమయంలో ప్రయాణికుల ప్రాణాలను కాపాడేందుకు సాహసోపేతంగా వ్యవహరించిన బస్సు క్లీనర్‌ను అభినందించారు.

మృతిచెందిన బస్సు డ్రైవర్, లారీ డ్రైవర్, లారీ క్లీనర్ కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని అధికా రులను ఆదేశించారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరపాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రధా న రహదారుల్లో రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.





# కొండపిలో మంత్రి స్వామి పర్యటన

## ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన భవనాల పరిశీలన

కొండపి(చైతన్యరథం): ప్రకాశం జిల్లా కొండపిలో రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి లో నూతనంగా నిర్మిస్తున్న పలు భవనాల నిర్మాణ పనులు మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిర్మా ణ పనుల్లో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దన్నారు. వీలైనంత త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు నూతన భవనాలు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కూటమి ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేస్తోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖను గాలికొదిలి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడిం దన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వాసుపత్రుల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు.



# లోకేష్ పేరిట అన్నదానానికి విరాళం

తిరుమల తిరుపతి దేవస్థానానికి రూ.44 లక్షలు

అభిమానాన్ని చాటుకున్న భాష్యం రామకృష్ణ

అమరావతి(చైతన్యరథం): యువనేత నారా లోకేష్ జన్మదినా న్ని ఘనంగా నిర్వహించేందుకు తెలుగు రాష్ట్రాల్లోని ఆయన సన్ని హితులు, అభిమానులు సిద్ధమయ్యారు. వివిధ రూపాల్లో ఆయనపై తమకున్న అభిమానాన్ని చాటుకుంటున్నారు. భాష్యం విద్యాసంస్థల అధినేత రామకృష్ణ యువనేత లోకేష్ పేరిట తిరుమలలో ఒకరోజు అన్నదానానికి రూ.44 లక్షల విరాళాన్ని అందజేశారు.



# రైతుల భూహక్కులకు సమాధి రాళ్లు పెట్టిన జగన్‌రెడ్డి

- సరిహద్దు పేరుతో వందలాది కోట్లు దోచుకోలేదా?
- రాళ్లు, పాస్ పుస్తకాలపై ఫొటోలతో భయపెట్టలేదా?
- ఎన్నికల్లో రైతాంగం తిరుగుబాటు చేయలేదా?
- యాత్రలో వారి మనోభావాల్ని తెలుసుకో
- వైద్య ఆరోగ్యమంత్రి సత్యకుమార్ యాదవ్ ధ్వజం

అమరావతి(చైతన్యరథం): రైతాంగం కష్టాల్ని తీర్చేందుకు భూముల రీ సర్వేతో కొత్త పాస్ పుస్తకాలు అందించ డం ఒక చారి త్రాత్మక ప్రయత్నం అంటూ జగన్‌రెడ్డి గొప్పలు చెప్పుకోవడంపై వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ ధ్వజమెత్తారు. గురువారం మీడియా సమావేశంలో జగన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. చనిపోయిన వ్యక్తులు ఎన్నటికీ తిరిగిరారని తెలిసి వారి సమాధులపై మృతుల ఫొటోలు ఏర్పాటు చేస్తారు. అదే రీతిన రైతుల పొలాలకు సరిహద్దు రాళ్లు పెట్టి..వారి హక్కులకు తిలోదకా లిస్తూ తప్పుడు రాళ్లు పాతించి, వాటిపై తన బొమ్మ వేయించుకుని మాజీ సిఎం దుష్టకాండకు దిగజారారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కోట్ల సంఖ్యలో సరిహద్దు రాళ్లు కొను గోలులో భారీ దోపిడికి పాల్పడి అదొక చారిత్రాత్మక ప్రయత్నమని చెప్పుకోవడం జగన్‌రెడ్డి దిగజారుడుతనానికి సాక్షాత్కారమని దుయ్యబట్టారు. వందేళ్ల క్రితం విదేశ పాలకులు చేపట్టిన భూసర్వేను రీసర్వే పేరుతో తప్పులతడకగా కొత్త పాస్ పుస్తకాలను తన ఫొటోతో జారీ చేసి రైతాంగంలో తమ హక్కులపై అభద్రతా భావాన్ని కలిగించా రని ధ్వజమెత్తారు. 2014లో రాష్ట్ర రైతాంగం జగన్‌రెడ్డికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేయడంతో కేవలం 11 అసెంబ్లీ స్థానాలకు పతనమైన వాస్తవాన్ని విస్మరించరాదని హితవుపలి కారు.

రాక్షసులు..ఉప రాక్షసులు ఎవరు?

ముఖ్యమంత్రి చంద్రబాబుపై మీడియా సమావేశంలో జగన్‌రెడ్డి వాడిన భాషపై అభ్యంతరం వ్యక్తం చేశారు. గత వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని పట్టి పీడించిన రాక్షసులు, ఉప రాక్షసులెవ?రో ప్రజలకు స్పష్టమైన అవగాహన కలిగినందునే ప్రజలు గత ఎన్నికల్లో జగన్‌రెడ్డికి కోలుకోలేని దెబ్బకొట్టారని హితవుపలికారు. జగన్ దుష్టపాలనలో విధ్వంసమైన ఏపీ బ్రాండ్ పునరుద్ధరణకు ముఖ్యమంత్రి అనునిత్యం శ్రమిస్తుంటే మీడియా సమావేశాలు పెట్టి అసత్యాలను వల్లె వేస్తున్నారని మండిపడ్డారు. ఏడాదిన్న?ర తర్వాత చేపట్టనున్న యాత్రలో భూముల రీసర్వేతో పాటు తన హయాంలో జరిగిన పలు అక్రమాలు, అరాచకాలపై రాష్ట్ర ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని జ్ఞానోదయం పొందాలని సూచించా రు.

# సచివాలయంలో హోంశాఖ బడ్జెట్‌పై సమీక్ష

*కేంద్ర నిధుల కోసం చర్యలు తీసుకోవాలి*

*హోంమంత్రి వంగలపూడి అనిత ఆదేశం*

అమరావతి(చైతన్యరథం): సచివాలయంలో హోంశాఖ వార్షిక బడ్జెట్‌పై హోంమంత్రి వంగలపూడి అనిత పోలీస్ ఉన్నతాధికారుల తో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పోలీసు వ్యవస్థను ఆధునికీకరించడమే లక్ష్యంగా బడ్జెట్ ప్రతిపా దనలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధుల విడుదల కోసం వేగవంతం చేయాలని, నిధులను సమర్థవంతంగా వినియోగించు కోవడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. పోలీస్ శాఖ లో టెక్నికల్ విభాగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు ఇతర విభాగాల అవసరాలపై కూడా చర్చించారు. పోలీస్ సిబ్బంది పనితీరును మెరుగు పరచేందుకు అవసరమైన వనరులు, మౌలిక వసతుల కల్పనకు బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో ఏడీజీపీ మధుసూధన్ రెడ్డి, ఐజీ రవిప్రకాష్, స్పెషల్ సెక్రటరీ విజయకుమార్, ఈగల్ విభాగం డైరెక్టర్ ఐజీ రవికృష్ణ, ఐజీ రాజకుమారి, ఏపీఎస్పీ డీఐజీ సత్యయేసుబాబు పాల్గొన్నారు.



# తిరుపతిలో లోకేష్ ముందస్తు జన్మదిన వేడుకలు

**వినూత్నంగా శుభాకాంక్షలు తెలిపిన రవినాయుడు**

తిరుపతి(చైతన్యరథం): తిరుపతిలో స్వామివారి పాదాల చెంత ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ అధ్యక్షుడు అనిమిని రవినాయుడు ఆధ్వర్యంలో నారా లోకేష్‌కు వినూత్న రీతిలో ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మిట్టూరు క్రీడామైదానం వద్ద గత రెండురోజులగా తన మిత్రబృందంతో "నారా లోకేష్ గారికి జన్మది న శు భాకాంక్షలు, మీ రవినాయుడు" అనే అక్షరాలను భూమిలో చెక్కించి దూది, కర్పూరంతో నింపి సంధ్య వేళ వెలిగించి శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రవినాయుడు మాట్లాడుతూ నారా లోకేష్ బాబు అగ్ని కణమై ప్రజ్వరిల్లుతూ నవ్యాంధ్రప్రదేశ్‌కు నలువైపులవెలుగునిస్తున్నారు. ఆయన రాష్ట్ర అభివృద్ధికి తనదైన ముద్ర వేస్తూ ఎన్టీఆర్, చంద్రబాబు ఆశయాలను, దృక్పథాన్ని ముందుకు తీసుకువెళుతున్నారు. రాష్ట్రంలో యువత, మహిళల, విద్యార్థుల సాధికారికతకు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. స్వామివారి ఆశీర్వాదంతో లోకేష ఆయురారోగ్యాలతో తెలుగు ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోట వాసు, మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీదర్, తానికొండ రంజిత్ నాయుడు, పాకనాటి హరికృష్ణ, కొట్టే హేమంత్ రాయల్, మాలేపాటి మధునాయుడు, శరత్, జ్ఞానశేఖర్ ముదిరాజ్, ప్రకాష్, దిలీప్, ధోనీ,



# మంత్రి నారాయణ మానవత్వం

**కువైట్‌లో మరణించిన తల్లి..**

**కూతురు ఆవేదనకు తక్షణ స్పందన**

**ఇండియన్ ఎంబసీ అధికారులతో ఆరా**

**మృతదేహాన్ని రప్పించేందుకు చర్యలు**

నెల్లూరు(చైతన్యరథం): నగరంలోని జనార్దన్‌రెడ్డి కాలనీకి చెందిన షేక్ షెహనాజ్ అనే మహిళ.. తన కుటుంబాన్ని పోషించుకోవా లనే లక్ష్యంతో కువైట్ వెళ్లారు. అయితే విధి వంచిం చి అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించారు. అప్పటివరకు తల్లి పంపే డబ్బుతో జీవనం సాగించిన కుమార్తె రిజ్వానాకు, ఒక్కసారిగా కొండంత కష్టం వచ్చి పడింది. కువైట్‌లో తమకు తెలిసిన వారెవరూ లేకపో వడంతో తల్లి భౌతికకాయాన్ని తిరిగి నెల్లూరుకు ఎలా తీసుకురావాలో తెలియక ఆ యువతి దిక్కుతోచని స్థితిలో కన్నీరు మున్నీరైంది.. కడసారి తన తల్లిని చూసుకునే అవకాశం కల్పించాలని, మృతదేహాన్ని స్వస్థలానికి రప్పించాలని కోరుతూ రిజ్వానా మంత్రి నారాయణ గారిని కలిసి వేడుకుంది. బాధితురాలి ఆవేదన విన్న మంత్రి వెంటనే చలించిపోయారు ...ఆపదలో ఉన్న పేద కుటుంబాన్ని ఆదుకోవా లనే ఉద్దేశంతో మంత్రి నారాయణ తక్షణమే రంగంలోకి దిగారు. కువైట్‌లోని ఇండియన్ ఎంబసీ అధికారులతో ఆయన స్వయంగా ఫోన్‌లో మాట్లాడారు. దౌత్యపరమైన అడ్డంకులను తొలగించి, షెహనాజ్ మృతదేహాన్ని వీలైనంత త్వరగా నెల్లూరుకు పంపేలా ఏర్పాట్లు చేయాలని కోరారు. మంత్రి చొరవతో మృతదేహాన్ని తీసుకువచ్చే ప్రక్రియ వేగవంతమైంది. ఒక నిరుపేద కుటుం బానికి అండగా నిలిచిన మంత్రికి షెహనాజ్ కుటుంబసభ్యులు కృతజ్ఞతలు చెబుతున్నారు.

# స్వార్థ ప్రయోజనాల కోసమే జగన యాత్ర

**టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు**

అమరావతి(చైతన్యరథం): తన స్వార్థ ప్రయోజనాల కోసమే జగన్ పాదయాత్ర చేస్తానంటున్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్య డు యనమల రామకృష్ణుడు ధ్వజమెత్తారు. అధికారం అనే కుర్చీ కోసమే అర్రులు చాస్తున్నారన్నారు. జగన్‌కు ఒక్కసారి కుర్చీ ఇచ్చి నందుకే రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారు. ఐదేళ్ల జగన్ పాలన రాష్ట్రాన్ని 20 ఏళ్లు వెనక్కి నెట్టింది. జగన్ పాలనలో అవినీతి, దోపిడీ, వ్యవస్థీకృత నేరాలు, శాంతిభద్రతల వైఫల్యంతో రాష్ట్రం నిండిపోయింది. జగన పాలనలో ప్రజలు ఇప్పటికే నానా కష్టాలు పడ్డారు. జగన్ అంటే అరాచకం, ధరల పెరుగుదల, సున్నా అభివృద్ధి, ఆర్థిక వ్యవస్థ సంక్షోభం వంటివే గుర్తొస్తాయి. నియంతృ త్వ, ఫ్యాక్షనిస్ట్ స్వభావం కలిగిన వ్యక్తి జగన్. జగన్ ప్రవర్తన హిట్లర్, తుగ్లక్, ముస్సోలిని తరహాలో ఉంటుంది. జగన్‌రెడ్డిని, వైసీపీని ప్రజలు ఎప్పటికీ నమ్మరని హితవుపలికారు.

# పర్యాటక గమ్యస్థానంగా లంబసింగి

**అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి**

**ఏపీటీడీసీ చైర్మన్ ఎం.నూకసాని బాలాజీ**



విశాఖపట్నం(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ ఎం.నూకసాని బాలాజీ ప్రముఖ పర్యాటక కేంద్రం లంబసింగిని సందర్శించారు. ఈ సందర్భంగా లంబసింగిలో ప్రస్తుతం అమలులో ఉన్న పర్యాటక అభివృద్ధి పనులను ఆయన సమగ్రంగా పరిశీలించారు. ప్రత్యేకంగా ఏపీటీడీసీ ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న కొత్త 15 రూముల ప్రాజెక్ట్ పురోగతిని పరిశీ లించారు. పనుల నాణ్యత, వేగం పట్ల అధికారులకు పలు సూచనలు చేశారు. రిసార్ట్‌కు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, తద్వారా పర్యా టకులకు మరింత మెరుగైన వసతులు, సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికీ పూర్తి కాకుండా ఉన్న మెయిన్ బ్లాక్ నిర్మాణ పనులను అత్యంత ప్రాధాన్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పర్యాటకులను ఆకర్షించేలా రిసార్ట్ పరిసర ప్రాంతాల్లో ల్యాండ్ స్కేప్ గార్డెనింగ్‌ను అభివృద్ధి చేయడంతో పాటు, గ్రీనరీ పెంపొందించే చర్యలు చేపట్టా లని సంబంధిత అధికారులను ఆదేశించారు. లంబసింగిని రాష్ట్రం లోనే ఒక ముఖ్యమైన పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీడీసీ డివిజనల్ మేనేజర్ జగదీష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.విజయభాస్కర్‌రెడ్డి, డిప్యూటీ ఇంజనీర్లు సత్యనారాయ ణ, సీతారాం, స్థానిక టూరిజం మేనేజర్ సూరెడ్డి అప్పలనాయుడు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



గంట్యాడ (చైతన్యరథం): ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని రావివలస గ్రామంలో చెంచులవాని చెరువు మీదుగా రామవరం వెళ్లే బీటీ రహదారి నిర్మాణానికి గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగేలా యువతకు ఉపాధి కల్పించేందుకు సీఎం చంద్రబాబు చర్యలు చేపట్టారన్నారు. సుమారు 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేలా పరిశ్రమలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు ఆధునిక పద్ధతుల్లో పంటలు సాగు చేసేందుకు రాయితీపై యాంత్రీకరణ పనిముట్లను అందజేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హైమావతి, తహసీల్దార్ నీలకంఠేశ్వరరెడ్డి, ఎంపీడీవో రమణమూర్తి, టీడీపీ మండలాధ్యక్షుడు కొండపల్లి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## సింహాచల క్షేత్రంలో వైభవంగా రథసప్తమి వేడుకలు

సకల జీవరాశికి ప్రాణాధారమైన సూర్య భగవానుడిని ఆరాధించే పవిత్ర పర్వదినం "రథసప్తమి"ని పురస్కరించుకుని, సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో జనవరి 25, 2026 (ఆదివారం) నాడు విశేష ఉత్సవాలు నిర్వహించడానికి దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేసింది. మాఘమాస శుద్ధ సప్తమి నాడు సూర్య భగవానుడు ఏడు గుర్రాల రథంపై తూర్పు దిక్కున ఉదయించి, లోకానికి వెలుగుని ప్రసాదిస్తాడని ప్రతీతి. ఈ పవిత్రమైన రోజున స్వామివారిని దర్శించుకోవడం వల్ల ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల విశ్వాసం. 25.01.2026 (ఆదివారం) ఉదయం 6:30 గంటలకు.. ఆలయంలోని ప్రధాన ప్రాకారంలో ఉన్న రాతి రథం వద్దకు ఉత్సవమూర్తులను వేంచేయింపజేస్తారు. అక్కడ స్వామివారికి విశేష అభిషేకం మరియు ఆరాధన శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. ఇదే రాతి రథంపై శ్రీ స్వామివారి నిత్యకళ్యాణం అత్యంత కన్నుల పండుగగా జరుగుతుంది. అనంతరం యథావిధిగా రాజభోగం సమర్పిస్తారు. సూర్యప్రభ వాహనంపై స్వామివారిని అధిష్ఠింపజేసి, గ్రామ తిరువీధి ఉత్సవం వైభవంగా నిర్వహిస్తారు.

## క్రీడలతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది



నందిగామ (చైతన్యరథం): విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ఏపీ ప్రభుత్వం విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. గురువారం నందిగామ పట్టణంలోని పల్లోటి గ్లోబల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నిర్వహించిన క్రీడా వార్షికోత్సవాలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. గెలుపు, ఓటములే ఉన్నత స్థాయిలో ఎదిగేందుకు పునాదిగా మారతాయని తెలిపారు. అతి తక్కువ కాలంలోనే నాణ్యమైన విద్యను అందిస్తూ మంచి పేరు సంపాదించిన పల్లోటి గ్లోబల్ స్కూల్ యాజమాన్యాన్ని ఎమ్మెల్యే అభినందించారు.

## అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఉంటాం



పాలకొండ (చైతన్యరథం): అగ్ని ప్రమాద బాధితులకు తాను అండగా ఉంటానని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పడాల భూదేవి వ్యాఖ్యానించారు. సీతంపేట మండలం సవర గోయిది గ్రామంలో విద్యుదాఘాతంతో సవర చంద్రమ్మకు చెందిన ఇల్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. చంద్రమ్మ కుమారుడు రవి వలస వెళ్లి ఇల్లు కట్టుకుందామని తీసుకువచ్చిన రూ.1,50,000 నగదు ధాన్యం, తిండి పంటలు, భూమి హక్కు పత్రాలు, అన్నీ రకాల బ్యాంక్ పాస్ పుస్తకాలు అగ్నిలో పూర్తిగా కాలిపోయ్యాయి. సుమారుగా 2 లక్షలు రూపాయల మేర ఆస్తి నష్టం జరిగి కట్టుబట్టలతో చంద్రమ్మ ఒక్కరే మిగిలారు. ప్రమాదస్థలిని గురువారం పడాల భూదేవి పరిశీలించి బాధితురాలికి ధైర్యం చెప్పారు. తాను అన్ని విధాలుగా అండగా ఉంటానని, బాధితురాలికి పక్కా ఇల్లు అందిస్తామని, పార్టీ పెద్దలతో, ప్రభుత్వంతో మాట్లాడి సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ కార్యదర్శి బిడ్డిక జయలక్ష్మి, ఏ.ఎం.సీ డైరెక్టర్ మూరు మోహనరావు, సవర కూర్మారావు, ఐటీడీపీ కో ఆర్డినేటర్ దిలీప్, విశ్వనాథం, సవర ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే పార్టీకి పునాది... వారి రక్షణే మన బాధ్యత

● నాయకులు నిత్యం ప్రజల్లో ఉండి వారి సమస్యలు పరిష్కరించాలి : మంత్రి గుమ్మిడి



పాచిపెంట (చైతన్యరథం): కార్యకర్తలే పార్టీకి పునాది... వారి రక్షణే మన బాధ్యత అని రాష్ట్ర గిరిజ సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వ్యాఖ్యానించారు. పాచిపెంట మండల తెలుగుదేశంపార్టీ సర్వసభ్య సమావేశం అధ్యక్షులు గూడెపు యుగంధర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సమక్షంలో సుమారు 100 మంది వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరారు. వారికి పార్టీ జెండాను కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... స్థానిక ఎన్నికల్లో కూటమి గెలుపే పరమావధిగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. గురువారం ఆమె పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని 29 పంచాయతీలోని నాయకులు, కార్యకర్తల కోసం ఆరా తీశారు. అనంతరం ఆయా పంచాయతీల్లో, గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిని అడిగి తెలుసుకున్నారు. పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని కోరారు. కార్యకర్తలే పార్టీకి పునాది అన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి నాయకులు కృషి చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 18 నెలల్లోనే చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. అంతర్గత విభేదాలు పక్కన పెట్టి పార్టీ సూచించిన అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఆముదాల పరమేశు, చొక్కాపు త్రినాథ, మరిపి సింహాచలం, కసినబోయిన వెంకటరమణ, అప్పికొండ రమాదేవి, రూప, కళావతి, డొంక అన్నపూర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి, సంస్కృతి, వినోదం... అరకు ఉత్సవానికి శ్రీకారం

విశాఖ ఉత్సవంలో భాగంగా అరకు ఉత్సవం కూడా అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. అరకు లోయలో జనవరి 30 నుండి ఫిబ్రవరి 1 వరకు గిరిజన సంస్కృతి సాంప్రదాయాలతో అట్టహాసంగా జరుగుతుందని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు. ఈ అరకు ఉత్సవాల్లో సైక్లింగ్ ట్రైల్స్, గిరిజన ఊరేగింపులు, జానపద ప్రదర్శనలు, నేచర్ వాక్స్, కాఫీ ఫెస్టివల్స్, ఎకో-టూరిజం మరియు అరకు పరిసర ప్రాంతాల్లో ప్రతిరోజూ సాంస్కృతిక వినోద కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అరకు ఉత్సవం ద్వారా 10 లక్షల మందికి పైగా సందర్శకులను ఆకర్షించడం జరుగుతుంది అని అన్నారు. పర్యాటక, హాస్పిటాలిటీ, రవాణా, మీవీజులు మరియు కళాకారుల రంగాల్లో భారీ ఆర్థిక కార్యకలాపాలను పెంపొందించడం జరుగుతుంది అని అన్నారు.

## రాజమహేంద్రవరం సిటీని క్రీడా హబ్ మార్చేందుకు కృషి

రాజమహేంద్రవరం సిటీ (చైతన్యరథం): నగరాన్ని క్రీడా హబ్ మార్చేందుకు నిరంతరం కృషి చేస్తున్న రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌ని జిల్లా క్రీడా అసోసియేషన్ ప్రతినిధులు తిలక్ రోడ్డులోని ఆయన కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. నగరంలో రూ.13,76,00,000 రూపాయలతో నిర్మించనున్న మల్టీ పర్పస్ స్టేడియం నిర్మాణానికి విశేషంగా కృషి చేసినందుకు వారంతా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌ని కలిసి అభినందనలు తెలిపారు. నగర టీడీపీ అధ్యక్షులు మజ్జి రాంబాబు, జాతీయ ఫుట్ బాల్ క్రీడాకారులు కేలం శ్రీనివాస్, జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సీరా గంగాధరరావు, సిటీ బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు, కోచ్ ఎల్ అనిల్, వ్యాయామ అధ్యాపకులు పిఎ కిషోర్బాబు, వివిధ అసోసియేషన్ల ప్రతినిధులు సీహెచ్ రమేష్, ఎస్ శంకర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే కూన



ఆమదాలవలస (చైతన్యరథం): ఆధునిక పశుపోషణ పద్ధతులు రైతుల ఆదాయాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. గురువారం వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఏటీఎమ) ఆధ్వర్యంలో పశుసంవర్ధక శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పశువుల పెంపకంలో శాస్త్రీయ విధానాలు పాటిస్తే తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందవచ్చన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అధికారులు, జిల్లా తెదేపా ప్రెసిడెంట్ రమేష్, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు జిల్లాలో మూడు ఆవులను చంపిన పెద్ద పులి



బుట్టాయగూడెం (చైతన్యరథం): ఏలూరు జిల్లాలో పెద్దపులి సంచారంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. బుట్టాయగూడెం మండలం పందిరిమామిడిగూడెం, కామవరం, గుబ్బల మంగమ్మ గుడికి వెళ్లే మార్గం, అంతర్వేదిగూడెం, నాగులగూడెం తదితర గ్రామాల పరిసరాల్లో పులి సంచరిస్తున్నట్లు గిరిజనులు గుర్తించారు. దీంతో రెండు రోజులుగా ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అంతర్వేదిగూడెం సమీపంలో ఉన్న పొలంలో గురువారం తెల్లవారు జామున పశువుల కొట్టంపై పెద్దపులి దాడి చేసినట్లు స్థానికులు తెలిపారు. ఈ దాడిలో కొవ్వాసి దూలయ్య, మల్లం కాంతమ్మలకు చెందిన మూడు ఆవులను పులి హతమార్చినట్లు చెప్పారు. ములగలంపల్లి అటవీ శాఖ సెక్షన్ అధికారి కె. రాంబాబు తన సిబ్బందితో సంఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# వైఎస్ జగన్ పాదయాత్ర కాదు... మోకాళ్ల యాత్ర చేసిన అధికారంలోకి రాలేడు

**● మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న వెల్లడి**



విజయవాడ (చైతన్యరథం): వైసీపీ అధినేత, పులివెందుల ఎమ్మెల్యే వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజల కోసం కాకుండా కేవలం అధికార కాంక్షతోనే జగన్ వ్యవహరిస్తున్నారు. "పాదయాత్ర కాదు, మోకాళ్ల యాత్ర చేసినా జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి రాలేడు" అంటూ మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న స్పష్టం చేశారు. వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి మరోసారి పాదయాత్ర చేస్తానంటూ ప్రకటించడంపై మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న గురువారం గురునానక్ కాలనీలోని ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా జగన్ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికలకు ఇంకా ఏడాదిన్నర సమయం ఉండగానే పాదయాత్ర చేస్తానని చెప్పడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. నియోజకవర్గ నేతలతో సమావేశాలకు కూడా జగన్?కు ఏడాదిన్నర సమయం కావాలంటూ ఎద్దేవా చేశారు. జగన్ చుట్టూ ఉన్న కోటరీ 'బటన్ నొక్కాడు' అనే ప్రచారానికే పరిమితమైందని, అలాంటి నాయకుడు మళ్లీ రాకూడదని ప్రజలు బలంగా కోరుకున్నారని చెప్పారు. అందుకే గత ఎన్నికల్లో కేవలం 11 సీట్లకే వైసీపీ పరిమితమైందని గుర్తు చేశారు.

**పద్మవ్యూహాన్ని చేదించడం నారా లోకేష్‌కు తెలుసు**

సంక్షేమ పథకాల విషయానికొస్తే, వైసీపీ పాలనలో 'అమ్మఒడి' పేరుతో ఇంట్లో ఒక పిల్లవాడికే డబ్బులు వేసిన పరిస్థితి ఉందని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకంతో సహాయం అందిస్తున్నారని చెప్పారు. 'సూపర్ సిక్స్'ను సూపర్ హిట్ చేసిన చంద్రబాబుకు ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారని పేర్కొన్నారు. పౌరాణిక ఉపమానంతో మాట్లాడుతూ, ఆనాటి భారతంలో అభిమన్యుడికి పద్మవ్యూహంలోకి వెళ్లడం మాత్రమే తెలుసునని, ఛేదించడం తెలియదని అన్నారు. అయితే నేటి అభిమన్యుడు నారా లోకేష్ పద్మవ్యూహాన్ని ఛేదించడమే కాకుండా తిరిగి బయటకు రావడం కూడా తెలుసనని వ్యాఖ్యానించారు. అందుకే ప్రస్తుతం అనేక మంది వైసీపీ నేతలు భయపడుతున్నారని చెప్పారు.

**దమ్ముంటే జగన్ చర్చకు రావాలి**

చంద్రబాబు నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసి ప్రజలకు విశేష సేవలు అందించారని, ఆయన తర్వాత ప్రజలు నారా లోకేష్‌కే పట్టం కడతారని ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు పడి లేచిన కెరటంలా ఎన్నిసార్లు ఓడినా తిరిగి ప్రజాక్షేత్రంలో గెలిచారని అన్నారు. జగన్ కూడా ఇప్పుడు పగటి కలలు కంటూ అడ్డదారుల్లో అధికార ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో అరాచకాలు జరిగాయన్న ఆరోపణలపై దమ్ముంటే చర్చకు రావాలని జగన్‌కు సవాల్ విసిరారు. గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన దారుణాలను తాము చూపిస్తామని, కూటమి ప్రభుత్వంలో అలాంటి ఘటనలు ఎక్కడ జరిగాయో నిరూపించాలన్నారు. రోడ్లపైకి వచ్చి దాడులు చేస్తే అరెస్టులు చేయడం తప్పా? అని ప్రశ్నించారు. ఉచ్చనీచాలు మరిచి మాట్లాడిన వారిపై కేసులు పెట్టడం అరాచకమా? అంటూ జగన్‌ను నిలదీశారు.

**బ్లూ మీడియాపై బుద్ధా వెంకన్న మండిపాటు**

చంద్రబాబు తన తండ్రి సమకాలికుడని జగన్ చేసిన వ్యాఖ్యను స్వాగతిస్తున్నామని చెప్పారు. ఇదే సంస్కారం ముందే ఉంటే జగన్మోహన్ రెడ్డికి ఇంత ఘోర ఓటమి వచ్చేది కాదన్నారు. జగన్ పాలనలో కొడాలి నాని, ద్వారంపూడి వంటి వారు చంద్రబాబుపై నోరు పారేసుకున్నప్పుడు జగన్ మౌనంగా ఉండి ప్రోత్సహించారని ఆరోపించారు. దేవతలాంటిది భువనేశ్వరమ్మపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రోజే ప్రజలు టీడీపీకి ఓటేయాలని నిర్ణయించుకున్నారని పేర్కొన్నారు. బ్లూ మీడియాపై కూడా బుద్ధా వెంకన్న తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ భూములు అన్యాయంగా ఇచ్చారంటూ అబద్ధ ప్రచారాలు చేసిన బ్లూ మీడియా పత్రిక, వైసీపీ సర్పంచ్ నుంచి సీఎం వరకూ జరిగిన అక్రమాలపై ఒక్క వార్తైనా రాశారా? అని ప్రశ్నించారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించాల్సిన జగన్ మీడియా సమావేశాలకే పరిమితమయ్యారని విమర్శించారు. సీఎం, డిప్యూటీ సీఎం, స్పీకర్ పిలిచినా అసెంబ్లీకి రాకపోవడమేనా వైసీపీ ప్రజాప్రతినిధుల ధోరణి అని నిలదీశారు.

తెలుగుదేశం పార్టీ కోట్లాది మంది అభిమానులు ఉన్న పార్టీ అని, చంద్రబాబును అన్యాయంగా జైలులో పెట్టినప్పుడు కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా రోడ్లపైకి వచ్చారని గుర్తు చేశారు. జైలు నుంచి విడుదలై రాజమండ్రి నుంచి విజయవాడకు రావడానికి 36 గంటలు పట్టిందంటే అది చంద్రబాబు స్థాయి ప్రజాభిమానానికి నిదర్శనమన్నారు. చివరగా, చంద్రబాబును అంతం చేస్తామన్నవారు చాలామంది ఇప్పుడు రాజకీయంగా అంతమయ్యారని, ఇప్పటికీ చంద్రబాబు ప్రజల కోసం పనిచేస్తూనే ఉన్నారని అన్నారు. కలియుగ అభిమన్యుడైన నారా లోకేష్ ఏ పద్మవ్యూహాన్నైనా ఛేదించి నిలబడతాడని ధీమా వ్యక్తం చేశారు. జగన్ ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని, లేదంటే రానున్న ఎన్నికల్లో వైసీపీ ఒక్క సీటుకే పరిమితమవడం ఖాయమని బుద్ధా వెంకన్న హెచ్చరించారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర నాయకులు మాదిగాని గురునాథం పాల్గొన్నారు.

# అమరావతి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వద్ద ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



అమరావతి (చైతన్యరథం): అమరావతిలోని ఎస్.ఆర్.యం విశ్వవిద్యాలయం వేదికగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్.ఆర్.యం తెలుగు యువత ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమానికి గన్నవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ విద్యార్థులు, తెలుగు యువత నాయకులు యార్లగడ్డ వెంకట్రావుకు ఘన స్వాగతం పలికారు. భారీ బైక్, కార్ల ర్యాలీ, మేళతాళాలు, బాణాసంచా పేలుళ్ల నడుమ ఆయనను వేదిక వద్దకు తీసుకువచ్చారు. అనంతరం యార్లగడ్డ వెంకట్రావు కేక్ కట్ చేసి మంత్రి నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడారు. 'యువగళం' పాదయాత్రకు ముందు, ఆ తరువాత నారా లోకేష్ నాయకత్వ శైలిలో పూర్తి స్థాయి మార్పు వచ్చిందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ప్రస్తుతం ఐటీ మంత్రిగా గూగుల్ డేటా సెంటర్ వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను రాష్ట్రానికి తీసుకురావడంలో ఆయన చూపిన చొరవను ప్రత్యేకంగా అభినందించారు. గత ప్రభుత్వ హయాంలో ఐటీ రంగం ఆశించిన స్థాయిలో పురోగతి సాధించలేదని, కనీసం కాల్ సెంటర్లను కూడా రాష్ట్రానికి తీసుకురాలేని పరిస్థితి నెలకొందని విమర్శించారు. నారా లోకేష్ పనితీరుతో జగన్ ఏమాత్రం పోటీ పడలేరని విమర్శించారు. నారా లోకేష్ మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని, రాష్ట్ర ప్రగతిలో మరింత కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తనయుడు బోండా సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన చింతమనేని



దెందులూరు (చైతన్యరథం): "తూర్పువీధి గంగానమ్మ జాతర మహోత్సవాల్లో భాగంగా ఏలూరు తూర్పు వీధిలోని జాతర కమిటీ కన్వీనర్ వంకినేని భాను ప్రకాష్ ఇంటి వద్ద తూర్పువీధి శ్రీ గంగానమ్మ, శ్రీ ఆది మహాలక్ష్మమ్మ, శ్రీ వినుకొండ అంకమ్మ, శ్రీ పోతురాజు బాబుల ఘటాలకు జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సతి సమేతంగా పాల్గొని అమ్మవారి ఘటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ... శతాబ్ద కాలం పైగా ఏలూరు ప్రజల ఇలవేల్పుగా పూజలు అందుకుంటున్న ఏలూరు తూర్పువీధి గంగానమ్మ జాతరను అత్యంత వైభవోపేతంగా జాతర కమిటీ వారు నిర్వహించడం ఎంతో అభినందనీయమని, అమ్మవార్ల కరుణ కటాక్షాలు దెందులూరు నియోజకవర్గ మరియు ఏలూరు నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని అమ్మవారిని కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈనెల 25వ తేదీన జరగనున్న మహాకుంభం కార్యక్రమంలో, అదేవిధంగా 26వ తేదీన చిత్ర విచిత్ర వేష ధారణలతో భారీ భక్త జన సందోహంతో జరగనున్న కొర్ల బండి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొనడానికి ఇతర ప్రాంతాల నుంచి కూడా భారీ సంఖ్యలో భక్తులు తరలిరానున్న నేపథ్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాతర కమిటీ కన్వీనర్లు, వాలంటీర్లు సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు.

# భూసేవ-భూధార్ దేశానికే ఆదర్శం వైసీపీ భూదాహం ప్రజలే శిక్షించారు

**●రెవెన్యూ వ్యవస్థను ధ్వంసం చేసిన వైసీపీకి రాజకీయ పతనం తప్పలేదని దేవినేని ఉమామహేశ్వరరావు మండిపాటు**



విజయవాడ (చైతన్యరథం): దేశంలోనే తొలిసారిగా భూసేవ-భూధార్ కార్యక్రమాన్ని 2018లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జగ్గయ్యపేట మండలం తక్కెళ్ళపాడులో ప్రారంభించారని, అది భూ పరిపాలనలో సంస్కరణలకు నాంది పలికిన చారిత్రాత్మక అడుగని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు పేర్కొన్నారు. గొల్లపూడిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వైసీపీ చేసినది భూయజ్ఞం కాదని, రైతుల భూములను స్వాహా చేసిన దోపిడీ పాలనని తీవ్రంగా విమర్శించారు. బ్రిటీష్ పాలకులు కూడా చేయలేని విధంగా భూములపై ప్రయోగాలు చేసి రైతులను అస్తవ్యస్తం చేసిన ఘనత వైసీపీదేనన్నారు. పట్టాదారు పాస్‌బుక్స్‌పై రాజముద్ర ఉండాలి తప్ప నేతల ఫోటోలు అవసరం లేదని, ఇది ప్రజల ఉద్ధరణేనా అని ఆయన ప్రశ్నించారు. భూ రికార్డులు, ఈ-కేవైసీ వివరాలను సమగ్రంగా పరిశీలించిన తర్వాతే కూటమి ప్రభుత్వం పాస్‌బుక్స్ పంపిణీ చేసిందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న రెవెన్యూ సమస్యలకు ముమ్మాటికీ వైసీపీ పాలనే కారణమని దేవినేని ఆరోపించారు. వైసీపీ భూదాహానికి ఒంటిమిట్ట మండలానికి చెందిన సుబ్బారావు కుటుంబం ఆత్మహత్య చేసుకున్న ఘటన వాస్తవం కాదా అని నిలదీశారు. పేదల భూములను కొట్టేసేందుకు తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చివరకు వైసీపీకి ఉరితాడై, ఆ పార్టీని కేవలం 11 సీట్లకే పరిమితం చేసిందని అన్నారు. భోగాపురం విషయంలో కూడా వైసీపీ క్రెడిట్ చోరీకి పాల్పడి భంగపడ్డదని ఎద్దేవా చేశారు. ఆధార్ కార్డు నెంబరు తొమ్మిది పన్నెండు అంకెలు, ఫోన్ నెంబరు పది తొమ్మిది అంకెల గందరగోళం సృష్టించగలిగింది వైసీపీ ప్రభుత్వమేనని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. మళ్లీ భూములు కొట్టేయాలనే ఉద్దేశంతోనే పాదయాత్రలంటూ మాట్లాడుతున్నారని, మరో మూడేళ్లు బెంగళూరు ప్యాలెస్‌లోనే నిద్రపోవాల్సిందేనని దేవినేని ఉమామహేశ్వరరావు ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## మంత్రి నారా లోకేష్ ఆలోచనలతో ప్రభుత్వ పాఠశాలల్లో నూతన విద్యా వ్యవస్థకు శ్రీకారం : మాజీ ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్

ఉయ్యూరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన విద్యావ్యవస్థ పునరుద్ధరణలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థి, విద్యార్థునులకు స్ఫూర్తి గైడ్స్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉయ్యూరు జెడ్పిహెచ్ స్కూల్లో విద్యార్థులకు గైడ్స్ పంపిణీ చేశారు రాజేంద్రప్రసాద్. విద్య వ్యవస్థ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ నూతన టెక్నాలజీని విద్యకు జోడిస్తూ నేటి బాలలనే - రేపటి పౌరులుగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో పనిచేస్తున్నారని, కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యావ్యవస్థను ప్రత్యేకంగా తీర్చి దిద్దుతున్నామని, అలాగే బాలలందరూ చదువుకొని ఉన్నత స్థితికి రావాలని కోరుకుంటున్నట్లు రాజేంద్రప్రసాద్ అన్నారు.

## రాజకీయాలకు అతీతంగా శివశక్తి సేవలు

**◆ ముస్లిం మైనార్టీ విద్యార్థినిలకు ఉపకారవేతనాలు పంపిణీ చేసిన ఛీఫ్ విప్ జీవీ, ఎమ్మెల్యే నజీర్**



వినుకొండ (చైతన్యరథం): రాజకీయాలకతీతంగా తాము శివశక్తి ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు తెలిపారు. యువ నేత,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన సందర్భంగా శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం వినుకొండ పట్టణంలోని షాదీ ఖానాలో ముస్లిం పేద విద్యార్థినిలకు స్కాలర్షిప్ ల పంపిణీ కార్యక్రమం చేపట్టగా ముఖ్యఅతిథిగా చీఫ్ విప్ జీవి, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ పాల్గొని స్కాలర్షిప్లు అందజేశారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ జీవి ఆంజనేయులు మాట్లాడుతూ శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ 1998లో పేద విద్యార్థులకు స్కాలర్షిప్లు పంపిణీ తోనే ప్రారంభించడం జరిగిందన్నారు. 26 ఏళ్లగా ఫౌండేషన్ నుండి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. ముస్లిం విద్యార్థినీలకు ఫౌండేషన్ నుండి స్కాలర్షిప్పు అందజేయడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. శివశక్తి ఫౌండేషన్ ఉపకార వేతనాలు అందుకున్న ఎంతోమంది విద్యార్థులు నేడు డాక్టర్లు, ఇంజనీర్లు, అనేక ఉద్యోగాల్లో స్థిరపడి ఉన్నారని వివరించారు. మీరందరూ విద్యలో ఉన్నత ప్రతిభను కనబరిచి ఉన్నత స్థాయిలో స్థిరపడి పేదలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. వినుకొండ ముస్లిం సోదరులు రాజకీయాల్లో తనకెంతో సహాయ సహకారాలు అందించారని వారి రుణపడి ఉన్నానని తెలిపారు. వినుకొండ పట్టణానికి శాశ్వత త్రాగునీటి పథకం చేపడతానని, 210 కోట్లు నిధులు తీసుకురావడం జరిగిందన్నారు. శివశక్తి ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న స్కాలర్షిప్ లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నజీర్ అహ్మద్ మాట్లాడుతూ 26 ఏళ్లగా శివశక్తి ఫౌండేషన్ ద్వారా జీవీ ఆంజనేయులు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఈ ప్రాంత ప్రజలు మరువలేరన్నారు. ముస్లిం విద్యార్థినీలకు ఫౌండేషన్ నుండి స్కాలర్షిప్పు అందించడం అభినందనీయమన్నారు. నారా లోకేష్ బాబు జన్మదిన సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## యానమదల వెంకయ్యారావు మృతి పార్టీకి తీరని లోటు : ఎమ్మెల్యే యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా, నాయకుడిగా చివరి శ్వాస వరకు అంకితభావంతో పనిచేసిన యానమదల వెంకయ్యారావు మరణం పార్టీకి తీరని లోటని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. బాపులపాడు మండలం మల్లవల్లి గ్రామంలో గురువారం ఉదయం నిర్వహించిన వెంకయ్యారావు సంస్మరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ, పదవుల కోసం కాకుండా పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేసిన వెంకయ్యారావు వంటి నాయకులు ఉండటం గర్వకారణమని, మల్లవల్లి గ్రామ అభివృద్ధిలో ఆయన చెరగని ముద్ర వేశారని కొనియాడారు. నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసిన ఆయన ఆకస్మిక మరణం బాధాకరమని, వారి కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి బలవర్ధనరావుతో పాటు వేగిరెడ్డి పాపారావు, దయాల రాజేశ్వరరావు, కాపా శ్రీనివాసరావు, నూతక్కి వేణు, ఆళ్ల గోపాలకృష్ణ, వేములపల్లి శ్రీనివాసరావు, వీరమాచినేని సత్య ప్రసాద్, ముల్పూరి సాయికళ్యాణి తదితర నేతలు పాల్గొని నివాళు లర్పించారు. ఈ పర్యటనలో పుట్టా సురేష్, గుండపనేని ఉమప్రసాద్, చింతల వెంకటశివ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

**బాపులపాడు మండలంలో ఎమ్మెల్యే యార్లగడ్డ విస్తృత పర్యటన.. కార్యకర్తల కుటుంబాలకు పరామర్శ**

అనంతరం బాపులపాడు మండలంలో పలువురు కార్యకర్తల నివాసాలకు వెళ్లిన యార్లగడ్డ, బాధిత కుటుంబాలను పరామర్శించారు. మల్లవల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు వేముల వేణు తల్లి వేముల రంగమ్మ ఇటీవల మరణించగా, వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే వీరవల్లి గ్రామ మాజీ సర్పంచ్ కృష్ణ ప్రసాద్ మాతృమూర్తి సీతా లక్ష్మి మృతి చెందడంతో వారి నివాసానికి చేరుకుని నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. రంగన్నగూడెం గ్రామంలో యెనిగల్ల శేఖర్ అమ్మమ్మ ఆలపాటి పుష్పావతి మరణవార్త తెలుసుకున్న ఎమ్మెల్యే, ఆమె చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అదే గ్రామానికి చెందిన ఎంపీటీసీ పుసులూరి లక్ష్మీ నారాయణ సోదరుడు కోటేశ్వరరావు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసి, ఆయన ఇంటికి వెళ్లి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

## చిలకలూరిపేటలో జాతీయస్థాయి ఎడ్ల బలప్రదర్శన

**● ముఖ్య అతిథులుగా పాల్గొన్న కలెక్టర్ కృతికా శుక్లా, ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి, జిల్లా ఎస్పీ కృష్ణారావు**



చిలకలూరిపేట (చైతన్యరథం): సబ్ జూనియర్స్ విభాగంలో గెలుపొందిన విజేతలకు పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి, పల్నాడు జిల్లా ఎస్పీ కృష్ణారావులు మాజీమంత్రి ప్రత్తిపాటితో కలిసి సంయుక్తంగా నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. బహుమతులు అందించిన అనంతరం ఎమ్మెల్యే ప్రత్తిపాటి.. ప్రత్తిపాటి ఫౌండేషన్ నిర్వాహకులు, ఎడ్ల పందేల నిర్వాహకులు ముగ్గురు ఉన్నతాధికారులను ఘనంగా సన్మానించారు. శాలువాలతో సత్కరించి మొమెంటోలు అందజేశారు. మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు నేతృత్వంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి ఎడ్ల బలప్రదర్శనలో భాగంగా 5వ రోజు జరుగుతున్న పోటీలకు వారు ప్రత్యేక అతిథులుగా విచ్చేశారు.

**9 మంది విజేతలకు బహుమతులు**

మొదటి బహుమతి విజేత గరికపాటి లక్ష్మయ్య చౌదరి (పెదగొట్టిపాడు, ప్రత్తిపాడు మండలం), రెండో బహుమతి అత్తోట శిరీష చౌదరి-శివకృష్ణ చౌదరి (వేటపాలెం, చుండూరు మండలం, బాపట్ల జిల్లా), సంపటి వీరబ్రహ్మంనాయుడు (ఉయ్యందన, క్రోసూరు మండలం, పల్నాడుజిల్లా) మూడో బహుమతి విజేత కొణిగల గాయత్రి (పొట్లపాడు, కురిచేడు మండలం, ప్రకాశం జిల్లా) వారితో పాటు. మరో 6 జతల ఎడ్ల యజమానులకు బహుమతుల్ని ప్రదానం చేశారు. బహుమతులు అందించిన అనంతరం ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి, ఎస్పీ కృష్ణారావులు ఎడ్లను పట్టుకొని ఫోటోలు దిగారు. పోలీస్ వారి సహాయ సహకారాలు, నిబద్ధత... క్రమశిక్షణ కలిగిన విధినిర్వహణ వల్లే గత 5 రోజులుగా భారీస్థాయిలోజరుగుతున్న ఎడ్ల బలప్రదర్శన పోటీలు విజయవంతం అయ్యాయని, వారికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని నిర్వాహకులు తెలియచేశారు.

## కొండపల్లి- విజయవాడ రైల్వే ట్రాక్ వెంబడి మురుగు సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టండి

**●దక్షిణ మధ్య రైల్వే జీఎంను కలిసి విజ్ఞప్తి చేసిన విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్**



విజయవాడ (చైతన్యరథం): కొండపల్లి రైల్వే స్టేషన్ నుంచి విజయవాడలోని కృష్ణ మిల్క్ యూనియన్ వరకు రైల్వే ట్రాక్ వెంబడి మురుగునీరు, వర్షపు నీరు పేరుకుపోయే సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ కోరారు. ఈ మేరకు సికింద్రాబాద్ రైల్ నిలయంలో గురువారం ఎంపీ కేశినేని శివనాథ్, బిజెపి మైలవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నూతలపాటి బాల కోటేశ్వరరావు, ఇతర నాయకులు అధికారులతో రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవను కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ కొండపల్లి-విజయవాడ మధ్య కీలకమైన రైల్వే కారిడార్ వెంబడి శాస్త్రీయ డ్రైనేజీ వ్యవస్థ, క్రాస్ డ్రైనేజీ నిర్మాణాలు, ఛానెల్ కనెక్టివిటీ లేకపోవడం వల్ల వర్షాకాలంలోనే కాకుండా స్వల్ప వర్షపాతం సమయంలో కూడా నీరు నిలిచిపోతుందని తెలిపారు. దీని కారణంగా కొన్ని ప్రాంతాల్లో గట్టు కోతకు గురవడం, ట్రాక్ బలహీనపడటం, భద్రతా కారణాలతో రైళ్ల వేగం తగ్గించడం వల్ల కార్యాచరణ జాప్యాలు జరుగుతున్నాయని వివరించారు. అంతేకాకుండా ట్రాక్‌కు సమీపంలోని నివాసితులు, పరిశ్రమలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నాయని పేర్కొన్నారు. కొండపల్లి పారిశ్రామిక ప్రాంతం నుంచి సరుకు రవాణా అధికంగా ఉండటం, ఈ లైన్ వ్యూహాత్మకంగా ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉండటాన్ని దృష్టిలో ఉంచుకుని, సమగ్ర నీటి నిర్వహణ వ్యవస్థను ప్రాధాన్యతపై చేపట్టాలని ఎంపీ కేశినేని శివనాథ్ విజ్ఞప్తి చేశారు. ఇందుకు సంబంధించి మొత్తం విస్తరణపై సాంకేతిక అంచనా నిర్వహించి, డ్రైనేజీ ఛానెల్‌లు, కల్వర్టులు, లింక్ట్ అవుట్?ఫ్లో వ్యవస్థలతో కూడిన నెట్‌వర్క్‌ను రూపొందించి అమలు చేయాలని కోరారు. అవసరమైతే స్థానిక మున్సిపల్, నీటిపారుదల శాఖలతో సమన్వయం చేసుకుని తగిన బడ్జెట్ కేటాయింపులు చేయాలని సూచించారు. అలాగే విజయవాడ రైల్వే స్టేషన్‌పై పెరుగుతున్న ప్రయాణికుల రద్దీని తగ్గించేందుకు శాటిలైట్ రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఎంపీ కేశినేని శివనాథ్ ప్రస్తావించారు. బల్క్ లైన్ల సమీప ప్రాంతాల్లో విస్తారమైన ఓపెన్ ల్యాండ్ అందుబాటులో ఉండటం, ప్రధాన రహదారులు, ఎయిర్‌పోర్ట్‌కు అనుసంధానం ఉండటం, భవిష్యత్తులో అమరావతి కొత్త రైల్వే లైన్‌కు దగ్గరగా ఉండటం వంటి అంశాలను వివరించారు. ఈ ప్రాంతంలో హాల్ట్ లేదా ఉపగ్రహ రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తే అమరావతి, ఔటర్ రింగ్ రోడ్ల వంటి మౌలిక సదుపాయాలకు మెరుగైన కనెక్టివిటీ లభిస్తుందని, అలాగే విజయవాడ ప్రధాన రైల్వే స్టేషన్?పై ప్రయాణికుల రద్దీ తగ్గుతుందని తెలిపారు. ఈ ప్రతిపాదనలపై డీపీఆర్‌తో పాటు సాధ్యాసాధ్యాల నివేదిక సిద్ధం చేసి, సంబంధిత విభాగాలతో సంయుక్త తనిఖీ చేపట్టి, ప్రజా సౌలభ్యం, లాజిస్టిక్స్ రవాణాను దృష్టిలో ఉంచుకుని తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీ కోరగా జనరల్ మేనేజర్ సానుకూలంగా స్పందించారు.

## ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలపై వైసీపీ దుష్ప్రచారం దారుణం



విజయవాడ (చైతన్యరథం): ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు సంబంధించిన రాయితీ బకాయిలు, ప్రోత్సాహకాల విషయంలో వైసీపీ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలను టీడీపీ నాయకుడు మాదిగాని గురునాథం తీవ్రంగా ఖండించారు. విజయవాడ గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. 2022-23 సంవత్సరంలో వైసీపీ ప్రభుత్వ హయాంలోనే సుమారు రూ.800 కోట్ల బకాయిలు ఉన్నాయని, వాటిని ప్రస్తుత ఎన్డీయే కూటమి ప్రభుత్వంపై మోపుతూ వైసీపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం 2024-25 సంవత్సరానికి సంబంధించి రూ.209.69 కోట్ల రాయితీలను మంజూరు చేసిందని తెలిపారు. ఇందులో 6,675 మంది ఎస్సీ పారిశ్రామికవేత్తలు, 1,159 మంది ఎస్టీ పారిశ్రామికవేత్తలు లబ్ధి పొందారని చెప్పారు. అదేవిధంగా 2025-26 సంవత్సరానికి రూ.269.90కోట్ల రాయితీలను మంజూరు చేయడంతో మొత్తం 11,125 మంది ఎస్సీ,ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ప్రయోజనం చేకూరిందని వివరించారు. తాజాగా రూ.60.21 కోట్లను విడుదల చేయగా, ఇందులో 3,123 మంది ఎస్సీ, 423 మంది ఎస్టీ పారిశ్రామికవేత్తలు లబ్ధి పొందుతున్నారని స్పష్టం చేశారు. కొంతమంది వైసీపీ నాయకులు బ్లూ మీడియా ద్వారా కేవలం తెలుగుదేశం పార్టీ హయాంలోనే ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు రాయితీలు ఇవ్వడం లేదని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మాదిగాని గురునాథం విమర్శించారు.

# సామర్లకోట కుమార రామ భీమేశ్వరస్వామి ఆలయంలో నారా భువనేశ్వరి పూజలు



పంచారామ క్షేత్రంలో ఒకటైన కాకినాడ జిల్లా సామర్లకోట కుమార రామ భీమేశ్వరస్వామివారి దివ్య సన్నిధానానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి అయిన నారా భువనేశ్వరి గురువారం సాయంత్రం ఐదుగంటల సమయంలో చేరుకున్నారు. క్షేత్రానికి చేరుకున్న నారా భువనేశ్వరికి దేవస్థానం అధికారులు వేదపండితులు స్వాగతం పలికారు. ఏపీలో ఉన్న పంచారామ క్షేత్రాల్లో ఒకటైన కుమార రామ భీమేశ్వర స్వామివారి క్షేత్రం ముక్తికి మార్గమైన దివ్య క్షేత్రంగా విరాజిల్లుతూ ఉంటుంది. కాకినాడ సమీపాన సామర్లకోటలో ఒకవైపు స్వామివారి పుష్కరిణి మరోవైపు స్వామివారి లింగ స్వరూపం ఆనాటి కట్టడాలతో దివ్యక్షేత్రం విరాజిల్లుతూ ఉంటుంది. ఆమాసం ఈమాసం అని తేడాలేకుండా ప్రతిరోజు భక్తులతో దివ్యక్షేత్రం కలకలాడుతూ కనిపిస్తుంది. అటువంటి పరమపావన కుమారరామ దివ్యక్షేత్రానికి సీఎం నారాచంద్రబాబునాయుడు సతీమణి నారాభువనేశ్వరి చేరుకున్నారు. ఈ సందర్భంగా ముందుగా దేవతలు ప్రతిష్టించిన పుష్కరిణి ప్రాంతంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహాదేవుడికి కొబ్బరికాయని స్వయంగా ఆలయం బయట కొట్టి భక్తి ప్రపత్తులను ఆమె చాటుకున్నారు. అనంతరం రెండవ అంతస్తులు దర్శనమిస్తున్న కుమార రామ భీమేశ్వర మహాదేవుని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఇక్కడ లింగాకారాన్ని ఎవరు ప్రతిష్టించారు..? ఈ క్షేత్రానికి ఉన్న చరిత్ర ఏంటి..? ఉపాలయంలో ఉన్న స్వయంభు అమ్మవారి మహిమాన్వితం ఏంటి ..? అనే విషయాన్ని అర్చకులు సీఎం సతీమణికి వివరించారు.

అనంతరం సంధ్యా సమయంలో జరిగే ప్రత్యేక పూజా కార్యక్రమం నారా కుటుంబ సభ్యుల పేరుపై అర్చన చేశారు వేద పండితులు. మహాదేవునికి విశేష భరితమైన అభిషేకం నిర్వహించి మంగళహారతులు సమర్పించారు. అదేవిధంగా ఊపాలయంలో స్వయంభుగా వెలసిన శ్రీ అమ్మవారికి సైతం కుంకుమ పూజలు నిర్వహించి మంగళహారతులు సమర్పించారు. అనంతరం దేవస్థానం అధికారులు మర్యాదపూర్వకంగా సీఎం సతీమణి నారా భువనేశ్వరికి స్వామివారి ఫోటోను ప్రసాదాన్ని మర్యాదపూర్వకంగా అందజేశారు.

ఈ సందర్భంగా స్వామివారి ఆలయం ఈ ప్రాంతం ఈ వాతావరణం ఆధ్యాత్మికంగా, ఆహ్లాదంగా కట్టి పడేసాయని భువనేశ్వరి పేర్కొన్నారు.

# గుడివాడలో ఆహ్లాదకర వాతావరణంలో జాతీయ క్రీడలు

**●జాతీయ బాలికల కబడ్డీ పోటీల్లో పాల్గొన్న.... ఎమ్మెల్యేలు నాయకర్, కామినేని, జూలకంటి, వెనిగండ్ల రాము**



గుడివాడ (చైతన్యరథం): అరాచకాలు గుర్తుకొచ్చే గుడివాడలో చక్కటి ఆహ్లాదకర వాతావరణంలో జాతీయ పోటీలు జరుగుతుండడం... మారిన పరిణామాలకు నిదర్శనమని ఎమ్మెల్యేలు బొమ్మిడి నాయకర్,జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. గుడివాడలో సంక్రాంతి శోభ కొనసాగుతుందన్నారు. గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో జరుగుతున్న 69వ నేషనల్ స్కూల్ గేమ్స్ బాలికల - 14 కబడ్డీ పోటీలు తుది దశకు చేరుకున్నాయి. గురువారం రాత్రి జరిగిన సెమీఫైనల్ పోటీలను నర్సాపురం, మాచర్ల,కైకలూరు, గుడివాడ ఎమ్మెల్యేలు.... బొమ్మిడి నాయకర్, జూలకంటి బ్రహ్మానందరెడ్డి, డాక్టర్ కామినేని శ్రీనివాస్, వెనిగండ్ల రాము తిలకించారు. హర్యానా - తమిళనాడు ,మహారాష్ట్ర - హిమాచల్ జట్ల మధ్య జరిగిన సెమీఫైనల్ మ్యాచ్లను ఎమ్మెల్యేలు వీక్షించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్న ఎమ్మెల్యేలు, వారిని అభినందించారు. ఉత్తమ ప్రతిభ చూపుతున్న క్రీడాకారులను చప్పట్లు కొడుతూ, ఎమ్మెల్యేలు ప్రోత్సహించారు. సమీఫైనల్ మ్యాచులను వేలాది మంది ప్రేక్షకులు తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు నాయకర్, బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ... అరాచకాలు గుర్తుకు వచ్చే గుడివాడలో, 27 రాష్ట్రాల క్రీడాకారులతో పెద్ద ఎత్తున జాతీయ పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు అందరికి చక్కటి ఆతిథ్యం ఇవ్వడమే కాకుండా, ఆహ్లాదకర వేదికలో పోటీలు జరిగేలా ఏర్పాట్లు చేసిన ఎమ్మెల్యే రాము, నిర్వాహకులను అభినందిస్తున్నానన్నారు. కూటమిపాలనలో గుడివాడలో ఇంత మంచి మార్పు వచ్చినందుకు ఆయన హర్షం వ్యక్తం చేశారు. గుడివాడలో సంక్రాంతి శోభ కొనసాగుతున్నట్లుగా సందడి వాతావరణం లో పోటీలు జరుగుతున్నాయన్నారు. రానున్న రోజుల్లో గుడివాడలో మరిన్ని జాతీయ పోటీలు నిర్వహించాలని ఎమ్మెల్యే నాయకర్ ఆకాంక్షించారు. ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ.... సందడి వాతావరణంలో జరుగుతున్న పోటీలలో పాల్గొనడం సంతోషకరమన్నారు.భావి భారత క్రీడాకారులు ఉత్తమ ప్రదర్శన చేశారని, భవిష్యత్తులో వారు జాతీయ జట్లకు ప్రాతినిధ్యం వహించి రాణించాలని ఆయన ఆకాంక్షించారు.

# మంత్రి నారాయణ మానవత్వం... కువైట్‌లో గుండెపోటుతో నెల్లూరు వాసి మృతి

**● కువైట్‌లోని ఇండియన్ ఎంబసీ అధికారులతో ఫోన్లో మాట్లాడి... సమస్యకు పరిష్కారం**



నెల్లూరు (చైతన్యరథం): కువైట్‌లో విషాద ఘటన చోటుచేసుకుంది. నెల్లూరు సిటీ నియోజకవర్గం జనార్ధన రెడ్డి కాలనీ నుంచి ఉపాధి కోసం కువైట్ వెళ్లిన షేక్ షహనాజ్ అక్కడ గుండెపోటుతో మరణించింది. దిక్కుతోచని షహనాజ్ కూతురు రిజ్వానా సహాయం కోసం మంత్రి నారాయణను ఆశ్రయించింది. తక్షణం స్పందించిన మంత్రి... షహనాజ్ మృతదేహాన్ని రప్పించేందుకు కృషి చేసి మానవత్వం చాటుకొన్నారు. నగరంలోని జనార్ధన్ రెడ్డి కాలనీకి చెందిన షేక్ షెహనాజ్ అనే మహిళ తన కుటుంబాన్ని పోషించుకోవటం కోసం కువైట్ వెళ్ళింది. అయితే విధి వంచించింది. అక్కడ ఆమె అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించారు. అప్పటి వరకు తల్లి పంపే డబ్బుతో జీవనం సాగించిన కుమార్తె రిజ్వానాకు ఒక్కసారిగా కొండంత కష్టం వచ్చి పడింది. కువైట్‌లో తమకు తెలిసిన వారెవరూ లేకపోవడంతో తల్లి భౌతికకాయాన్ని నెల్లూరుకు ఎలా తీసుకురావాలో తెలియక ఆ యువతి దిక్కుతోచని స్థితిలో కన్నీరుమున్నీరైంది. కడసారి తన తల్లిని చూసుకునే అవకాశం కల్పించాలని, మృతదేహాన్ని స్వస్థలానికి రప్పించాలని కోరుతూ రిజ్వానా మంత్రి నారాయణను వేడుకుంది. బాధితురాలి ఆవేదన విన్న మంత్రి చలించిపోయారు. తక్షణమే రంగంలోకి దిగారు. కువైట్‌లోని ఇండియన్ ఎంబసీ అధికారులతో ఆయన ఫోన్లో మాట్లాడారు. దౌత్యపరమైన అడ్డంకులను తొలగించి, షెహనాజ్ మృతదేహాన్ని వీలైనంత త్వరగా నెల్లూరుకు పంపేలా ఏర్పాట్లు చేయాలని కోరారు. మంత్రి చొరవతో మృతదేహాన్ని తీసుకువచ్చే ప్రక్రియ వేగవంతమైంది. ఆపదలో ఉన్నప్పుడు నేనున్నా అంటూ భరోసా ఇచ్చిన మంత్రి నారాయణ మానవత్వానికి నెల్లూరు వాసులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఒక నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి, వారి కష్టాన్ని తీర్చిన మంత్రి షెహనాజ్ కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# పాదయాత్ర కాదు! పొర్లుదండాలు చేసిన నిన్ను ప్రజలు నమ్మరు జగన్

**● టీడీపీ అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ ధ్వజం**



చిత్తూరు (చైతన్యరథం): కర్ణాటకలో బాగా నిద్రపోయి, నిద్రలేచి ఇటీవల తాడేపల్లి ప్యాలస్‌కు వచ్చిన జగన్‌రెడ్డి... గురువారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడిన తీరు హాస్యాస్పదంగా ఉందని, తాను ఏడాదిన్నర అనంతరం పాదయాత్ర చేస్తానని ప్రకటించడం విడ్డూరంగా ఉందని టీడీపీ రాష్ట్ర అధికారప్రతినిధి సప్తగిరి ప్రసాద్ వ్యాఖ్యానించారు. "పాదయాత్ర కాదు... రాష్ట్రమంతా నువ్వు పొర్లు దండాలు పెట్టినా... నిన్ను ప్రజలు నమ్మరు. రెండు సంవత్సరాలు కన్ను మూసుకున్నావు. ఇక రెండు సంవత్సరాలు కూడా నువ్వు కన్ను మూసుకొని ఉండవలసిందే." అని పేర్కొన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజలు విసిగి వేసారి పోయారని, జగన్ పేరు చెబితేనే బెంబేలెత్తిపోయే పరిస్థితి ఉందన్నారు. రఫా,రఫా అంటూ నీ బెదిరింపులు, నీ గంజాయి గ్యాంగ్ అరచకాలు, మీ పేకాట క్లబ్బులు, నీ భూ దందాలు, దాడులు, అత్యాచారాలు ఇవన్నీ ప్రజలు ఇంకా మరిచిపోలేదు. పాదయాత్రకు నువ్వు గ్రామాల్లోకి పోతే ప్రజలు నిన్ను తరిమికొడతారు. సొంత చెల్లి, తల్లిని రోడ్డపై నెట్టిన దుర్మార్గపు వ్యక్తి జగన్... అలాంటి వ్యక్తి నేడు ప్రజల్ని ఉద్ధరిస్తానని బయలుదేరడం వింతగా ఉందన్నారు. కూటమి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, ఎన్నికల హామీలతో రాష్ట్రంలో ప్రశాంత వాతావరణంలో ఉందని, దాన్ని చెడగొట్టేందుకు జగన్ మరోసారి ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మునిగిపోతున్న వైసీపీ పడవను కాపాడుకునేందుకే జగన్ ఈ వ్యాఖ్యాలు చేస్తున్నాడని, సొంత పార్టీ నేతలే జగన్‌ను నమ్మే పరిస్థితి లేదున్నారు. 151 సీట్ల నుంచి 11 సీట్లకు దింపేసిన జగన్‌లో ఏమాత్రం పరివర్తన రాలేదని, తాను అధికారంలోకి వస్తే జగన్ 2.0 చూపిస్తామని ప్రజల్ని భయబ్రాంతులకు గురిచేయడం దారుణమన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో తాత, ముత్తాతల ఆస్తులను దోచుకునేందుకు ప్రయత్నం చేసిన జగన్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, పొర్లు దండాలు పెట్టినా జగన్‌ను ప్రజలు నమ్మరని అన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యం

**● నెల్లూరు 47వ డివిజన్‌లో ప్రజాదర్బార్ నిర్వహించిన టీడీపీ నేత ధర్మవరం సుబ్బారావు, ధర్మవరం గణేష్**



నెల్లూరు (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ ముఖ్య లక్ష్యమని, ప్రజల సమస్యలు స్వయంగా తెలుసుకునేందుకు రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ ఆదేశాల మేరకు నెల్లూరు 47వ డివిజన్‌లో ప్రజాదర్బార్ నిర్వహించడం జరిగిందని రాష్ట్ర బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, డివిజన్ టీడీపీ ఇన్‌ఛార్జ్ ధర్మవరం గణేష్ వ్యాఖ్యానించారు. గురువారం ప్రజా దర్బార్ చేపట్టిన టీడీపీ నాయకులు ప్రజల నుంచి పెద్దఎత్తున అర్జీలు స్వీకరించారు. డ్రైనేజీ, తాగునీరు, రోడ్లు, పెన్షన్లు, టిడ్కో ఇళ్లపై పెద్ద సంఖ్యలో అర్జీలు వచ్చాయని, సమస్యలను ఆన్‌ది స్పాట్ పరిష్కార మార్గాలు చూపించామన్నారు. అర్హులందరికీ రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించాలని అధికారులకు సూచించామని టీడీపీ నేతలు తెలిపారు. వైసీపీ అరాచక, అహంకార పాలనకు ప్రజల బహిరంగ తీర్పే ప్రజాదర్బార్... గత పాలనలో భయం, బెదిరింపులతో అభివృద్ధి కుంటుబడిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్, మంత్రి నారాయణల నాయకత్వంలో అభివృద్ధి పుంజుకుందని వెల్లడించారు. ఉచిత విద్య, తల్లికి వందనం, స్పౌస్ పెన్షన్లు, ఆటో డ్రైవర్లకు ఉచిత బస్సు, వర్క్ ఫ్రం హోం ఉద్యోగాలతో ప్రజలకు భరోసా కల్పించడం జరిగిందన్నారు. 2018లో మంత్రి నారాయణ సహకారంతో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌లోనే నేడు ఈ ప్రజాదర్బార్ నిర్వహించడం సంతోషంగా ఉందని, గత 25 ఏళ్లుగా 47వ డివిజన్‌లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తూ అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతుందని సుబ్బారావు, గణేష్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి శ్రీకారం

కడప (చైతన్యరథం): వైఎస్సార్ కడప జిల్లా చిలమకూరు గ్రామంలోని సానానగర్ వద్ద వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్, ఆజీవిక మిషన్-గ్రామీణ్(వీబీ-జీ రామ్ జీ ) నిధులు రూ.1.85 కోట్లతో చేపట్టిన సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి భూమిపూజ చేశారు. అనంతరం చిలమకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద రూ.20 లక్షలతో నిర్మించిన ఆయుష్మాన్ కేంద్రం నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 15లోగా ఉపాధి హామీ పనులు పూర్తి చేయండి

●అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం

●వెంకటాపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఉపాధి హామీపై రివ్యూ

●మస్టర్ ఆన్ లైన్ సమస్యను త్వరగా పరిష్కరించాలన్న ఎమ్మెల్యే



రాప్తాడు (చైతన్యరథం): ఫిబ్రవరి 15వ తేదీలోగా ఉపాధి హామీ పనులు పూర్తి చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా తాజాగా మంజూరైన ఉపాధి హామీ పనులకు సంబంధించి ఆమె సమీక్ష నిర్వహించారు. రామగిరి మండలం వెంకటాపురంలోని క్యాంప్ కార్యాలయంలో పంచాయతీ రాజ్, ఇంజనీరింగ్, ఎంపీడీఓలు, ఉపాధి హామీ పథకం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం మంజూరైన సి.సి రోడ్లు, బి.టి రోడ్ల పనులు ఎంత వరకు వచ్చాయన్నది ఆరా తీశారు. మస్టర్స్ ఆన్ లైన్ సమస్య ఉందని.. దాని వలన కొంత జాప్యం జరుగుతోందని చెప్పగా.. వెంటనే ఆ సమస్యను పరిష్కరించాలన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. కూలీలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. ఫిబ్రవరి 15నాటికి కేటాయించిన పనులన్నీ పూర్తి చేయాలన్నారు. రికార్డుల్లో ఎక్కడా తప్పిదాలకు అవకాశం ఉండకూడదన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేని విధంగా ఉపాధిహామీ పనులు నియోజకవర్గంలో జరుగుతున్నాయన్నారు. ఓ వైపు కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు ఇంకో వైపు అభివృద్ధి కార్యక్రమాలు కూడా ముందుకు సాగుతున్నాయన్నారు.

## ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమం విజయవంతం చేయండి

●బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ఎం.ఎస్‌రాజు, ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



మడకశిర (చైతన్యరథం): మడకశిర పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా నేడు పదివేల ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా స్థల పరిశీలన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, యువ నాయకులు తెలుగుదేశం పార్టీ రథసారథి విద్య మరియు ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన సందర్భంగా మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా 10 వేల ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి లబ్ధిదారులు తప్పకుండా హాజరై పొజిషన్ కాపీలను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటిగా ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర ముస్లిం మైనార్టీ భక్తర్ సాబ్ మున్సిపల్ చైర్మన్ నరసింహారాజు, కన్వీనర్ నాగరాజు, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, క్లస్టర్ ఇన్చార్జులు ప్రధాన కార్యదర్శులు అన్ని అనుబంధ కమిటీ సంఘాల నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి సహకరిస్తాం : మంత్రి ఫరూక్



నంద్యాల (చైతన్యరథం): పట్టణంలోని ప్రథమ నందీశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. నవనందులలో మొదటి క్షేత్రమైన శ్రీకేదారేశ్వరి దేవి సమేత ప్రథమ నందీశ్వరస్వామి ఆలయంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఇందుకోసం గురువారం చింతల నాగకుమార్ రూ.50 వేలు ఆలయ చైర్మన్ చలం బాబుకు మంత్రి ఫరూక్ సమక్షంలో అందజేశారు. దేవస్థానంలో షెడ్డు నిర్మాణం కోసం దాదాపు 12 లక్షల రూపాయలకు పైగా ఖర్చు అవుతుందన్నారు. శివరాత్రి పండుగ సమయానికి అన్నదాన ప్రాంగణంలో ఉన్న ఐదు గదులు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకొస్తామని చైర్మన్ చలంబాబు తెలిపారు.

## కూచిపూడి కళాక్షేత్రానికి ఎంపీ బస్తిపాటి నిధులు

కర్నూలు నగరంలోని కృష్ణానగర్‌లో లాస్య కూచిపూడి కళాక్షేత్రం సొంత భవనం నిర్మాణానికి ఎంపీ నిధుల నుంచి రూ.10 లక్షలు కేటాయిస్తానని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు తెలిపారు. లాస్య కళాక్షేత్రాన్ని సందర్శించిన ఎంపీ నాగరాజు, ఇటీవల హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో గిన్నిస్ రికార్డు సాధించిన మహాబృంద నాట్య ప్రదర్శనలో పాల్గొన్న లాస్య కళాక్షేత్రంకి చెందిన చిన్నారులను అభినందించారు.

## మంత్రి నారా లోకేశ్ ఆలోచనలతో విద్యారంగంలో మార్పులు

● గుంటూరులో ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేశ్ పుట్టిన రోజు వేడుకలు



గుంటూరు (చైతన్యరథం): మూడు దశాబ్దాలుగా టీడీపీ గెలవని మంగళగిరిలో లోకేశ్ భారీ విజయం సాధించి కూటమి ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నారని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ కార్పొరేషన్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ అన్నారు. గుంటూరులో జరిగిన మంత్రి లోకేశ్ పుట్టినరోజు ముందస్తు వేడుకల్లో ఆయన మాట్లాడారు. లోకేశ్ చేసిన అభివృద్ధిని వివరిస్తూ రూపొందించిన శకటాలతో ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నక్కా ఆనందబాబు, నసీర్ అహ్మద్, బూర్ల రామాంజనేయులు, మేయర్ కోవెలమూడి రవీంద్ర, టీడీపీ జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోహనకృష్ణ మాట్లాడుతూ... మంత్రి లోకేశ్ ఆలోచనలతో విద్యారంగం వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. విద్య పరంగా ఆయన ఎన్నో మార్పులు, సంస్కరణలు తీసుకువచ్చినట్లు చెప్పారు. రాష్ట్రానికి ఐటీ కంపెనీలు, పరిశ్రమలను తీసుకురావడానికి తీవ్రంగా కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా కృషి చేస్తున్నారని తెలిపారు. సీఎం చంద్రబాబు హైదరాబాద్ను అభివృద్ధి చేసినట్లు... మంత్రి లోకేశ్ అమరావతి, విశాఖను అభివృద్ధి చేస్తున్నారని వివరించారు.



### యువత లోకేశ్ను ఆదర్శంగా తీసుకోవాలి: నక్కా ఆనందబాబు

మంత్రి లోకేశ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు సూచించారు. టీడీపీ కార్యకర్తల సంక్షేమం కోసం ఆయన అనేక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఎన్టీఆర్ ఆశయాలు, సీఎం చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా పనిచేస్తున్నారని కొనియాడారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్నో అవమానాలను ఎదుర్కొని ధైర్యంగా పోరాడారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి సారించినట్లు చెప్పారు.

### లోకేశ్ చేస్తున్న కృషిని అభినందిస్తున్నాం: నసీర్ అహ్మద్

యువత కోసం మంత్రి లోకేశ్ చేస్తున్న కృషిని అభినందిస్తున్నట్లు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ తెలిపారు. గూగుల్ వంటి కంపెనీలను ఏపీకి తీసుకురావడంలో ఆయన కృషి ఉందన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16వేల మందికి ఉద్యోగాలు కల్పించారని చెప్పారు.

## దేశంలోనే తొలిసారిగా విశాఖ రైల్వే స్టేషన్‌లో రోబో కాప్ సేవలు



విశాఖపట్నం (చైతన్యరథం): భారతీయ రైల్వేలో మొదటిసారిగా తూర్పుకోస్తా జోన్ వాల్తేరు డివిజన్ లోని విశాఖ రైల్వే స్టేషన్ రోబో కాప్ ఏర్పాటు చేశారు. గురువారం సాయంత్రం ఆర్పీఎఫ్ ఇన్స్పెక్టర్ జనరల్ (ఐజీ) అలోక్ బొహ్రా, డీఆర్ఎం లలిత్ బొహ్రా చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైల్వే స్టేషన్లో సెక్యూరిటీ, ప్రయాణికులకు సాయం చేయడం, రద్దీ నియంత్రణ, పారిశుద్ధ్యం, భద్రతాపరమైన అంశాలపై పర్యవేక్షణకు ఈ రోబో సేవలను రైల్వే పోలీసులు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. అధునాతన కృత్రిమ మేధ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ) సాంకేతికతతో రైల్వే పోలీసులకు సహాయపడుతుందన్నారు. స్టేషన్లో నిత్యం పహారా కాస్తు అనుమానితులను గుర్తించడం, చొరబాటుదారులను కనుగొనడం వంటివి ఈ రోబో కాప్ చేస్తుంది. తరచూ దొంగతనాలకు పాల్పడేవారిని, అనుమానితుల చిత్రాలు తీసి విశ్లేషించి గుర్తించడంలో సహాయపడుతుందని చెప్పారు. హిందీ, ఆంగ్ల భాషల్లో ప్రజలను అప్రమత్తం చేస్తుందన్నారు. ఈ రోబోకు రైల్వే పోలీసులు 'ఏఎస్సీ అర్జున్' అని పేరు పెట్టారు. భవిష్యత్తులో పలు రైల్వే స్టేషన్లలో ఈ తరహా రోబోల సేవలను వినియోగించుకుంటామన్నారు.

## ధర్మవరంలో బీటీరోడ్ల నిర్మాణానికి భూమిపూజ



ధర్మవరం (చైతన్యరథం): మండలంలోని చింతలపల్లి, వసంతపురం గ్రామాలకు వెళ్లే రహదారులు అధ్వానంగా తయారుకావడంతో కూటమి ప్రభుత్వం నూతన బీటీ రోడ్లుకు రూ.2.6కోట్లు నిధులు మంజూరు చేసింది. దీంతో బుధవారం జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి మురళి, డీఈ పాండురంగారెడ్డి, టీడీపీ క్లస్టర్ ఇన్‌ఛార్జ్ మహేష్‌చౌదరి వసంతపురం క్రాస్ వద్ద భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్న ఆ గ్రామాల ప్రజలు నూతన రోడ్లు వేస్తుండటంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీరాజ్ జేఈ వంశీకృష్ణ, నాయకులు విజయ సారథి, చక్కెరయ్య, నారా పురుషోత్తం, వలి, ప్రసాద్, నాగభూషణ, కాటమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై జగన్ పాదయాత్ర చేస్తాననడం హాస్యాస్పదం



కర్నూలు (చైతన్యరథం): మాజీ సీఎం జగన్ ప్రజా సమస్యలపై పాదయాత్ర చేస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని తెదేపా జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ అన్నారు. గురువారం తెదేపా నూతన కమిటీ మొదటి కార్యవర్గ సమావేశాన్ని జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తే.. వైకాపా నాయకులు సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేయడం సరికాదన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు సీఎంతో పాటు మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్ కృషి చేస్తున్నారని తెలిపారు. జగన్ తన పరిపాలనలో అందరినీ ఇబ్బందులు పెట్టి, వచ్చిన పెట్టుబడులను వెనక్కి పోయే విధంగా పాలన చేశారన్నారు.



## లగేజీలో అస్థిపంజరం

**- ఢిల్లీ ఎయిర్‌పోర్టులో కలకలం**

ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. భద్రతా తనిఖీల సమయంలో ఓ ప్రయాణికుడి లగేజీలో అస్థిపంజరం కనిపించడంతో ఒక్కసారిగా కలకలం రేగింది. గురువారం టెర్మినల్-3 వద్ద బ్యాగేజీ స్కానింగ్ జరుగుతున్న సమయంలో ఈ అస్థిపంజరం బయటపడింది. వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఢిల్లీ పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

**డెమో అస్థిపంజరం**

పోలీసుల ప్రాథమిక విచారణలో.. ఆ బ్యాగ్ ఢిల్లీ నుంచి ప్రయాణిస్తున్న ఒక వైద్య విద్యార్థికి చెందినదిగా గుర్తించారు. బ్యాగులో ఉన్నది వైద్య విద్యలో ఉపయోగించే డెమో అస్థిపంజరం అని పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో ఎలాంటి నేరానికి సంబంధం లేదని, అనుమానాస్పద పరిస్థితులు లేవని ఢిల్లీ పోలీసులు స్పష్టం చేశారు. అయినప్పటికీ అది నిజమైన మనిషి అస్థిపంజరం మా లేదా విద్యా ప్రయోజనాల కోసం ఉపయోగించే నమూనానా అనే విషయాన్ని పూర్తిగా నిర్ధారించేందుకు ఫోరెన్సిక్ పరీక్షలకు పంపినట్లు తెలిపారు. ఫోరెన్సిక్ నివేదిక వచ్చిన తర్వాత దీనిపై నిజానిజాలు వెల్లడిస్తామని పోలీసులు చెప్పారు.

## లోయలో పడిన ఆర్మీ వాహనం..

**10 మంది జవాన్లు మృతి**



జమ్మూకశ్మీర్: జమ్మూకశ్మీర్‌లోని దోడా సెక్టార్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. జవాన్లతో వెళ్తున్న ఓ ఆర్మీ వాహనం అదుపు తప్పి 200 అడుగుల లోయలో పడింది. ఈ ప్రమాదంలో 10 మంది జవాన్లు మృతిచెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే సైన్యం, పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను హుటాహుటిన ఉధంపూర్ మిలటరీ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో పలువురి జవాన్ల పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తం 17 మంది సైనికులతో కూడిన ఆర్మీ వాహనం ఓ హై ఆల్టిట్యూడ్ పోస్టుకు వెళ్తుండగా ప్రమాదం జరిగింది. భదేర్వా-చంబా అంతర్రాష్ట్ర రహదారి వెంబడి ఖన్నీ టాప్ దగ్గర డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో వాహనం 200 అడుగుల లోయలో పడినట్లు ఆర్మీ వర్గాలు వెల్లడించాయి. గాయపడిన వారిలో పలువురు జవాన్ల పరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పది మంది సైనికుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్న అధికారులు..రెస్క్యూ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు.

## విజయ్ పార్టీకి ఈల గుర్తు

న్యూఢిల్లీ: తమిళ స్టార్ హీరో విజయ్‌కు చెందిన తమిళగ వెట్రి కళగం పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల గుర్తును కేటాయించింది. గురువారం టీవీకే పార్టీకి 'విజిల్(ఈల)' గుర్తును కేటాయిస్తూ ఈసీ నిర్ణయం తీసుకుంది. 2026లో జరుగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ ఈల గుర్తు మీద పోటీ చేయనుంది. ఈసీ తమ పార్టీకి ఈల గుర్తు కేటాయించిన నేపథ్యంలో విజయ్ అభిమానులు, టీవీకే పార్టీ కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# క్రొయేషియాలో భారత ఎంబసీపై దాడి

న్యూఢిల్లీ: ఐరోపా దేశం క్రొయేషియా రాజధాని జాగ్రెబ్‌లోని భారత రాయబార కార్యాలయంలోకి ఖలిస్థానీ వేర్పాటువాదులు చొరబడి విధ్వంసం సృష్టించడంపై భారత్ ఘాటుగా స్పందించింది. ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో కోరింది. వియన్నా తీర్మానం ప్రకారం దౌత్య ప్రాంగణంలో నిబంధనల ఉల్లంఘన జరగరాదని, ఆయా ప్రాంతాల్లో తప్పనిసరిగా రక్షణ కల్పించాల్సి ఉంటుందని ఎంఈఏ పేర్కొంది. 'భారత వ్యతిరేక శక్తులు మా రాయబార కార్యాలయంలో చొరబడి విధ్వంసం సృష్టించిన ఘటనను తీవ్రం గా ఖండిస్తున్నాం. ఈ వ్యవహారాన్ని ఢిల్లీ, జాగ్రెబ్‌లోని క్రొయేషి యా అధికారుల దృష్టికి తీసుకువెళ్లాం. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరాం. ఇలాంటి ఘటనలు వాటి వెనుక ఉన్న వ్యక్తుల స్వభావం, ఉద్దేశాలను సూచిస్తాయి. చట్టాన్ని అమలుచేసే సంస్థల అధికారులు వీటిపట్ల అప్రమత్తంగా ఉండాలి' ఎంఈఏ పేర్కొంది. కాగా, జాగ్రెబ్‌లోని భారత రాయబార కార్యాలయంలోకి కొందరు ఖలిస్థాన్ వేర్పాటువాదులు చొరబడి విధ్వంసం సృష్టించినట్టు గురువారం ఉదయం వార్తలు వెలువడ్డాయి. భారత రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొనేందుకు ఈయూ నేతలు న్యూఢిల్లీలో పర్యటించనున్న వేళ ఈ ఘటన చోటుచేసుకుంది.



### ఎంఈఏ తీవ్ర అభ్యంతరం

**క్రొయేషియాలో మోదీ పర్యటన**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గత ఏడాది క్రొయేషియాలో పర్యటించారు. ఆ దేశంలో పర్యటించిన తొలి భారత ప్రధానిగా కూడా ఆయన రికార్డును సొంతం చేసుకున్నారు. జాగ్రెబ్‌లో మోదీకి క్రొయేషియా ప్రధాని ఆండ్రెజ్ ప్లెంకోవిక్ సాదర స్వాగతం పలికారు. ద్వైపాక్షిక సమావేశంలో ఇరువురు నేతలు పాల్గొన్నారు. భారత విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ ఎస్.జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోభాల్, విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీలు కూడా హాజరయ్యారు. మోదీ పర్యటనలో వ్యవసాయం, సంస్కృతి, సైన్స్ రంగాల్లో నాలుగు ఎంఓయూలపై సంతకాలు .జరిగాయి.

# మూడు నెలల్లో పోలీసు మీడియా బ్రీఫింగ్: సుప్రీం





న్యూఢిల్లీ: పోలీసులు మీడియాకు ఇచ్చే బ్రీఫింగ్ (సమాచారం)పై కఠిన నియంత్రణలు ఉండాలని సుప్రీంకోర్టు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఆదేశాలు జారీ చేసింది. క్రిమినల్ కేసుల్లో పోలీసుల అనియంత్రిత ప్రెస్ బ్రీఫింగ్‌ల వల్ల నిందితుల హక్కుల ఉల్లంఘన, మీడియా ట్రయల్ కారణంగా కేసుల దర్యాప్తుకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్ దాఖలు చేసిన పిటిషన్‌పై చేపట్టిన విచారణలో సుప్రీంకోర్టు ఈ మేరకు ఆదేశాలిచ్చింది. జస్టిస్ ఎంఎం.సుందరేశ్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్ బెంచ్ జనవరి 15న ఇచ్చిన ఆదేశాలు.. సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో బుధవారం పబ్లిష్ అయ్యాయి. వీటి ప్రకారం.. అన్ని రాష్ట్రాలు 3 నెలల్లో పోలీస్ మీడియా బ్రీఫింగ్ విధానాలు (పాలసీ) రూపొందించి అమలు చేయాలని అందులో పేర్కొంది న్యాయస్థానం. ఈ విధానాలు సుప్రీంకోర్టు అమికస్ క్యూరీ (సీనియర్ అడ్వకేట్ గోపాల్ శంకర నారాయణన్) రూపొందించిన Police Manual for Media Briefing ఆధారంగా ఉండాలని చెప్పింది. మాన్యువల్‌ను సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో 2 వారాల్లో అప్‌లోడ్ చేయాలని రిజిస్ట్రీకి ఆదేశాలిచ్చింది. కాగా.. అమికస్ క్యూరీ మాన్యువల్ (సుమారు 60 పేజీలు)ను అంతర్జాతీయ ప్రమాణాలు, కేంద్ర ప్రభుత్వ అభిప్రాయాల ఆధారంగా రూపొందించారు.

**ఎందుకీ ఆదేశాలు?**

పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్ పిటిషన్‌లో పోలీసులు కేసు వివరాలు.. నిందితుల పేర్లు, ఫొటోలు, ఆధారాలు ముందుగానే మీడియాకు బహిర్గతం చేయడం వల్ల నిందితులకు న్యాయ విచారణలో న్యాయమైన అవకాశం దెబ్బతింటుంది. మీడియా ట్రయల్ జరిగి పబ్లిక్ ఒపీనియన్ ప్రభావితమవు తుంది. అంతేకాకుండా దర్యాప్తునకు ఆటంకం కలుగుతుంది. అనవసర సమాచారం బయటపడి అనుమానాలు, భయాలు పెరుగుతాయి.

**ఎవరు వెల్లడించాలి?**

నియమిత ప్రెస్ ఆఫీసర్లు లేదా మీడియా బ్రీఫింగ్ సెల్ సభ్యులు మాత్రమే (అధికారికంగా గుర్తింపు పొందినవారు) కేసుకు సంబంధించిన సమాచారాన్ని వెల్లడించాల్సి ఉంటుంది. కేసు రిజిస్టర్ అయిన తర్వాత మాత్రమే పరిమిత సమాచారం (ఎఫ్ఐఆర్ వివరాలు, ఘటన స్థలం వంటివి). నిందితుల గుర్తింపు, ఫొటోలు, వ్యక్తిగత వివరాలు.. దోషి నిర్ధారణ కాక ముందు బహిర్గతం చేయకూడదు. దర్యాప్తు పూర్తయ్యే వరకూ సున్నితమైన సమాచారం(ఆధారాలు, సాక్షులు) నిరోధించాలి.

**నిందితుల హక్కుల రక్షణ**

ప్రెజంప్షన్ ఆఫ్ ఇన్నోసెన్స్(నిర్దోషిగా భావించే హక్కు) ఉల్లంఘన కాకుండా చూడాలి.

**పారదర్శకత-దర్యాప్తు సమగ్రత**

పబ్లిక్ సహకారం, ర్యూమర్లను అరికట్టడం కోసం బ్రీఫింగ్ ఉండాలి. కానీ దర్యాప్తునకు హాని చేయకూడదు. రాష్ట్రాలు ఈ మాన్యువల్ ఆధారంగా తమ స్థానిక అవసరాలకు తగినట్లు విధానాలు రూపొందించాలి. దీనికి సంబంధించి రాష్ట్రాలు ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోలేదని పరిశీలించిన న్యాయస్థానం.. ఇక ఆలస్యం చేయకుండా మరో మూడు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించింది.

# భోజ్‌శాల వద్ద ప్రార్థనలపై సుప్రీం కీలక ఉత్తర్వులు

భోపాల్: మధ్యప్రదేశ్‌లోని వివాదాస్పద భోజ్‌శాల ఆలయం -కమల్ మౌలా మసీదు కాంప్లెక్స్ వద్ద ప్రార్థనల విషయంలో సుప్రీంకోర్టు గురువారం కీలక ఉత్తర్వులు జారీచేసింది. ఈ ప్రాంతంలో శుక్రవారం హిందూ, ముస్లింలు ప్రార్థనలు చేసుకునేందుకు అనుమతించింది. వసంత పంచమి సందర్భంగా సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకూ హిందూ కమ్యూనిటీ ప్రార్థనలు చేసుకునేందుకు అనుమతించింది. మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకూ ముస్లింలు శుక్రవారం ప్రార్థనలు చేసుకోవచ్చని అత్యున్నత న్యాయస్థానం తన ఆదేశాల్లో పేర్కొంది. నమాజ్ చేసుకునేందుకు వచ్చే ముస్లిం కమ్యూనిటీ వ్యక్తుల జాబితాను జిల్లా యంత్రాంగానికి అందజేయాల్సి ఉంటుందని సీజేఐ



సూర్య కాంత్, న్యాయమూర్తులు జాయ్‌మాల్యా బాగ్చి, విపుల్ ఎం పాంచోలితో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. ఇరువర్గాల వారు పరస్పరం గౌరవించుకుంటూ శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో రాష్ట్ర, జిల్లా యంత్రాంగానికి సహకరించాలని సూచించింది.

భోజ్‌శాల 11వ శతాబ్దం నాటి కట్టడమని, సరస్వతీ దేవి ఆలయమని హిందువుల వాదనగా ఉంది. ముస్లింలు దీనిని కమల్ మౌలా మసీదుగా పిలుస్తుంటారు. 2003లో ఇందుకు సంబంధించి ఏఎస్ఐ ఆదేశాలు ఇచ్చింది. శుక్రవారం నమాజ్‌లు మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకూ చేసుకోవచ్చని, హిందువులు వసంత పంచమి పూజలు నిర్వహించుకోవచ్చని, ప్రతి మంగళవారం వారికి అనుమతి ఉంటుందని ఆ ఆదేశాల్లో పేర్కొంది. అయితే.. వసంత పంచమి శుక్రవారం నాడు వస్తే ఎలాంటి ఏర్పాట్లు చేయాలనేది అందులో పేర్కొనలేదు. ఈసారి జనవరి 23న వసంత పంచమి, శుక్రవారం కలిసి రావడంతో ఇరువర్గాలు తమ మతపరమైన ప్రార్థనలు నిర్వహించుకునేందుకు అనుమతించాలని అత్యున్నత న్యాయస్థానాన్ని కోరాయి.


## పట్టాలపై ట్రక్కు..ఢీకొన్న రైలు

సాధారణంగా రైలు వస్తున్న సమయంలో పట్టాల పైకి ఏ వాహనాలూ వెళ్లకుండా గేట్లు వేస్తారు. రైలు వెళ్లి పోయే వరకు గేట్ బయట వాహనాలు ఆగి ఉంటాయి. అయితే ఝార్ఖండ్‌లో ఓ రైల్వే గేట్ వద్ద ఒళ్లు గగుర్పొడిచే ప్రమాదం చోటు చేసుకుంది. గేట్ వేయకపోవడంతోనే ఈ ప్రమాదం జరిగింది. అదృష్టవశాత్తూ ఎటువంటి ప్రాణనష్టమూ సంభవించలేదు. ఝార్ఖండ్‌లోని దేవ్‌ఘర్ జిల్లాలోని నవాదిహ్ రైల్వే క్రాసింగ్ వద్ద ట్రాఫిక్ జామ్ కారణంగా ఓ భారీ ట్రక్కు రైలు పట్టాలపై నిలిచిపోయింది. అదే సమయంలో ఆ ట్రాక్ గుండా గోండా-అసన్‌సోల్ ఎక్స్‌ప్రెస్ రైలు వచ్చింది. ముందు భారీగా వాహనాలు నిలిచిపోవడంతో ట్రక్కు ముందుకు వెళ్లలేక ట్రాక్‌పైనే నిలిచిపోయింది. దీంతో ఆ రైలు, ట్రక్కు వెనుక భాగాన్ని ఢీకొట్టింది. లోకో పైలెట్ త్వరగా స్పందించి రైలు వేగాన్ని తగ్గించారు. దీంతో ట్రక్కును ఢీకొట్టిన రైలు అక్కడే ఆగిపోయింది. ఈ ప్రమాదంలో ట్రక్కు పూర్తిగా దెబ్బతింది. రైలు ఇంజిన్ పాక్షికంగా దెబ్బతింది.



# దావోస్ వేదికగా గాజా శాంతి బోర్డు ప్రారంభం

దావోస్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గాజా శాంతి బోర్డును ప్రారంభించారు. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సు వేదికగా దీనిని అధికారికంగా ప్రక టించారు. ఈ సందర్భంగా ట్రంప్ పలు వ్యాఖ్యలు చేశారు. ప్రతిఒక్కరు ఈ మండలిలో భాగం కావాలని, ఐరాసతో సహా అందరితో కలిసి పనిచేస్తానని ట్రంప్ వెల్లడించారు. ఇందులో శాశ్వత సభ్యత్వం పొందాలనుకునే దేశం ఒక బిలియన్ డాలర్లు (రూ. 9 వేల కోట్లకు పైగానే) చెల్లించాల్సి ఉంటుంది. ఈ బోర్డులో సభ్య దేశంగా పాకిస్థాన్ ఉండటం గమనార్హం. గాజా పునర్నిర్మాణాన్ని, పాలనను పర్యవేక్షించడం కోసం బోర్డును ఏర్పాటు చేస్తానని



కొన్ని రోజుల క్రితం ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ బోర్డుకు ట్రంప్ ఛైర్మన్‌గా వ్యవహరించ నున్నారు. ఆ హోదాలో ఆయన తనకు నచ్చిన కొంత మంది సభ్యులను మాత్రమే నియమిస్తారని అందరూ భావించారు. కానీ శాంతి బోర్డులో చేరమని ఇప్పటివరకు ఆయన 50 మందికిపైగా దేశాధినేతలకు ఆహ్వానాలు పంపారు. ఇందులో భారత ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ వంటి దేశాధినేతలు ఉండటం గమన్హారం. ప్రపంచ శాంతి కోసం ఏర్పాటు చేసిన ఐక్యరాజ్య సమితి స్థానంలో ట్రంప్ ఈ శాంతి బోర్డును తీసుకువస్తున్నారనే టాక్ వినిపిస్తోంది. యూఎన్‌తో ఎంతో చేయాల్సి ఉందన్నది, అలా చేసుంటే ఈ శాంతి మండలి అవసరమే ఉండేది కాదని ఆయన వెల్లడించారు. దీంతో ఆయన ఏర్పాటు చేసిన ఈ బోర్డు కేవలం గాజాకే పరిమితం కాదని ప్రపంచ వ్యాప్తంగా విస్తరించాలనేది ట్రంప్ ఉద్దేశమని విషయం స్పష్టమవుతోంది. గాజా కోసం ఏర్పాటు చేసిన శాంతి బోర్డుకు సంబంధించి ట్రంప్ ఆధ్వర్యంలో పలువురు దేశాధినేతలు సంతకాలు చేశారు. వారిలో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కూడా ఉన్నారు. ఇజ్రాయెల్-హమాస్ మధ్య ట్రంప్ కుదిర్చిన 20 సూత్రాల కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగానే గాజా శాంతి బోర్డును ఏర్పాటు చేశారు.

# గ్రీన్‌లాండ్‌తో మాకేం సంబంధం?

## అక్కడ ఏం జరుగుతుందో అనవసరం- పుతిన్ కీలక వ్యాఖ్యలు



స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. గ్రీన్‌లాండ్ భద్రతకు చైనా, రష్యా నుంచి ముప్పు పొంచిఉందని ఆరోపించారు. ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్ కౌంటర్ ఇచ్చారు. ఈ మేరకు జాతీయ భద్రతా మండలి సమావేశంలో పుతిన్ స్పందిస్తూ.. పలు కీలక వ్యాఖ్యలు చేశారు. 'గ్రీన్ లాండ్‌లో ఏం జరుగుతుందో మాకు అనవసరం. మొదటి నుంచి గ్రీన్‌లాండ్‌ను డెన్మార్క్ ఒక చిన్న ప్రాంతంగానే చూసింది. ప్రస్తుతానికి ఈ అంశం పై ఎవరికీ పట్టింపు, ఆసక్తి లేదని నా ఉద్దేశం' పుతిన్ చెప్పారు. ఎవరెన్ని రకాలుగా బెదిరించినా.. ఈ విషయంలో రష్యా ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గ్రీన్‌లాండ్ వ్యవహారం అమెరికా, డెన్మార్క్‌లు కలిసి పరిష్కరించుకుంటాయని పుతిన్ చెప్పారు. 1917లో డెన్మార్క్.. వర్జిన్ దీవులను అమెరికాకు విక్రయించింది. 1867?లో రష్యా.. అలస్కాను యూఎస్‌కు 7.2 మిలియన్ డాలర్లరకు అమ్మిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు పుతిన్. గాజాలో యుద్ధాన్ని అంతం చేయడానికి ట్రంప్ ప్రతిపాదించిన 'బోర్డ్ ఆఫ్ పీస్'పై కూడా పుతిన్ స్పందించారు. ఈ విషయంపై విదేశాంగ మంత్రిత్వ శాఖకు అందిన పత్రాలను పరిశీలించాలని ఆయన తెలిపారు. అంతర్జాతీయ స్థిరత్వాన్ని బలోపేతం చేయడం, ప్రపంచ శాంతి భద్రత కోసం చేసే ప్రయత్నాలకు రష్యా ఎప్పుడూ మద్దతిస్తుందన్నారు. గాజా శాంతి ప్రణాళికకు 1 బిలియన్ డాలర్ల సొమ్ము విరాళంగా ఇవ్వనున్నట్లు ఈ సందర్భంగా పుతిన్ ప్రకటించారు.

# మా దగ్గర రహస్య ఆయుధాలు ఉన్నాయి

## ట్రంప్ షాకింగ్ న్యూస్



'మా ముక్కుల నుంచి రక్తం కారింది. కొందరు వాంతులు చేసుకున్నారు. చాలా మంది కింద పడిపోయారు. ఆ సోనిక్ ఆయుధం ముందు మేం నిలబడలేకపోయాం. అమెరికాతో పోరాడగలమని ఎవరైనా అనుకుంటే అది భ్రమే'.. వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురో దగ్గర గార్డ్‌గా పని చేసిన ఓ వ్యక్తి మాటలు చాలా మందిని ఆశ్చర్యపరిచాయి. నికోలస్ మదురో, ఆయన భార్య సిలియాను అరెస్ట్ చేయడానికి అమెరికా సైన్యం ఓ రహస్య ఆయుధాన్ని ఉపయోగించిందని చాలా కథనాలు వచ్చాయి. ఆ కథనాలపై ట్రంప్ తాజాగా స్పందించారు. వెనెజువెలా ఆపరేషన్‌లో సీక్రెట్ సూపర్ సోనిక్ వెపన్‌ను వినియోగించినట్టు తాజాగా ట్రంప్ అంగీకరించారు. ఆ అత్యాధునిక, శక్తివంతమైన ఆయుధం అమెరికా వద్ద మాత్రమే ఉందని, మరొకరి దగ్గర ఈ టెక్నాలజీ లేదని అర్థం వచ్చేలా ట్రంప్ మాట్లాడారు. 'ఎవరికీ తెలియని ఆయుధాలు మన దగ్గర ఉన్నాయి. వాటి గురించి ఎక్కువగా మాట్లాడకపోవడమే మంచిది' అని ట్రంప్ పేర్కొన్నారు. వెనెజువెలాపై అమెరికా సైనికులు చేసిన దాడి 'అద్భుతం' అని ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ పేర్కొన్నారు. వెనెజువెలాపై అమెరికా ఉపయోగించిన సీక్రెట్ సూపర్ సోనిక్ వెపన్ గురించి అంతర్జాతీయ మీడియాలో రకరకాల కథనాలు వస్తున్నాయి.

### ట్రంప్‌కు యూరప్ బానిస కాదు

గ్రీన్‌లాండ్‌ను బలవంతంగానైనా ఆక్రమించాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు వ్యతిరేకంగా యూరప్ దేశాలు తమ గళాలను మరింత బలంగా వినిపించాయి. దావోస్ వేదికగా.. ట్రంప్ గీత దాటితే ఎదురుదాడి తప్పదని యూరప్ దేశాలు స్పష్టమైన హెచ్చరిక జారీచేశాయి.

# ఆస్ట్రేలియాలో కాల్పుల కలకలం..ముగ్గురి మృతి

ఆస్ట్రేలియాలో మరోసారి కాల్పుల కలకలం రేగింది. గుర్తు తెలియని ఓ వ్యక్తి జనంపై కాల్పులకు తెగబడ్డాడు. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే చనిపోగా.. మరో వ్యక్తి తీవ్రగాయాలపాలయ్యాడు. స్థానిక మీడియా కథనాలు, పోలీసుల స్టేట్‌మెంట్ ప్రకారం.. గురువారం న్యూసౌత్ వేల్స్‌లోని లేక్ కార్గెల్లిగో టౌన్?లో గుర్తు తెలియని వ్యక్తి జనంపై గన్నుతో కాల్పులు జరిపినట్టు సమాచారం. ఈ ఘటనలో ఇద్దరు మహిళలు, ఓ పురుషుడు ప్రాణాలు కోల్పోగా.. మరో పురుషుడు తీవ్రంగా గాయపడ్డాడు. కాల్పులు జరిపిన అనంతరం ఆ వ్యక్తి కారులో అక్కడి నుంచి పరారయ్యాడు. గాయపడిన వ్యక్తిని స్థానికులు హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. స్థానిక కాలామానం ప్రకారం.. ఈ ఘటన గురువారం సాయంత్రం 4:40 గంటలకు జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు.. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఘటనా స్థలంలోని మూడు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కాల్పులకు తెగబడిన వ్యక్తి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. నిందితుడు పరారీలో ఉన్నందున పోలీసులు ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. కాల్పులు జరిగిన ప్రదేశంలోకి వెళ్లవద్దని సూచించారు. స్థానికులు ఇంటి నుంచి బయటకు రావద్దని హెచ్చరించారు. కాగా.. గతేడాది డిసెంబర్ నెలలో సిడ్నీలోని బోండీ బీచ్‌లో కాల్పులు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 15 మంది ప్రాణాలు పోగొట్టుకున్నారు. మరి కొందరికి తీవ్ర గాయాలయ్యాయి.





# భారత్‌తో బలమైన కొత్త అజెండా అమలుకు సిద్ధం

## యూరోపియన్ యూనియన్

భారత్‌తో బలోపేతమైన కొత్త అజెండా అమలు చేయడానికి యూరోపియన్ యూనియన్ సిద్ధంగా ఉందని ఈయూ విదేశాంగ విధానం, భద్రతా విధానాల హై రిప్రె జెంటేటివ్ కాజా కల్లాస్ ప్రకటించారు. యూరోపియన్ పార్లమెంట్‌లో ఆమె మాట్లాడు తూ.. భారత్-యూరప్ ఆర్థిక స్థిరత్వానికి ఇది అత్యంత ఆవశ్యకమన్నారు. భారత్‌తో కొత్త సెక్యూరిటీ అండ్ డిఫెన్స్ పార్ట్‌నర్‌షిప్‌పై ఈయూ అంగీకరించిందని కల్లాస్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ ఒప్పందం సముద్ర భద్రత, కౌంటర్ టెర్రరిజం, సైబర్ డిఫెన్స్ వంటి రంగాల్లో సహకారాన్ని విస్తరిస్తుంది. ఈ ఒప్పందం మీద వచ్చే వారం న్యూఢిల్లీలో జరిగే 16వ ఙుఖ-ఇండియా సమ్మిట్‌లో సంతకం చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. కాగా.. ఈయూ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లీయెన్, యూరోపియన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ అంటోనియో కోస్టా జనవరి 25 నుంచి 27 వరకు భారత్‌లో పర్యటించనున్నారు. జనవరి 26న నిర్వహించే భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారు. జనవరి 27న ప్రధాని నరేంద్ర మోదీతో కలిసి 16వ ఙుఖ-ఇండియా సమ్మిట్‌లో పాల్గొననున్నారు. ఈ సమ్మిట్‌లో 2030 వరకు అనుసరిం చాల్సిన కొత్త సమగ్రమైన, వ్యూహాత్మక ప్రణాళిక లేదా రోడ్ మ్యాప్‌ను ఆమోదిస్తారు. ఈ ఒప్పందాన్ని 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్' అని వర్ణిస్తూ, ఇది దాదాపు 2 బిలియన్ల ప్రజలకు మార్కెట్‌ను సృష్టిస్తుందని, ప్రపంచ జీడీపీలో చాలా భాగాన్ని కవర్ చేస్తుందని కల్లాస్, వాన్ డెర్ లీయెన్ వంటి నాయకులు చెబుతున్నారు. అంతేకాకుండా ఈ ఒప్పందం భారత్, యూరోపియన్ యూనియన్ దేశాల మధ్య క్లీన్ టెక్నాలజీస్, ఫార్మాస్యూటికల్స్, సెమీ కండక్టర్స్ వంటి కీలక రంగాల్లో సప్లై చైన్స్‌ను బలోపేతం చేస్తుంది. 2004 నుంచి ఙుఖ-ఇండియా స్ట్రాటజిక్ పార్ట్‌నర్‌షిప్ ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో ట్రేడ్, సెక్యూరిటీ, టెక్నాలజీ, పీపుల్-టు-పీపుల్ టైస్ (ప్రజల మధ్య సంబంధాలు)లో సహకారాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ కొత్త అజెండా రూపొందించారు. ఈ సమ్మిట్, అందులో చేసుకునే ఒప్పందాలు భారత్-ఙుఖ సంబంధాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతాయని భావిస్తున్నారు. మరోవైపు.. వాణిజ్య రంగంలో భారత్-ఙుఖ ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చర్చలు చివరి దశలో ఉన్నాయి. ఇది ప్రధానంగా వాణిజ్యం (ట్రేడ్)పై ఫోకస్ చేసిన ఒక నిర్దిష్ట ఒప్పందం. టారిఫ్స్(కస్టమ్స్ డ్యూటీలు), నాన్-టారిఫ్ వాణిజ్య అవరోధాలు తొలగించడం, మార్కెట్ యాక్సెస్ పెంచడం, సప్లై చైన్స్ బలోపేతం చేయడం వంటివి ఈ డీల్‌లోని ప్రధాన అంశాలు.



# ఐసీసీ చెప్పినా భారత్‌లో మ్యాచ్‌లు ఆడం

## - టీ 20 వరల్డ్‌కప్‌పై బంగ్లా మొండిపట్టు




భారత్‌లో జరగనున్న 2026 టీ20 ప్రపంచ కప్ మ్యాచ్‌లు ఆడకూడదని బంగ్లాదేశ్ నిర్ణయం తీసుకుంది. భారత్‌లో జరగాల్సిన తమ మ్యాచ్‌లను శ్రీలంకకు మార్చాలన్న బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) అభ్యర్థనను బుధవారం ఐసీసీ తిరస్కరించింది. ఈ నేపథ్యంలో గురువారం సమావేశమైన బీసీబీ ప్రస్తుత పరిస్థితుల్లో తమ జట్టు భారత్‌కు వెళ్లబోదని మరోసారి స్పష్టం చేసింది. టోర్నీ ఆడటానికి తమకు ఆసక్తి ఉందని, కానీ తమ మ్యాచ్‌లు భారత్‌లో నిర్వహించొద్దని పేర్కొంది. వేదికల తరలింపు అంశంపై ప్రతిష్ఠంభన తొలగించడానికి ఐసీసీతో సంప్రదింపులు జరుపుతామని బీసీబీ తెలిపింది. 'ఐసీసీ మాకు న్యాయం చేయలేదు. ఇది క్రికెట్‌కు సంబంధించిన అంశం మాత్రమే కాదు. మా ఆటగాళ్ల భద్రత విషయంలో వెనకడుగు వేయబోమని బంగ్లాదేశ్ క్రీడా సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ అన్నారు.

వచ్చే నెల 7న ఆరంభమయ్యే టీ20 ప్రపంచకప్‌నకు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్నాయి. 20 జట్లు పాల్గొంటున్న ఈ టోర్నీ కోసం బంగ్లాదేశ్.. భారత్‌కు రాని పక్షంలో ఆ జట్టు స్థానంలో స్కాట్లాండ్‌ను ఆడించాలని ఐసీసీ భావిస్తోంది. అంతే కాక బంగ్లాపై ఐసీసీ చర్యలు కూడా చేపట్టే అవకాశముంది. ఈ టోర్నీ ఆదాయంలో తమ వాటాను కోల్పోవడంతో పాటు జరిమానాను కూడా బంగ్లా క్రికెట్ బోర్డు (బీసీబీ) ఎదుర్కోవాల్సి రావచ్చు. బంగ్లాదేశ్లో హిందువులపై దాడుల నేపథ్యంలో భారత అభిమానుల నుంచి తీవ్ర వ్యతిరేకత రాగా, ఐపీఎల్-2026 నుంచి బంగ్లాదేశ్ ఆటగాడు ముస్తాఫిజుర్ రెహమాన్‌ను బీసీసీఐ తొలగించడంతో ఇరుదేశాల మధ్య వివాదం మొదలైంది. బీసీసీఐ ఆదేశాల మేరకు కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు ముస్తాఫిజుర్‌ను వదులుకుంది. దీంతో భారత్‌పై ఆగ్రహం పెంచుకున్న బంగ్లాదేశ్ ప్రభుత్వం పలు నిర్ణయాలు తీసుకుంది. ఐపీఎల్ ప్రసారాలను బంగ్లాదేశ్‌లో నిషేధించింది. అంతేకాక ఇకపై బంగ్లా ప్లేయర్లను ఐపీఎల్‌లో ఆడించకూడదని నిర్ణయించుకుంది. వీటితో పాటు వచ్చేనెలలో జరిగే టీ20 ప్రపంచ కప్ 2026 విషయంలోనూ బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు మరో డిమాండ్ చేసింది. భద్రతా కారణాల దృష్ట్యా భారత్‌లో జరిగే తమ మ్యాచులను శ్రీలంకకు మార్చాలని ఐసీసీకి లేఖ రాసింది. ఆ వినతిని తిరస్కరించిన ఐసీసీ భారత్‌కు వచ్చి మ్యాచ్‌లు ఆడాల్సిందేనని స్పష్టం చేసింది. ప్రస్తుత పరిణామాలను బట్టి చూస్తే బంగ్లాదేశ్ స్థానంలో స్కాట్లాండ్ టీ20 ప్రపంచ కప్‌లో ఆడే అవకాశముంది.

# సింధు అరుదైన ఘనత



భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి, ఒలింపిక్ పతకాల విజేత పూసర్ల వెంకట సింధు (పీవీ సింధు) చరిత్ర సృష్టించింది. కెరీర్‌లో 500 మ్యాచుల్లో విజయం సొంతం చేసుకుంది. ఈ ఘనత సాధించిన తొలి భారతీయురాలిగా సింధు రికార్డు క్రియేట్ చేసింది. అలానే ప్రపంచంలో ఆరో మహిళా షట్లర్‌గా సింధు చరిత్రకెక్కింది. తాజాగా ఇండోనేషియా మాస్టర్స్-2026 టోర్నమెంట్లో ఈ 500 విజయాల మైలు రాయిని అందుకుంది. ఇండోనేషియా మాస్టర్స్-2026 టోర్నీలో భాగంగా ప్రీ క్వార్టర్ ఫైనల్లో డెన్మార్క్ షట్లర్ ఫోలినే హోజ్‌మార్క్ జేర్‌ఫీల్డ్‌ను 21-19, 21-18 తేడాతో ఓడించింది. నలభై మూడు నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో సింధు ఘన విజయం సాధించి.. క్వార్టర్ ఫైనల్‌కు దూసుకువెళ్లింది.

ఇటీవల మలేసియా ఓపెన్ సూపర్ 1000లో సింధు సెమీఫైనల్లో నిష్క్రమించిన విషయం తెలిసిందే. అలాగే గత వారం ఇండియా ఓపెన్లో మొదటి రౌండ్లోనే వెనుదిరిగి నిరాశ పరిచింది. ప్రపంచ 13వ ర్యాంకులో ఉన్న సింధుకు ప్రస్తుత టోర్నీలో.. క్వార్టర్ ఫైనల్లో ప్రపంచ నెం.4వ స్థానంలో ఉన్న చైనాకు చెందిన చెన్ యూ ఫీ రూపంలో గట్టి పోటీ ఎదురుకానుంది. వీరిద్దరు ఇప్పటి వరకు పదమూడు సార్లు ముఖాముఖి తలపడగా చెన్ 7, సింధు 6 సార్లు విజయం సాధించారు. చివరగా 2019లో చెన్‌ను సింధు ఓడించింది. తన తదుపరి మ్యాచులో చెన్ పై విజయం సాధించి.. తన రికార్డును మెరుగుపర్చుకోవాలని సింధు ఆసక్తిగా ఎదురు చూస్తోంది. మరోవైపు ఇదే టోర్నీలో లక్ష్య సేన్ సైతం క్వార్టర్ ఫైనల్‌కు చేరాడు. అరగంటకు పైగా సాగిన పోరులో హాంకాంగ్ షట్లర్ జేసన్ గునావన్‌పై 21-20, 21-11 తేడాతో గెలిచి లక్ష్య సేన్ ముందుడుగు వేశాడు.

## టీమిండియా అని పిలిస్తే...

# మీ కొచ్చిన సమస్య ఏమిటి?

## - పిటిషనర్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం



భారత క్రికెట్ జట్టును టీమిండియా అని పిలవద్దంటూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇందులో పిటిషనర్‌కు వచ్చిన సమస్య ఏమిటో అర్థం కావడం లేదని అసహనం వ్యక్తం చేసింది. హైకోర్టు కఠినమైన చర్యలు తీసుకోకుండా వదిలేసినందునే పిటిషనర్ ఇక్కడి వరకు వచ్చే సాహసం చేశారని మండిపడింది. ప్రైవేట్ సంస్థ అయిన భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఎంపిక చేసే జట్టును టీమిండియా, జాతీయ జట్టు అని పిలవకూడదని దీపక్ కన్సాల్ అనే న్యాయవాది గతంలో ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రభుత్వంతో సంబంధం లేని బీసీసీఐ ఎంపిక చేసిన జట్టుకు దేశం పేరు వాడుకోకూడదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ప్రసార భారతి తన కార్యక్రమాల్లో క్రికెట్ జట్టును టీమిండియా అని ప్రస్తావిస్తూ వ్యాఖ్యలు చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని దీపక్ కన్సాల్ విజ్ఞప్తి చేశారు. అయితే, ఢిల్లీ హైకోర్టు ఈ పిటిషన్‌ను కొట్టివేసింది. అంతర్జాతీయంగా దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నపుడు టీమిండియా లేదంటే భారత జట్టు అని ఎందుకు పిలవకూడదని ప్రశ్నించింది. దేశం పేరు, జాతీయ చిహ్నాల వాడకం కేవలం ప్రభుత్వానికే పరిమితం కాదని.. ఇలాంటి పిటిషన్లతో కోర్టు సమయాన్ని వృథా చేయవద్దని మందలించింది. అయితే దీనిపై దీపక్.. సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో గురువారం విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం పిటిషనర్‌ను మందలించింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్ మల్యా బాగ్చి, జస్టిన్ విపుల్ పంచోలిలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్ ను కొట్టివేసింది. ఈ సందర్భంగా... ఇందులో మీకు వచ్చిన సమస్య ఏమిటి.. మీ విషయంలో హైకోర్టు తప్పు చేసినట్లు అనిపిస్తోంది. ఇలా కోర్టు సమయం వృథా చేస్తున్నందుకు మీకు జరిమానా వేయాల్సింది. అలా చేయకుండా హైకోర్టు తప్పు చేసింది. అందుకే మీరు ఇలాంటి పనికిరాని పిటిషన్లతో సుప్రీంకోర్టు వరకు వచ్చారని సీజేఐ మండిపడ్డారు. ఈ క్రమంలో ధర్మాసనం సదరు పిటిషనర్‌ను రూ.10లక్షలు కట్టాలని ఆదేశించగా... తన క్లయింట్ పట్ల కాస్త ఉదారంగా వ్యవహరించాలని న్యాయవాది కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన అత్యున్నత న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేసింది.

### నా సొంత జట్టుకే వ్యతిరేకంగా చూపిస్తున్నారు..

టీమిండియా హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్‌ను ఉద్దేశించి కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. దీనిపై గంభీర్ స్పందించాడు. 'నేను నా సొంత జట్టుతోనే పోటీ పడుతున్నా' అని జవాబిచ్చాడు. న్యూజిలాండ్‌తో మొదటి టీ20 మ్యాచ్‌కు ముందు శుభాకాంక్షలు తెలుపుతూ శశిథరూర్ పోస్ట్ పెట్టారు. ప్రధానమంత్రి తర్వాత భారతదేశంలో అత్యంత కష్టమైన ఉద్యోగం గంభీర్‌దేనన్నారు. బుధవారం మ్యాచ్‌కు ముందు నాగ్‌పూర్‌లో గంభీర్‌తో సమావేశమైన అనంతరం థరూర్ ఈ మేరకు సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేశారు. ప్రతిరోజూ లక్షలాది మంది ఆయన నిర్ణయాలను విమర్శిస్తున్నా, గంభీర్ ఎంతో ప్రశాంతంగా, దృఢ సంకల్పంతో, నిశ్శబ్దంగా ముందుకుసాగుతున్నాడు. అతడి సమర్థవంతమైన నాయకత్వానికి నా అభినందనలు.. అని థరూర్ పేర్కొన్నారు. దీనికి గంభీర్ బదులిచ్చాడు. కృతజ్ఞతలు. అంతా సెటిల్ కావడానికి ఇంకాస్త సమయం పడుతుంది. అప్పుడు కోచ్ అపరిమిత అధికారం సాకారమవుతుంది. అయితే ఈ లోగా నన్ను నా సొంత జట్టు సభ్యులకే వ్యతిరేకంగా చూపించడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. నేను నా సొంత జట్టుతోనే పోటీ పడుతున్నా అని గంభీర్ పేర్కొన్నాడు.

అయితే గంభీర్ సమాధానం ప్రస్తుతం పలు చర్చలకు దారితీస్తోంది. గంభీర్ ఎవరి పేరునూ ప్రత్యేకంగా ప్రస్తావించలేదు. కానీ తనకు ప్రస్తుతం కోచ్‌గా అపరిమిత అధికారాలు లేవని మాత్రం ఆ పోస్ట్‌లో స్పష్టంగా చెప్పాడు. కొంతకాలంగా గంభీర్ కోచింగ్‌పై టీమిండియా అభిమానుల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్న విషయం తెలిసిందే. తాజాగా న్యూజిలాండ్‌తో ముగిసిన వన్డే సిరీస్ ను భారత్ 1-2 తేడాతో కోల్పోయిన తర్వాత సోషల్ మీడియాలో గంభీర్‌ను నెటిజన్లు మరింత ట్రోల్ చేస్తున్నారు.

చైతన్య రథం
సినిమా
శుక్రవారం 23 జనవరి 2026 IX

# వినోదమే నాకు ప్రధానం

తన తర్వాతి చిత్రం కూడా 200శాతం ఎంటర్‌టైనరేనని దర్శకుడు అనిల్ రావిపూడి వెల్లడించారు. ఆయన దర్శకత్వంలో చిరంజీవి కథానాయకుడిగా నటించిన ' మన శంకర వరప్రసాద్ గారు' సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. ప్రపంచవ్యాప్తంగా రూ.300కు పైగా కోట్లు (గ్రాస్) వసూలు చేసింది. ఈ నేపథ్యంలో అనిల్ రావిపూడి విలేకరులతో ముచ్చటించారు. 'శంకర వరప్రసాద్‌గారు' విశేషాలతో పాటు తన తర్వాత సినిమా గురించి కూడా ప్రస్తావించారు. దీనికన్నా ముందు వేరే కథ అనుకుంటే అది కుదరలేదు. దీంతో తక్కువ సమయంలో స్క్రిప్ట్ పూర్తి చేశాం. అదే సమయంలో మంచి హిట్ కొట్టాలనే ఒత్తిడి మాత్రం మాపై ఉంది. చివరికి ఘన విజయం సాధించామన్నారు. ఇది నాకు కాస్త క్లిష్టమైన సమయం. ఎందుకంటే రెండు భారీ హిట్ల తర్వాత చేయబోయే సినిమా అంటే కచ్చితంగా గందరగోళం ఉంటుంది. అది చేయాలా? ఇది చేయాలా? అనే ఆలోచనలు ఎక్కువైపోతాయి. ఈ క్రమంలో సరైన నిర్ణయాలు తీసుకోపోతే, దారి తప్పుతాం. అందుకే వారం పది రోజులు విరామమిచ్చా. తాజాగా వైజాగ్ టూర్‌లో ఒక ఆలోచన పట్టుకున్నాం. ఈసారి సినిమా టైటిల్ ప్రకటన నుంచే ఒక విచిత్రమైన జర్నీ ప్రారంభం కాబోతోంది. ఇది చూసి చాలా మంది 'వామ్మో ఇదేంట్రా బాబూ' అనుకోవచ్చు. 'హమ్మయ్యా ఇంకో దానితో వస్తున్నాడు రా' అనుకునేవాళ్లూ ఉంటారు. కచ్చితంగా ఒక మేజిక్ జరగబోతోంది. టైటిలే విచిత్రంగా ఉంటుందని చెప్పారు.

కొత్త సినిమాకు సంబంధించి నటీనటులు ఎవరనేది ఇంకా అనుకో లేదు. స్టోరీ లైన్ మాత్రమే ఫిక్స్ అయ్యా. అందులో ఎవరు చేస్తే బాగుంటుంది?



ఎవరెవరి డేట్స్ ఉంటాయి? అనేది చూసుకోవాలి. నటీనటుల వెసులుబాటు ముఖ్యం కదా. జూన్, జులై నాటికి సినిమా సెట్స్‌పైకి వెళ్తుంది. పవన్ కల్యాణ్‌ని నేరుగా కలవలేదు. ఆయనతో సినిమా చేయాలని ఉత్సాహంగా ఉంది. ఆయన ఏపీ డిప్యూటీ సీఎంగా చాలా బిజీగా ఉన్నారు. ప్రస్తుతం ఇండస్ట్రీలో రెగ్యులర్‌గా సినిమాలు చేసే స్టార్ కాదు కదా! ఆయనకు చాలా పనులు ఉన్నాయి. ఒకవేళ మా కాంబినేషన్ కుదిరితే సంతోషమే. ఏం జరుగుతుందో చూద్దాం. ఇప్పటివరకూ అయితే, ఎలాంటి ఆలోచనా లేదని అనిల్ చెప్పారు.

### ప్రయోగాలు ఎందుకు?

ప్రేక్షకులు వినోదాన్ని కోరుకుంటున్నారు. నేను చేయబోయే తర్వాతి చిత్రం కూడా 200శాతం ఎంటర్‌టైనరే. ఎలాగూ దానికి ఎమోషన్ జోడించి చెబుతాం. ఈ జానర్‌ను ప్రేక్షకులు ఆదరిస్తున్నప్పుడు అది వదిలేసి ప్రయోగాలు చేయాలనుకోవడం లేదు. కాకపోతే, తీసిన కథనే మళ్లీ తీయను. కొత్త కోణాన్ని పట్టుకోవాలి. 'సంక్రాంతికి వస్తున్నాం', 'శంకర్ వరప్రసాద్ గారు' రెండు ఒకలా కనిపించవు. వీటికి భిన్నంగా మూడోది ఉండాలి. అన్నీ కుదిరితే వచ్చే సంక్రాంతికి కొత్త సినిమా కచ్చితంగా ఉంటుంది. ఇప్పుడు చేయబోయే మూవీ తర్వాత 'భగవంత్ కేసరి'లా డిఫరెంట్ జానర్లో మూవీ చేస్తా. అందులో ఒక సర్ప్రైజ్ ఉంది. అది ఇప్పుడే చెప్పలేను. ఈ సినిమా అయ్యాక ఆ వివరాలు వెల్లడిస్తా. తెలుగు రాష్ట్రాల ప్రేక్షకులతో పాటు, ప్రవాస తెలుగువారు కూడా నా సినిమాలను ఆదరిస్తున్నారు. త్వరలోనే అమెరికా వెళ్లి వారికి ధన్య వాదాలు చెబుతా. 'ఎఫ్2' నుంచి నన్ను ఆదరిస్తున్న ప్రవాసులకు ధన్యవాదాలు" అని అనిల్ రావిపూడి అన్నారు.

## మార్చిలో సెట్స్‌పైకి బాబీ, చిరు మూవీ



వాల్తేరు వీరయ్యతో భారీ హిట్ అందుకున్న మెగాస్టార్ చిరంజీవి, కేఎస్ రవీంద్ర (బాబీ) కలయికలో రూపొందనున్న తాజా చిత్రానికి కథ తయారయింది. చిత్రబృందం ఇతర నటీనటుల అన్వేషణలో ఉంది. ఈ నెలలోనే కొబ్బరికాయ కొట్టి సినిమా ప్రారంభిస్తారని తొలుత అనుకున్నా కొన్ని కారణాల వల్ల సినిమా ప్రారంభం ఆలస్యమైంది. తాజా సమాచారం ప్రకారం మార్చిలో సినిమాకు క్లాప్ కొట్టి సంక్రాంతి బరిలో ఈ చిత్రాన్ని విడుదల చేసేలా మేకర్స్ ప్లాన్ చేశారని తెలిసింది. మరోపక్క నటీనటులు, సాంకేతిక నిపుణులకు సంబంధించిన విషయాలు బయటకు వస్తున్నాయి. అయితే ఇది సింగిల్ హీరో కథ కాదని, మల్టీస్టారర్ అని టాక్ నడుస్తోంది. మలయాళ స్టార్ మమ్ముట్టి ఇందులో కీలక పాత్ర పోషిస్తారని సమాచారం. ఇటీవల మమ్ముట్టిని బాబీ కలిసొచ్చారని, దాదాపు ఆయన ఓకే చేశారని తెలిసింది. ఇందులో కథానాయికగా బాలీవుడ్ హీరోయిన్ రవీనా టండన్ పేరు పరిశీలిస్తున్నారు. అలాగే నయనతార, తమన్నా పేర్లు కూడా పరిశీలించారట. రవీనా అయితే ఆ పాత్రకు కొత్తగా ఉంటుందని భావించారట. చిరంజీవి కూతురు పాత్రకు కృతిశెట్టిని ఎంపిక చేశారు. అంతా ఓకే అయితే మార్చిలో చిత్రీకరణ ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

## నిన్న దురంధర్.. నేడు బోర్డర్?



సన్నీ డియోల్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'బోర్డర్ 2'. జనవరి 23న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తాజాగా దీనికి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆరు గల్ఫ్ దేశాల్లో 'బోర్డర్ 2' పై నిషేధం విధించినట్లు వార్తలు వస్తున్నాయి. బహ్రెయిన్, కువైట్, ఒమన్, ఖతార్, సౌదీ అరేబియాతో పాటు యూఏఈ లోనూ 'బోర్డర్ 2'ను నిషేధించినట్లు తెలుస్తోంది. గల్ఫ్‌లోని అన్ని థియేటర్లలో దీన్ని విడుదల చేయడానికి నిర్మాతలు ప్రయత్నిస్తుండగా.. పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా తెరకెక్కించడం వల్లే ఆయా దేశాలు దీన్ని బ్యాన్ చేసినట్లు తెలుస్తోంది.

గతేడాది చివర్లో విడుదలై సంచలనం సృష్టిస్తోన్న 'దురంధర్'పై కూడా ఈ దేశాలు బ్యాన్ విధించిన విషయం తెలిసిందే. దీనిపై జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ చిత్రబృందం ప్రధాని మోదీకి కూడా లేఖ రాసింది. దీన్ని ఎక్కడైనా విడుదల చేసుకోవచ్చని ఎలాంటి అభ్యంతరకర సన్నివేశాలు లేవని సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ ఇచ్చిందని.. ఆ దేశాల్లో దీని పై నిషేధం విధించడం భావ ప్రకటనా స్వేచ్ఛను అణిచివేయడమేనని ఆ లేఖలో మూవీటీమ్ పేర్కొంది.

'బోర్డర్ 2' విషయానికొస్తే.. భారత్– పాకిస్థాన్ యుద్ధం నేపథ్యంతో తెరకెక్కిన హిట్ మూవీ 'బోర్డర్'. 28 ఏళ్ల తర్వాత దానికి సీక్వెల్‌గా రూపొందింది 'బోర్డర్ 2'. సన్నీ డియోల్ ప్రధాన పాత్రలో తొలి భాగాన్ని జె.పి.దత్తా తెరకెక్కించగా.. రెండో భాగాన్ని అనురాగ్ సింగ్ రూపొందించారు. సీక్వెల్లో వరుణ్ ధావన్, దిల్జీత్ దొసాంజ్, తదితరులు కీలక పాత్రలు పోషించారు.

## మేమిద్దరం పెళ్లి చేసుకున్నట్లే..

తన ప్రియురాలు గౌరీ స్ప్రాట్ తనతోనే కలిసే ఉంటున్నట్లు బాలీవుడ్ అగ్ర నటుడు ఆమిర్‌ఖాన్ తెలిపారు. గత కొన్ని నెలలుగా ఇండస్ట్రీలో జరిగే ఈవెంట్లకు వీరిద్దరూ కలిసి హాజరవుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన పెళ్లి గురించి ప్రస్తావించారు. గౌరి, నేను ఒకరిపై ఒకరు గౌరవంతో ఉన్నాం. అర్థం చేసుకుంటూ ముందుకుసాగు తున్నాం. మా దృష్టిలో వివాహం అంటే రెండు మనసుల కల యిక. ఈ రకంగా చూస్తే మేం వివాహం చేసుకున్నట్లే. ప్రస్తుతం మేం కలిసే ఉంటున్నాం. ఈ వివాహాన్ని మేం అధికారికం చేయాలా, వద్దా అనేది భవి ష్యత్తులో నిర్ణయించుకుంటాం" అని తెలిపారు. గతేడాది ఆమిర్ 60వ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రెస్‌మీట్‌లో గౌరీ స్ప్రాట్‌తో తన రిలేషన్ గురించి బయట పెట్టారు. అప్పటికే ఏడాదిన్నర నుంచి ఆమె తో డేటింగ్‌లో ఉన్నట్లు వెల్లడించారు. అంతేకాకుండా ఆమెను మీడియాకు పరిచయం చేస్తూ తనకెంతో మద్దతు ఇస్తుందని తెలిపారు. గౌరీ కొంతకాలంగా ఆమిర్‌ఖాన్ నిర్మాణసంస్థలో సహాయకురాలిగా పనిచేస్తున్నారు. వీరి మధ్య 25 ఏళ్ల స్నేహ బంధం ఉంది.ఇక సినిమాల విషయానికొస్తే.. 2025లో ఆమిర్ రెండు సినిమాల్లో కనిపించి ఆకట్టుకున్నారు. ప్రస్తుతం నిర్మాతగా బిజీగా ఉన్నారు.



## పీవీ వారసుల సమక్షంలో 'గొల్ల రామవ్వ' ట్రైలర్

ప్రముఖ నటీమణి తాళ్ళూరి రామేశ్వరి టైటిల్ పాత్ర పోషించిన 'గొల్ల రామవ్వ' తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని ఈ చిత్ర ట్రైలర్ ఆవిష్కరణ వేడుకలో పాల్గొన్న ముఖ్యఅతిథులు పేర్కొన్నారు. దివంగత భారత ప్రధాని పి.వి. నరసింహారావు రాసిన తెలంగాణ సాయుధ పోరాట గాథకు దృశ్యరూపంగా ముళ్లపూడి వరా దర్శకత్వంలో తెరకె క్కిన ఈ రోమాంచిత వీరగాథను... రామ్ విశ్వాస్ హనూ ర్కర్, రాఘవేంద్రవర్మ (బుజ్జి) సంయుక్తంగా నిర్మించారు. అజ హర్ షేక్ ఈ చిత్రానికి కార్యనిర్వాహక నిర్మాతగా కీలక బాధ్య తలు నిర్వహించడంతో పాటు సాహిత్యం సమకూర్చడం విశేషం!

ఇంతకుముందు ఈటీవీ విన్ కోసం 'మౌనమే నీ భాష' చిత్రాన్ని నిర్మించి, వీక్షకుల నుంచి విశేష ఆదరణ పొందిన టీమ్ నుంచి వస్తున్న 'గొల్ల రామవ్వ' ఈనెల 25 నుంచి ఈటీవీ విన్ లో స్ట్రీమింగ్ కానుంది. ఈ చిత్రం ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో పి.వి. నరసింహారావు తనయుడు పి.వి. ప్రభాకరరావు, తనయ, ఎమ్.ఎల్.సి. సురభి వాణీదేవి, ప్రముఖ గీత రచయితలు కాసర్ల శ్యామ్, మౌనశ్రీ మల్లిక్, ప్రముఖ నటులు రాజీవ్ కనకాల, 'రజాకార్' దర్శకులు యాటా సత్యనారాయణ, సీనియర్ దర్శకులు ఉదయభాస్కర్ పాల్గొని చిత్ర దర్శక నిర్మాతలను అభినందించారు. తన తండ్రి రాసిన గొప్ప కథల్లో ఒకటైన 'గొల్ల రామవ్వ'ను ఎంతో గొప్పగా తెరకెక్కించారని వాణీదేవి ప్రశంసించారు. ఈ సినిమాకి పనిచేసే అదృష్టం లభించడం పట్ల చిత్ర బృందం హర్షం వ్యక్తం చేసింది.

